



ESTD: 1999

www.voodayam.com

# వుదయం

హైదరాబాద్ | 16-03-2026 సోమవారం | సంపుటి : 27 | సంచిక : 13

SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY

రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal

Follow us on






హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ, మంత్రి అజారుద్దీన్

# ఓటు యుద్ధం

## ఏప్రిల్‌లో కేరళ, అసోం, బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు

ఫలితాలు మే 4




కేరళలో మొత్తం వోటర్లు – 2.50 కోట్లు
శతాధిక వృద్ధులు – 1,571




అసోంలో మొత్తం ఓటర్లు – 2.50 కోట్లు
శతాధిక వృద్ధులు –2,586




పశ్చిమబెంగాల్‌లో మొత్తం వోటర్లు – 6.44 కోట్లు
శతాధిక వృద్ధులు – 6,653




పుదుచ్చేరిలో మొత్తం వోటర్లు – 9.44 లక్షలు
శతాధిక వృద్ధులు –54




తమిళనాడులో మొత్తం వోటర్లు – 5.67 కోట్లు, శతాధిక వృద్ధులు –2530



**న్యూఢిల్లీ, మార్చి 15 (వుదయం బ్యూరో) :** ఈ రాష్ట్రాల శాసనసభల పదవీకాలాలు మే, జూన్ నెలల్లో వేర్వేరు తేదీలలో ముగుస్తున్నాయి. ఎన్నికల చట్టం ప్రకారం, ఆ గడువులోగా కమిషన్‌కు తప్పని సరిగా ఎన్నికలను నిర్వహించాలి. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఐదు అసెంబ్లీలలోని 824 నియోజకవర్గాలలో వోటు వేసేందుకు మొత్తం 17.4 కోట్ల మంది అర్హులని ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ తెలిపారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో 2.19 లక్షల పోలింగ్ కేంద్రాలలో వోటింగ్ నిర్వహిస్తామని, దాదాపు 25 లక్షల మంది ఎన్నికల అధికారులు విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ప్రతి పోలింగ్ కేంద్రంలో సగటున 750–900మంది వోటర్లు వోటు వేయనున్నారు. ఇటీవలే ముగిసిన వోటర్ల జాబితాకు సంబంధించి నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివి జన్ (సర్) ప్రాముఖ్యతను కుమార్ పట్టి చూపారు. బిఎల్ఒలు, ఇతర ఎన్నికల అధికారులను వారు చేసిన పనికి సిఇసి అభినందించారు.

ఐదు ప్రాంతాలకు సంబంధించి తుది ఎన్నికల జాబితాలను ఈ కార్యక్రమంలో భాగంగా ప్రచురించారు. స్వచ్ఛమైన వోటర్ల జాబితాలే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. వోటర్ల జాబితాలో అర్హులైన వారు ఎవరినీ విస్మరించకూడదని, అలాగే ఏ అనర్హులనూ చేర్చకూడదని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషనర్లు సుఖబీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కూడా పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రకటనకు ముందు
### కొన్ని మమతలు



**కోల్‌కత, మార్చి 15 (వుదయం):** అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించే కొన్ని గంటల ముందు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆదివారంనాడు పురోహితులు, మొయిజ్జిన్లకు రూ. 500 గౌరవవేతనాన్ని పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ సవరణతో లబ్దిదారులు ఇప్పుడు నెలకు రూ. 2000 వేతనాన్ని అందుకుంటారు. మన సమాజాల ఆధ్యాత్మిక, సామాజిక జీవనాన్ని నిలబెట్టే సేవలను అందిస్తున్న మన పురోహితులు, మొయిజ్జన్లకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనాన్ని రూ. 500 పెంచుతున్నట్లు ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ఈ సవరణతో,

మిగతా 2లో

#### పశ్చిమ బెంగాల్ - 294 అసెంబ్లీ స్థానాలు

ప్రతిష్ఠాత్మక లక్ష్మీ భండార్, గ్రామీణ ఉపాధి పథకాల ద్వారా గత ఎన్నికలలో 213 స్థానాలతో అధికారాన్ని కైవసం చేసుకున్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, 2026లో కూడా అదే విధంగా గెలుపు సాధించేందుకు, ఎన్నికల తేదీ ప్రకటనకు కొద్ది గంటల ముందు ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ సహా పలు తాయిలాలను ప్రకటించి, అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూడా సువేందు అధికారి నేతృత్వంలో హిందూ మెజారిటీ ప్రాంతాలైన ఉత్తర బెంగాల్, జంగల్ మహల్‌లో 200కు పైగా స్థానాలను కైవసం చేసేందుకు కృషి చేస్తున్నారు. ప్రధానంగా అవినీతి నిరోధక, ఎన్ ఆర్‌సి అమలు హామీలతో విజయాన్ని సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. పునరుద్ధరించిన వామపక్ష–కాంగ్రెస్ కూటమి ఔచిత్యం కోసం పోరాడుతోంది.

మిగతా 2లో

# 22న రైతు భరోసా
# తొలి విడత విడుదల




**హైదరాబాద్, మార్చి 15 (ఎఎంఎస్) :** ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు విడుదల చేయనున్నట్టు సమాచారం. సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేస్తారని తెలిసింది. రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తొలి విడతగా మొత్తం 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్లు బదిలీ చేయనున్నారు. రెండో విడతగా మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేస్తారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిసింది. మూడు విడతల్లో కలిపి మొత్తంగా రైతుల ఖాతాల్లోకి చేరనున్న నిధులు.

## నేను డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ
### ఇప్పటికే చాలాసార్లు చెప్పా, మళ్లీ చెప్తున్నా: కెటిఆర్



**హైదరాబాద్, మార్చి 15 (ఎఎంఎస్) :** డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న వ్యక్తులే మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. మిగతా 2లో

# విరామం లేని గల్ఫ్ వార్

## ఇరాన్ దాడితో ఇజ్రాయెల్ అంతటా సైరన్లు

- యూఏఇలోని ఫుజైరా ఆయిల్ కేంద్రంపై ఇరాన్ దాడులు
- సౌదీలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక దళ స్థావరం మీద కూడా తెహ్రాన్ బాంబులు
- మూడు వారాల యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ ప్రకటన
- యూఏఇ నుంచి బయలుదేరిన భారత్ జెండా గల చమురు నౌక
- నెతన్యాహును వెంటాడి హతమారుస్తాం : ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్
- ఇరాన్ సుప్రీం నాయకుడిని హతమారుస్తాం : ఇజ్రాయెల్
- శాంతి కోసం ఎవరు తీసుకునే ఏ చొరవనైనా స్వాగతిస్తాం : ఇరాన్



*విరామం లేకుండా సాగుతున్న పశ్చిమాసియా యుద్ధం మూడవ వారంలో ప్రవేశించింది. దాడులు, ప్రతి దాడులు , హెచ్చరికలు, ఎదురు హెచ్చరికలు చోటు చేసుకున్నాయి. కనీసం మరీ మూడు వారాల యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ తో శాంతి ఒప్పందానికి యుద్ధం ముగించడానికి తాము సిద్ధంగా లేమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ న్ను ఓడించేశామని ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ స్పీకర్ అవహేళన చేశారు. ఇస్ఫాహాన్ పై దాడితో ఇజ్రాయెల్ అంతటా సైరన్లు మోగాయి. యూఏఇలో భారత నౌకలో ఆయిల్ నింపుతూ ఉండగా ఆ చమురు కేంద్రంపై దాడులు జరిగాయి. కొద్దివారాల్లో యుద్ధం అంతమవుతుందని అమెరికా ఇంధన శాఖ మంత్రి ప్రకటించారు. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక దళ స్థావరంపై ఇరాన్ దాడులు చేసింది. పశ్చిమ ఇరాన్ పై భారీఎత్తున్న దాడులు జరుగుతున్నాయి.*

**వుదయం డెస్క్, మార్చి 15 :** యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఎటువంటి చొరవను అయినా తెహ్రాన్ ఆహ్వానిస్తుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఆదివారం అన్నారు. ఇజ్రాయెల్, అమెరికాతో జరుగుతున్న యుద్ధంలో పొరుగున ఉన్న అరబ్ దేశాలలోని పౌర లేదా నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నామనే ఆరోపణలను ఆయన ఖండించారు. ఈ దాడుల వెనుక ఇజ్రాయెల్ హస్తం ఉండవచ్చని అన్నారు. ఆ ప్రాంతంలోని దేశాలతో దాడి చేసిన లక్ష్యాలపై దర్యాప్తు ప్యానెల్ ఏర్పాటు చేయడానికి తెహ్రాన్ సిద్ధంగా ఉందని అరాఘ్చి చెప్పారని ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ పేర్కొంది. అంతకుముందు, ఇరాన్‌ను ఇరికించేందుకు, ఇజ్రాయెల్, అమెరికా తమ షాహీద్ డ్రోన్‌లను రీబ్రాండింగ్ చేస్తున్నాయని ఇరాన్ ఆరోపించింది. ఇజ్రాయెలీ ప్రధానమంత్ఇ బెంజమిన్ నెతన్యాహూ రక్షణ గురించి ధృవీకరించలేని వ్యాఖ్యలు, ఊహాగానాల మధ్య ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జిసి అతడిని వెంటాడి, హతమారుస్తామని ఆదివారం ప్రకటించినట్టు ఎఎఫ్‌పి పేర్కొంది. ఆదివారం ఉదయం కేంద్ర ఇజ్రాయెల్‌లో పెద్ద పేలుళ్ల శబ్దాలు వినిపించాయని, ఇరాన్ క్షిపణి దాడిని దృష్టిలో ఉంచుకుని అక్కడ దాడి సైరన్‌లు మోగాయని తెలుస్తోంది. అంతకుముందు, అమెరికా సైన్యం ఉపయోగించే సౌదీ అరేబియాలోని అల్ ఖార్జ్ వైమానిక స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడులను ప్రారంభించింది. అల్ ఖార్జ్ స్థావరం ఇస్లామిక్ మాతృభూమిపై దురాక్రమణలకు స్థావరంగా పనిచేసిందని, ఇరాన్‌పై దాడుల్లో పాల్గొన్న యుఎస్ ఎఫ్–35, ఎఫ్–16 యుద్ధ విమానాలకు వేదికగా పనిచేస్తోందని ఐఆర్‌జిసి ఆరోపించింది. కొద్ది రోజుల క్రితం ఇరాక్ గగనతలంలో ఇంధనం నింపే విమానం కూలిపోవడంతో మరణించిన ఆరుగురు వైమానిక సిబ్బందిని అమెరికా రక్షణ శాఖ గుర్తించిందని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. మధ్యప్రాచ్యంలో యుద్ధం మూడవ వారంలోకి అడుగు పెట్టిన తరుణంలో, యుద్ధాన్ని ముగించే ఒప్పందంపై చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం పేర్కొన్నారు; అయితే, ఇరాన్ ప్రతిపాదించిన షరతులు పూర్తిగా లేనందున, కాల్పుల విరమణకు అంగీకరించడానికి తాను ఇంకా సిద్ధంగా లేనని ఆయన తెలిపారు.

మిగతా 2లో

### నెతన్యాహును వెంటాడి, హతమారుస్తాం: ఐఆర్‌జిసి ప్రతిజ్ఞ

**వుదయం డెస్క్, మార్చి 15 :** పశ్చిమాసియాలో టెల్ అవీవ్, తెహ్రాన్‌లు పరస్పరం దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహును వెంటాడి చంపుతామమని ఇరాన్ ప్రతిజ్ఞ చేసింది. నెతన్యాహు ఆరోగ్య పరిస్థితిపై సోషల్ మీడియాలో పుకార్లు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో,పిల్లలను పొట్టనపెట్టుకునే ఈ నేరస్తుడు గనుక ఇంకా బతికే ఉంటే, మేం పూర్తి శక్తితో అతన్ని వెంటాడి హతమారుస్తామని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఒక ప్రకటనలోపేర్కొంది. నెతన్యాహు చుట్టూ ఉన్న అనిశ్చితి ఇజ్రాయెల్ ప్రజలలోని సంక్షోభం, గందరగోళాన్ని ప్రతిబింబిస్తుందని ఐఆర్‌జిసి పేర్కొంది. మిగతా 2లో

# లిక్కర్ కేసులో సుప్రీంకు కేజ్రీవాల్

## సిబిఐ అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి స్వర్ణకాంత్ శర్మ ధర్మాసనం నుంచి బదిలీ చేయాలని విజ్ఞప్తి




**న్యూఢిల్లీ, మార్చి 15 (వుదయం) :** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎక్సైజ్ విధానం కేసులో తనను డిశ్చార్జ్ చేయడంపై సీబీఐ వేసిన అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి స్వర్ణ కాంత శర్మ బెంచ్ నుండి మరొక న్యాయమూర్తికి బదిలీ చేయాలని అభ్యర్థించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు కేజ్రీవాల్ కూడా హైకోర్టు సమన్లను సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఇదే విషయంలో తనకు జారీ చేసిన సమన్లను సవాలు చేస్తూ సిసోడియా ప్రత్యేక పిటిషన్ దాఖలు చేశారు. ఆరోపిత మద్యం విధానం కేసులో కేజ్రీవాల్, సిసోడియా, సహా 21 మందిని ఫిబ్రవరి 27న ట్రయల్ కోర్టు విడుదల చేసి, న్యాయ పరిశీలనను తట్టుకోలేని, పూర్తిగా అపఖ్యాతి పాలయ్యే ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు సీబీఐని తీవ్రంగా విమర్శించిన తర్వాత వారు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ విషయం ఇప్పుడు జస్టిస్ శర్మ ముందు విచారణకు రానుంది. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన తన పిటిషన్‌లో, జస్టిస్ శర్మ నిష్పాక్షికంగా విచారణను నిర్వహించలేరనే తీవ్రమైన, సహేతుకమైన ఆందోళన తనకు ఉందని కేజ్రీవాల్ వాదించారు. సీబీఐ రివిజన్ పిటిషన్‌ను విచారించిన ప్రారంభంలోనే, ట్రయల్ కోర్టు వివరణాత్మక ఉత్తర్వు తప్పు అని, అవతలి పక్షానికి వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండా జస్టిస్ శర్మ ప్రాథమిక పరిశీలనలను నమోదు చేశారని కేజ్రీవాల్ వాదించారు. సిబిఐ ఎఫ్ఐఆర్ నుండి ఉద్భవించిన సంబంధిత కేసుల విచారణలో జస్టిస్ శర్మ గత పనితీరును కూడా ఈ పిటిషన్ ప్రస్తావించింది. ఇందులో అరెస్టుకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్లు, ఆప్ నాయకుల బెయిల్ దరఖాస్తులు, అలాగే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కె. కవిత వంటి ఇతర నిందితులకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. సదరు న్యాయమూర్తి నిరంతరం ప్రాసిక్యూషన్ పక్షానే వ్యవహరించారని, ఆమె చేసిన పలు వ్యాఖ్యలను సుప్రీం కోర్టు ఇప్పటికే కొట్టివేసిందని లేదా విస్తృత ధర్మాసనాలకు నివేదించిందని ఆప్ అధినేత వాదించారు. మార్చి 9న, మద్యం విధానం కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ అధికారిపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించాలన్న ట్రయల్ కోర్టు సిఫార్సుపై జస్టిస్ శర్మ స్టే విధించారు. అభియోగాల నమోదు దశలో ట్రయల్ కోర్టు చేసిన కొన్ని నిర్ధారణలు ప్రైమా ఫేసీ లోపభూయిష్టంగా ఉన్నాయని, వాటికి తదుపరి పరిశీలన అవసరమని పేర్కొంటూ సిబిఐ అభ్యర్థన మేరకు ఆమె తన ఉత్తర్వుల ద్వారా నిందితులైన 23 మందికీ నోటీసులు కూడా జారీ చేశారు. తన బదిలీ అభ్యర్థన వ్యక్తిగతమైనది కాదని, న్యాయం కోరుకునే నిజాయితీగల మనస్తత్వం గల లిటిగెంట్ మనస్సులో సహేతుకమైన ఆందోళన అని కేజ్రీవాల్ నొక్కిచెప్పారు. హైకోర్టులో తదుపరి షెడ్యూల్ విచారణకు ముందు బదిలీ పిటిషన్‌ను విచారించాలా వద్దా అని సుప్రీంకోర్టు ఇంకా నిర్ణయించలేదు.

# హైడ్రా రంగనాథ్‌పై కవిత ఫైర్

- మూసీ ప్రక్షాళన ప్రజెంటేషన్ లో ప్రజలకు ఏ విధంగా మేలు చేస్తారో చెప్పలేదు
- మిస్టర్ రంగనాథ్ పై డిఫమేషన్ కేసు వేస్తా.. కోర్టుకు లాగుతా
- ఆదిత్య కన్ స్ట్రక్షన్ కబ్జాకు పాల్పడిందని నువ్వే గతంలో లెటర్ రాశావు
- అవే ఆరోపణలతో నేను ధర్నా చేస్తే బద్నాం చేస్తావా?
- తప్పుడు సమాచారంతో ట్విట్టర్ లో వీడియోలు పెడతవా?
- మీ తప్పులను ఎత్తి చూపిన, ఇప్పుడు నీ ప్రభుత్వం, నువ్వు దూకి చావాలి



**హైదరాబాద్, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** హైడ్రా కమిషన్ రంగనాథ్ పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఆయనపై డిఫమేషన్ కేసు వేసి కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తెలం గాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హైడ్రా అనే మహమ్మరి వదిలైందని, అది పేదలను కబళిస్తుందన్నారు. మూసీలో నిర్మించిన ఆదిత్య కన్ స్ట్రక్షన్ కు చెందిన బిల్డింగ్ వద్ద ఇటీవల నిర్వహించిన ధర్నాపై హైడ్రా చేసిన తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. హైడ్రా ప్రకారంపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రంగనాథ్ చేసిన ఆరోపణలనే చేస్తూ తాను ధర్నా చేస్తే తనపై తప్పుడు ప్రచారం చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగనాథ్ సరిగ్గా ఆరు నెలల క్రితమే ఇదే ఆదిత్య కన్ స్ట్రక్షన్ బిల్డింగ్ యాజమాన్యం 0.37 ఎకరాలు ఆక్రమించిందంటూ తహసీల్దార్ కు రాసిన లేఖను ప్రస్తావించారు. అంతేకాకుండా ఈ భవన నిర్మాణాన్ని ఆపకపోతే అందులో ఉండే బోయే వారితో పాటు ఆ చుట్టుపక్కల ప్రజల ప్రాణాలకే ప్రమాదమని లేఖ రాయలేదా? అని ప్రశ్నించారు. వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలను తాను సోషల్ మీడియాలో పెడతానని హెచ్చరించారు. అప్పుడు రంగనాథ్, అదే విధంగా ప్రభుత్వం ఎక్కడైనా దూకి చావాల్సి వస్తుందని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. తన ధర్నాకు సంబంధించి హైడ్రా పెట్టిన వీడియోలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే కచ్చితంగా కోర్టుకు ఈడుస్తానని రంగనాథ్ ను కవిత హెచ్చరించారు. నిజం మాట్లాడే వాళ్లదే తప్పు అన్నట్టుగా వీడియోలు ఎడిట్ చేసి ఎదురుదాడి చేస్తారా అన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు, ప్రభుత్వానికి బాకాలు ఊదే వాళ్లు కూడా తాను ప్రైవేట్ ప్రాపర్టీలో ధర్నా ఎందుకు చేస్తున్నానని ప్రశ్నిస్తున్నారని..

మిగతా 2లో



# ఓటు యుద్ధం

మొదటి పేజీ తరువాయి

**తమిళనాడు - 234 అసెంబ్లీ స్థానాలు**

ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఏప్రిల్ 23న ఏకదశలో జరుగనున్నాయి. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) — ప్రతిపక్ష ఆల్ ఇండియా అన్నా ద్రవి డ మున్నేట్ర కజగం (ఏఐఏడిఎంకె), పుంజుకుంటున్న బీజేపీ కూటమితో తలపడుతోంది. కీలక పోరాటాలు సంక్షేమ, ప్రజాహిత, శాంతిభద్రతలు, ద్రవిడ గుర్తింపు వర్సెస్ జాతీయ సమైక్యత ఇతివృత్తాల చుట్టూ తిరుగుతున్నాయి.
స్టాలిన్ ప్రభుత్వం పారిశ్రామిక వృద్ధి , సామాజిక న్యాయాన్ని పట్టి చూపుతుండగా, ప్రత్యర్థులు అవినీతి, విద్యుత్ కోతలను విమర్శిస్తున్నాయి.

*అస్సాం – 126 అసెంబ్లీ స్థానాలు*

ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఒకటే దశలో ఏప్రిల్ 9న జరుగనున్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాన్ని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వం లోని బిజెపి కూటమి ఎదుర్కుంటోంది. గిరిజన హక్కులు, వరదల నిర్వహణ, చొరబాటుదారుల నిరోధక చర్యలు ప్రధాన అంశాలుగా ఉన్నాయి. బిజెపి అభివృద్ధి, ఎన్ ఆర్సి వంటి పౌరసత్వ సంస్కరణలను పట్టి చూపుతుండగా, ప్రత్యర్థులు నిరుద్యోగం, ఖడ్గ మృగాల వేటను పట్టి చూపుతున్నారు. ఏజిపి వంటి ప్రాంతీయ పార్టీలు కింగ్‌మేకర్ పాత్ర పోషిస్తున్నప్పటికీ, శర్మ ప్రజాదరణ ఆయనకు రెండోసారి పదవిని దక్కించవచ్చు.

*కేరళ –140 అసెంబ్లీ స్థానాలు*

కేరళలో ఏప్రిల్ 9న ఏక దశలో ఎన్నికలు జరుగుతాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని సిపిఐ (ఎం) ఆధ్వర్యంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్ డిఎఫ్), కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) మధ్య నెలకొన్న ద్విముఖ పోటీ నడుమ, 2026లో ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమవుతోంది.
సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఆసరాగా చేసుకుని ఎల్‌డిఎఫ్ మూడవసారి అధికారాన్ని దక్కించుకోవాలని ఆశిస్తోంది; అయితే, నిరుద్యోగం, అధిక జీవన వ్యయం వంటి సమస్యల కారణంగా అది ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంటోంది.
రాష్ట్రంలోని రాజకీయాల్లో ఒక చిన్న శక్తిగానే మిగిలి ఉన్నప్పటికీ, హిందూ ఓటర్ల మధ్య తన పట్టును విస్తరించుకోవాలని బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది.

పుదుచ్చేరి (కేంద్రపాలిత ప్రాంతం) – 30 అసెంబ్లీ స్థానాలు
ఇక్కడ ఎన్నికలు ఒకటే దశలో ఏప్రిల్ 9న జరుగుతాయి. రంగసామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్‌సి –బిజెపి ఎన్డీయే (2021లో 20 సీట్లు) కాంగ్రెస్–డిఎంకె ఒత్తిడిని ఎదుర్కొంటుంది (10 సీట్లు లక్ష్యంగా పెట్టుకుంది). ఇది కేంద్ర సహాయం, మద్య నిషేధాలు, విద్యుత్ అంతరాయం వంటి స్థానిక ఇబ్బందులను ఎన్నికల ప్రచారాస్త్రాలుగా చేసుకుంది. రంగసామి ఆధిపత్యం, బిజెపి యువజన డ్రైవ్ ఇక్కడ తీర్పును నిర్ణయిస్తాయి. ప్రకటన వెలువడిన నేపథ్యంలో, ఎన్నికలు జరగనున్న ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుంది. ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా ఖరారైనందున, రాజకీయ పార్టీలు తమ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తాయని భావిస్తున్నారు.

## ఎన్నికల ప్రకటనకు ముందు 'మమతలు'

మొదటి పేజీ తరువాయి

వారు ఇకపై నెలకు రూ. 2,000 పొందుతారు, అని ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌పై పోస్ట్ చేశారు. పురోహితులు, మొయిజ్జిన్లు తమ గౌరవవేతనాన్ని పెంచాలని కోరుతూ సమర్పించిన తాజా దరఖాస్తులు అన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని ముఖ్యమంత్రి తెలిపారు. అదే సమయంలో, పురోహితులు,మొయిజ్జిన్లు సక్రమంగా సమర్పించిన అన్ని కొత్త దరఖాస్తులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది, అని బెనర్జీ అన్నారు. మత సామరస్యం, సాంప్రదాయ సంస్థలకు మద్దతు ఇవ్వడంపై ప్రభుత్వ వైఖరిని ఆమె పట్టి చూపుతూ, ప్రతి సమాజం, సంప్రదాయానికి విలువనిచ్చి, బలోపేతం చేసే వాతావరణాన్ని పెంపొందిస్తున్నందుకు మేం గర్విస్తున్నాం. మన గొప్ప ఆధ్యాత్మిక వారసత్వ సంరక్షకులకు తగిన గుర్తింపు, మద్దతు లభించేలా చూసే మా ప్రయత్నం కొనసాగుతుంది అని అన్నారు. రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రకటన ప్రాముఖ్యతను సంతరించుకుందని రాజకీయ పరిశీలకులు తెలిపారు. రాజకీయ పార్టీలు వివిధ సమూహాలకు మద్దతు ఇవ్వడం ముమ్మరం చేశాయి. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హిందూ పూజారులు, ముస్లిం మతాధికారులకు గౌరవ వేతన పథకాలను ప్రవేశపెట్టింది, మతపరమైన, సమాజ సేవలలో నిమగ్నమైన వారికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నట్లు అధికార తృణమూల్ కాంగ్రెస్ తెలిపింది.

## నేను డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ

మొదటి పేజీ తరువాయి

డ్రగ్స్ వినియోగాన్ని బీఆర్ఎస్ కూడా తీవ్రంగా ఖండిస్తుందని కేటీఆర్ తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, అక్రమంగా విక్రయించినా, వారికి ఎలాంటి రాజకీయ పలుకుబడి ఉన్నప్పటికీ వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సూచించారు. అయితే డ్రగ్స్‌కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణమైన రాజకీయాలు అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ కేసును బీఆర్ఎస్‌పై కక్ష సాధింపు చర్యలకు వాడుతున్నారని విమర్శించారు.నేను ఎప్పుడైనా డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ పునరుద్ఘాటించారు. డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పానని గుర్తుచేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రతిపాదనను స్వాగిస్తున్నానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ముందుండి ఆదర్శంగా నిలబడాలన్నారు.ఇక, ప్రతి డ్రగ్స్ కేసులో తన పేరును వాడటంపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ఇకపై తన పేరును డ్రగ్స్ కేసులో అనవసరంగా లాగితే చట్టపరమైన నోటీసులు ఇస్తామని హెచ్చరించారు.

## జీహెచ్ఎంసీ ఈ-వేస్ట్ మెగా డ్రైవ్‌కు విశేష స్పందన

**హైదరాబాద్, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సక్రమ నిర్వహణకు జీహెచ్ఎంసీ చేపట్టిన ప్రత్యేక సేకరణ కార్యక్రమానికి పౌరుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 14, 15 తేదీలలో నిర్వహించిన ఈ–వేస్ట్ మెగా కలెక్షన్ డ్రైవ్ ద్వారా నగరంలోని అన్ని 30 సర్కిళ్లలో కలిపి సుమారు 15 వేల కిలోల ఈ–వేస్ట్ సేకరించబడింది. పాత మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఛార్జర్లు, కీబోర్డులు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను పౌరులు పెద్ద సంఖ్యలో తీసుకొచ్చి అందజేశారు.
**110 కేంద్రాల్లో సేకరణ..** ఈ నెల 14,15 తేదీల్లో డ్రైవ్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని 110 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అధికారులు, స్వచ్ఛ సాథీ వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలోని జలగం వెంకటరావు పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో 450 కిలోల ఈ–వేస్ట్ సేకరించారు. ఇందులో పాల్గొన్న పౌరులకు 4,500 రివార్డ్ పాయింట్లు అందజేశారు. అలాగే కవాడిగూడ సర్కిల్ పరిధిలోని ఇందిరా పార్క్ వద్ద 510 కిలోల ఈ–వేస్ట్ సేకరించగా, పాల్గొన్న పౌరులకు కలిపి రూ.20,874 నగదు ప్రోత్సాహకం అందించారు.

# విరామం లేని గల్ఫ్ వార్

మొదటి పేజీ తరువాయి



ఎన్‌బిసి న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ సంకేతాలు ఇస్తున్నప్పటికీ, ప్రస్తుత దశలో టెహ్రాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడానికి తాను సుముఖంగా లేనని ఆయన తెలిపారు. ఇరాన్ ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోంది, కానీ నేను మాత్రం ఇప్పుడే ఆ ఒప్పందం చేసుకోవాలనుకోవడం లేదు; ఎందుకంటే, ఆ ఒప్పందానికి సంబంధించిన షరతులు సంతృప్తికరంగా లేవు, అని పేర్కొంటూ, ఆ నిబంధనలు అత్యంత పటిష్టంగా ఉండాలని నొక్కి చెప్పారు.
ఇలా ఉండగా, ఆదివారం ఉదయం బహ్రెయిన్‌లోని మనామా నుండి భారీ పేలుళ్లు సంభవించినట్లు వార్తలు వచ్చాయి.ఇరాన్‌లోని ఇస్ఫాహాన్‌లో 15 మంది కార్మికులు మృతి శనివారం నాడు ఇరాన్‌లోని ఇస్ఫాహాన్ నగరంలో ఉన్న ఒక కర్మాగారంపై జరిగిన వైమానిక దాడిలో కనీసం 15 మంది కార్మికులు మరణించారు. ఈ వైమానిక దాడిలో తమ ప్రమేయం ఏదీ లేదని ఇజ్రాయెల్ సైన్యం ఖండించగా, అసోసియేటెడ్ ప్రెస్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి అమెరికా సైన్యం నిరాకరించింది.

*తాజాగా ఖర్గ్ ద్వీపం గురించి ట్రంప్ బెదిరింపు*

ఇరాన్ చమురు కేంద్రం ఖర్గ్ ద్వీపంపై యునైటెడ్ స్టేట్స్ దాడి చేసిన మరుసటి రోజు, ఆ దాడికి ప్రతిస్పందనగా ప్రతీకారం తీర్చుకుంటామని టెహ్రాన్ ప్రతిజ్ఞ చేసినప్పటికీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం తాము ఆ ద్వీపంపై తిరిగి దాడులు ప్రారంభించవచ్చని అన్నారు. ఎన్‌బిసి న్యూస్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, వివాదాన్ని ముగించడానికి టెహ్రాన్ ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, నిబంధనలు తగినట్టు లేవు అని అన్నారు. అమెరికా దాడులు ఖర్గ్ ద్వీపంలోని చాలా భాగాన్ని పూర్తిగా నాశనం చేశాయి అని ట్రంప్ అన్నారు. సరదా కోసం కూడా ఇంకొన్నిసార్లు దానిపై మేం దాడి చేయవచ్చని ఆయన అన్నారు.

# హైడ్రా రంగనాథ్‌పై కవిత ఫైర్

మొదటి పేజీ తరువాయి

మూసీ ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు కాబట్టే బాధ్యతాయుతమైన సంస్థగా హైదరాబాద్ ను పరిరక్షించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చుతూ పెద్దవాళ్ల జోలికి వెళ్లటం లేదని మండిపడ్డారు. పేదవాళ్ల పక్షాన తము కచ్చితంగా పోరాటం చేస్తామని చెప్పారు. హైడ్రాకు దమ్ముంటే నేను ఇప్పటి వరకు ఆధారాలతో సహా 6 కంప్లైంట్స్ చేశానని వాటిపై ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. పైగా సిగ్గు లేకుండా పోరాటం చేస్తున్న వారిపైనే తప్పుడు వీడియోలు చేస్తారా అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం, హైడ్రా ఏమైనా గ్రాఫిక్స్ డిజైనర్లా, కంటెంట్ క్రియేటర్లా? అని ప్రశ్నించారు. మొత్తం ప్రభుత్వానికి ఫేక్ డిజిటల్ వాసన వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆధారాలు లేకుండా ఏదీ మాట్లాడనని స్పష్టం చేశారు. గతేడాదిలో ఆదిత్య కన్ స్ట్రక్షన్స్ వాళ్లు నాలా కబ్జా చేశారని అన్నది రంగనాథ్ కాదా అని కవిత గుర్తు చేశారు. ప్రజందరికీ ఒకే రూల్ ఉండాలన్నదే మా ఉద్దేశమని చెప్పారు. పేదలను కొట్టి పెద్దవాళ్లకు భూములు పంచుతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

*మూసీ ప్రక్షాళనతో ప్రయోజనం ఏంటో చెప్పాలి?*

అటు మూసీ ప్రక్షాళన పేరుతో ప్రజాధనం దోపిడీకి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కవిత అన్నారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వం ఇచ్చి న ప్రజెంటేషన్ లో ఎక్కడ కూడా మూసీ ప్రక్షాళన కారణంగా జరిగే మేలు ఏంటో చెప్పలేదని గుర్తు చేశారు. ప్రపంచ బ్యాంక్ కు తాకట్టు పెట్టేందుకే ఈ ప్రాజెక్ట్ చేపట్టారని గతంలోనే తాను అసెంబ్లీలో చెప్పానని కవిత అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రజెంటేషన్ లో ఫేజ్–1 కే దాదాపు 6 వేల 5 వందల కోట్ల నుంచి 7 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఇచ్చారని....కానీ ఆరు నెలల క్రితం మాత్రం 5, 641 కోట్లు అని చెప్పారన్నారు. ఆరు నెలల్లో 14 వందల కోట్లు ఎందుకు పెరిగిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పైగా ఈ ప్రాజెక్ట్ లో ఎస్టీపీల నిర్మాణం, మూసీలో మురుగు నీరు కలిసే 16 నాలాల ప్రస్తావన, పరిహారం గురించి మాట్లాడలేదని అన్నారు. అంటే వాటికి



అదనంగా ఖర్చు చేయబోతున్నారని విమర్శించారు. ఇంత చేస్తే అసలు ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రజలకు ఏం మేలు జరుగుతోందన్నది ప్రభుత్వం చెప్పలేకపోతుందన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ లో భాగంగా గత ప్రభుత్వం రివర్ బెడ్ లో 30 లక్షల స్క్వేర్ ఫీట్ల నిర్మాణం చేపడతామంటే అనుమతి ఇవ్వలేదన్న విషయాన్ని కవిత గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం ఫేజ్–1 లోనే 18 లక్షల స్క్వేర్ ఫీట్ల నిర్మాణం చేపడితే ఎలా అనుమతిచ్చారని...దీని వెనుక జరిగిన మాయాజాలం ఏంటనీ ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన లో భాగంగా ఇళ్లు కోల్పోతున్న వారితో కాకుండా రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయటమేమిటనీ కవిత అన్నారు. మూసీ ప్రక్షాళన జరగాలని కానీ అది ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మూసీ పరిరక్షణ అంటే అక్కడ ఆక్రమణలు జరగకుండా, వ్యర్థాలు మూసీ లో కలవకుండా చూడాలని కోరారు.

*వెలుగుమట్లలో పోరాటం కొనసాగుతుంది.*

వెలుగుమట్లలో ప్రభుత్వం 750 ఇళ్లను కూల్చేసి అందులో సగం మందికి కూడా న్యాయం చేయటం లేదని కవిత ఆరోపించారు. బాధితుల ఇళ్లు కూల్చిన తర్వాత తాను విశారదన్ మహారాజ్ చేసిన నిరవధిక దీక్షతో ప్రభుత్వం స్పందించిన విషయాన్ని గుర్తుచేశారు. ఐతే 350 కుటుంబాలకు మాత్రమే పట్టాలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు వారిలో సగం మందికి కూడా ఇవ్వటం లేదని తమ దృష్టి వచ్చిందని చెప్పారు. అదే విధంగా అక్కడున్న 31 ఎకరాలతో పాటు మరో 30 ఎకరాల భూదాన్ ల్యాండ్ ను ప్రభుత్వం పెద్దవాళ్లకు ఇచ్చే కుట్ర చేస్తుందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ఈ నెల 17 న ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేస్తామని చెప్పారు. వెలుగుమట్లలో బాధిత కుటుంబాలు అందరికీ న్యాయం జరిగే వరకు వారికి ధర్మ సమాజ్ పార్టీ, జాగృతి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు

# ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు

## తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన గచ్చిబౌలి క్రీడా వేడుక






**హైదరాబాద్, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్ నగరం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి హాకీ స్టేడియం వేదికగా నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు క్రీడా ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి. మార్చి 8న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులు, ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభ వేడుకలు తెలంగాణ సంస్కృతి, క్రీడా ఉత్సాహం కలగలిపిన ఒక విశేషమైన క్షణంగా నిలిచాయి.

**ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ**

ఈ క్వాలిఫయింగ్ పోటీలు ప్రపంచ హాకీ క్యాలెండర్‌లో ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. ఆగస్టు 14 నుంచి 30 వరకు నెథర్లాండ్స్ మరియు బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో భారత్‌తో పాటు ఆస్ట్రియా , ఇంగ్లాండ్ , ఇటలీ , కొరియా, స్కాట్లాండ్ , ఉరుగ్వే వేల్స్ వంటి దేశాల జట్లు పాల్గొన్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రపంచంలోని విభిన్న దేశాల ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు**

ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అత్యంత శ్రద్ధతో పని చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఆధునిక ఆస్ట్రోటర్ఫ్‌ను ఏర్పాటు చేశారు. స్టేడియం పరిసరాలను అంతర్జాతీయ మ్యాచ్‌లకు అనువుగా అభివృద్ధి చేసి, ప్రేక్షకులకు ఉత్తమ వీక్షణ అనుభూతి కలిగించేలా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విదేశీ జట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, వసతి, రవాణా, వైద్య సేవలు వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి జట్టుకు ప్రత్యేక లైసన్ ఆఫీసర్లను నియమించి వారి అవసరాలను సమన్వయం చేశారు. హాకీ ఇండియా ప్రతినిధులతో కలిసి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పోటీల నిర్వహణను విజయవంతం చేశారు. హైదరాబాద్‌కు విచ్చేసిన క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు, అధికారులు తెలంగాణ ఆతిథ్యంపై ప్రశంసలు కురిపించారు. నగర ప్రజల ఆత్మీయత, నిర్వహణలో చూపిన నిబద్ధత తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు.

**ఉత్సాహంగా పాల్గొన్న రాష్ట్ర నాయకత్వం**

ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించింది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ భారత క్రికెటర్ మరియు ప్రజాప్రతినిధి మహమ్మద్ అజహరుద్దీన్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పెద్ద సంఖ్యలో ఈ పోటీలను వీక్షించారు. ప్రత్యేక ముఖ్య కార్యదర్శులు జయేశ్ రంజన్, సవ్యసాచి ఘోష్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సంస్థల సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ డీజీపీ శివధర్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థల పర్సనల్ ఆఫీసర్ భార్గవ్ పాత్రో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన తదితరులు హాజరయ్యారు.

**క్రీడా ప్రముఖుల ఆదరణ**

ఈ పోటీలకు పలువురు ప్రముఖ క్రీడాకారులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ట్రిపుల్ ఒలింపియన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ముకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు. తెలంగాణకు చెందిన మహిళా క్రీడాకారిణులు నిధి కుల్లర్, ఎండల సౌందర్య, అర్జున అవార్డు గ్రహీతలు ఇషా సింగ్, దీప్తి జీవన్ జీ, అథ్లెట్ సత్తి గీత వంటి క్రీడా ప్రముఖులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు మాజీ హాకీ క్రీడాకారులు కూడా స్టేడియానికి విచ్చేసి మ్యాచ్‌లను వీక్షించారు. ఈ పోటీలకు ప్రేక్షకుల స్పందన విశేషంగా కనిపించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చేపట్టిన విస్తృత ప్రచారం వల్ల యువత పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలి వచ్చారు. హాకీ మ్యాచ్లకు టికెట్లు పెద్దఎత్తున అమ్ముడుపోవడం ఈ క్రీడకు ఉన్న ఆదరణను తెలియజేసింది. ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ ద్వారా ప్రేక్షకులు సులభంగా టికెట్లు కొనుగోలు చేసి మ్యాచ్‌లను వీక్షించారు. మ్యాచ్‌ల మధ్య విరామ సమయంలో నిర్వహించిన లేజర్ షో, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దీంతో స్టేడియం మొత్తం ఒక క్రీడా ఉత్సవంలా మారింది.

**తెలంగాణ క్రీడా రంగానికి కొత్త మైలురాయి**

ఈ పోటీల విజయవంతమైన నిర్వహణకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి నేతృత్వంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, హాకీ ఇండియా ప్రతినిధులు మరియు అంతర్జాతీయ హాకీ సమాఖ్య అయిన ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ మధ్య ఉన్న సమన్వయం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
తగచ్చిబౌలిలో జరిగిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్రం క్రీడల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తోందో ప్రపంచానికి తెలిసింది. క్రీడాకారుల ప్రతిభ, ప్రేక్షకుల ఉత్సాహం, ప్రభుత్వ సహకారంకలిసి ఈ పోటీలను ఒక విశేషమైన క్రీడా పండుగగా మార్చాయి. భవిష్యత్తులో కూడా ఇటువంటి అంతర్జాతీయ పోటీలు హైదరాబాద్‌లో మరింతగా నిర్వహించబడాలని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.

# జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి, మార్చి 15 (వుదయం) :** 2026 సెన్సస్–2027 కు సంబంధించిన దశ–1 గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి/సబ్ డివిజన్ స్థాయి/ఛార్జ్ స్థాయి అధికారులకు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు , సూపర్‌వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 విధులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా , సబ్–డివిజనల్ అధికారులు, ఛార్జ్ అధికారులకు లెవల్–1 శిక్షణా కార్యక్రమం 15.03.2026 నుండి 17.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమం ఐడిఒసిలోని సమావేశ మందిరంలో 3 రోజులపాటు 15 నుండి 17 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.




అదనపు జిల్లా సెన్సస్ అధికారి, సబ్–డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ సెన్సస్ అధికారులు , అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమించబడిన అధికారులు ఈ శిక్షణలో దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా లెక్కల గణన ప్రక్రియ ను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు , మౌలిక వసతుల ప్రణాళికలను ఖచ్చితమైన జనగణన గణాంకాలు పునాదిగా ఉంటాయని తెలిపారు. జనాభా గణనను సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందనిమొదటి దశలో గృహాలు, భవనాలు, కుటుంబ వివరాలు, రెండో దశలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పని చేసి నిర్ణీత కాలపరిమితిలో జనాభా గణనను పూర్తి చేయాలని ఆయన సూచించారు. శిక్షణలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, ఆర్డీవో వీణ, సీపీవో రఘునందన్, జిల్లాలోని సంబంధిత అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జాతీయం-అంతర్జాతీయం



## అభిశంసనపై ప్రశ్నలను దాటవేసిన సిఇసి



**న్యూఢిల్లీ, మార్చి 15 (వుదయం) :**
పదవి నుండి తనను తొలగించాలంటూ పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసుకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నలను ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ ఆదివారం నాడు దాటవేశారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటించడానికి నిర్వహించిన విలేకరుల సమావేశంలో, ప్రతిపక్షం ఇచ్చిన నోటీసుకు సంబంధించిన ప్రశ్నలకు కుమార్ సమాధానం ఇవ్వలేదు.
ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను (సిఇసి) కేవలం పార్లమెంటు మాత్రమే తొలగించగలదు. కాగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాష్ట్రపతికి చేసే సిఫార్సు ద్వారా ఎన్నికల కమిషనర్లను మాత్రం తొలగించవచ్చు.
కుమార్ పక్షపాత వైఖరిని ఆరోపిస్తూ ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరుతూ ప్రతిపక్షాలు లోక్‌సభ, రాజ్యసభలలో తొలిసారిగా నోటీసులు సమర్పించాయి.
ప్రతిపక్ష పార్టీలు సిఇసి అనేక సందర్భాల్లో అధికార బిజెపికి సహాయం చేశారని, ముఖ్యంగా ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సమయంలో, కేంద్రంలోని కాషాయ పార్టీకి సహాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించాయి.
సిఇసిని తొలగించే ప్రక్రియ సుప్రీం కోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తిని తొలగించే ప్రక్రియను పోలి ఉంటుంది. అంటే రుజువైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత ఆధారంగా మాత్రమే వారిని అభిశంసించవలసి ఉంటుంది.
రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిని అభిశంసించిన విధంగానే సిఇసిని అభిశంసించాలి. అలాంటి కారణాల వల్ల తప్ప పదవి నుండి తొలగించకూడదు. సిఇసి నియామకం తర్వాత అతని సర్వీస్ షరతులను అతనికి ప్రతికూలంగా మార్చకూడదు.
సిఇసి తొలగింపు తీర్మానాన్ని పార్లమెంటులోని ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రత్యేక మెజారిటీతో సభలోని మొత్తం సభ్యులలో మెజారిటీ, హాజరై ఓటు వేసే సభ్యులలో మూడింట రెండు వంతుల మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించాలి.

## చొరబాట్లను కాంగ్రెస్ సాధారణీకరించింది

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**గువాహతి, మార్చి 15 (వుదయం) :**
బంగ్లాదేశీయుల చొరబాట్లను చట్టబద్ధం చేయడం, అధికారికం చేసి, సాధారణీకరిస్తోందని ఆరోపిస్తూ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.
గువాహతిలో జరిగిన బీజేపీ 'యువ శక్తి సమారోహ్' సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, అసోంలో కాంగ్రెస్ తన 15 ఏళ్ల పాలనలో (200116) రాష్ట్రాన్ని చొరబాటుదారుల నిలయంగా మార్చివేసిందని ఆయన ఆరోపించారు.
అసోంను చొరబాటుదారుల బెడద నుండి విముక్తం చేస్తామని మేం హామీ ఇచ్చాం. చొరబాటుదారులు ఆక్రమించుకున్న 1.51 లక్షల బీఘాల ప్రభుత్వ భూములను ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ విముక్తం చేశారు. మూడవ సారి మాకు అధికారాన్ని కట్టబెట్టండి; మేము చొరబాటుదారులను కేవలం అసోం నుండే కాకుండా, దేశం నలుమూలల నుండి తరిమికొడతాము," అని షా ఉద్ఘాటించారు
అస్సాంలోని ధుబ్రి, బార్పేట, దర్రాంగ్, మోరిగావ్, బొంగైగావ్, నాగావ్, గోల్పారా జిల్లాల్లోకి ప్రవేశించిన అక్రమ వలసదారులను విచారణ అనంతరం బయటకు పంపిస్తామని ఆయన పేర్కొన్నారు.
అస్సాంను చొరబాటుదారులు లేని రాష్ట్రంగా మార్చగలిగేది కేవలం బీజేపీ మాత్రమే. కాంగ్రెస్ పార్టీ అయితే చొరబాట్లను చట్టబద్ధం చేసి, అధికారిక రూపం కల్పించి, సాధారణ విషయంగా మార్చేసింది, అని హోం మంత్రి ఆరోపించారు.
సర్ తర్వాత 50 లక్షలకు పైగా చొరబాటుదారులను బెంగాల్ ఓటర్ల జాబితా నుండి తొలగించారని బిజెపి చీఫ్ పేర్కొన్నారు
రాహుల్ గాంధీపై దాడిని ప్రారంభించిన ఆయన, కాంగ్రెస్ నాయకుడు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటరు జాబితాలను వ్యతిరేకించారని, అందుకు కారణంచొరబాటుదారుల పేర్లను తొలగించడమేనని ఆయన అన్నారు. కానీ రాహుల్ జీ, ఇది ప్రారంభం మాత్రమే. మేము పేర్లను తొలగించడంతో ఆగం. ప్రతి చొరబాటుదారుడిని తరిమివేస్తాం. ఇది బిజెపి వాగ్దానం అని షా అన్నారు.
కాజీరంగా నేషనల్ పార్క్, సాధువుసంస్కర్త అయిన శంకర్‌దేవ జన్మస్థలం నుండి చొరబాటుదారులను తరిమికొట్టారు. మాకు మరొకసారి అవకాశం ఇవ్వండి, ప్రస్తుతం చొరబాటుదారుల అక్రమ ఆక్రమణలో ఉన్న మిగిలిన భూములను విడిపిస్తాం, అని ఆయన అన్నారు.
అంతేకాకుండా, కాంగ్రెస్ అస్సాం కళ, సంస్కృతిని ఎప్పుడూ గౌరవించలేదని ఆయన ఆరోపించారు. బిహు, ఝుమోయిర్, బాగురుంబా నృత్యాలను బిజెపి ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లిందని, ప్రముఖ గాయకుడుసంగీతకారుడు భూపేన్ హజారికాను భారతరత్నతో సత్కరించిందని ఆయన పేర్కొన్నారు.గత పదేళ్లలో తిరుగుబాటు వర్గాలతో కుదిరిన వివిధ శాంతి ఒప్పందాల ఫలితంగా వేలాది మంది యువకులు జనజీవన స్రవంతిలో కలిశారని, ఇది అసోంలో శాంతిని నెలకొల్పిందని షా పేర్కొన్నారు.
ఒకప్పుడు తిరుగుబాటుదారులతో పోరాడిన అసోం పోలీసు సిబ్బంది, ఇప్పుడు ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారని ఆయన తెలిపారు.

## ఫుజైరా నుంచి చమురుతో బయలుదేరిన భారతీయ నౌక



**వుదయం డెస్క్, మార్చి 15 :**
యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి 80,800 మెట్రిక్ టన్నుల ముర్బన్ ముడి చమురును మోసుకొని భారత జెండా కలిగిన చమురు ట్యాంకర్ ఆదివారం ఫుజైరా నుండి భారతదేశం వైపు బయలుదేరిందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒక డ్రోన్ దాడి శిథిలాల కారణంగా అగ్నిప్రమాదం జరిగిన యుఎఇ నౌకాశ్రయంలోని కొన్ని లోడింగ్ కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్టు వార్తలు వచ్చిన ఒక రోజు తర్వాత ఈ తాజా సమాచారం వెలువడింది. శనివారం ఫుజైరా టెర్మినల్‌పై దాడి జరిగిన సమయంలో, జాగ్ లాడ్కీ నౌక ఒక సింగిల్ పాయింట్ మూరింగ్ కేంద్రం వద్ద ముడి చమురును నింపుకుంటోంది. ఆ ట్యాంకర్, అందులోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు ధృవీకరించారు.
ఈ సంఘటన తర్వాత ఈ ప్రాంతంలోని కీలకమైన బంకరింగ్ కేంద్రాలు, ముడి చమురు ఎగుమతి టెర్మినల్‌లలో ఒకటైన ఫుజైరాలో చమురు లోడింగ్ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయని అక్కడి వర్గాలు తెలిపాయి. అయితే, కార్యకలాపాలు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్నాయా లేదా అనేది అస్పష్టంగా ఉంది.
హొర్ముజ్ జలసంధి వెలుపల ఫుజైరా ఉంది, ఇది యుఎఇ ముర్బాన్ ముడి చమురు ఎగుమతికి ఒక కీలక కేంద్రంగా పనిచేస్తుంది. ఈ నౌకాశ్రయం ద్వారా రోజుకు సుమారు ఒక మిలియన్ బ్యారెళ్ల ముర్బాన్ చమురు రవాణా అవుతుంది. ఇది ప్రపంచ చమురు డిమాండ్‌లో సుమారు ఒక శాతానికి సమానం.
ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బాంబు దాడి ప్రారంభించినప్పటి నుండి ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుండి, టెహ్రాన్ ఇరాన్ తీరం వెంట ఉన్న కీలకమైన జలమార్గమైన హొర్ముజ్ జలసంధి ద్వారా రాకపోకలను నిలిపివేసింది. దీని ద్వారా ప్రపంచంలోని చమురు, సముద్రం ద్వారా ద్రవీకృత సహజ వాయువు సరఫరాలో 20 శాతం వెళుతుంది.
ప్రస్తుతం నెలకొన్న అంతరాల నడుమ, హొర్ముజ్ జలసంధికి పశ్చిమాన చిక్కుకుపోయిన తమ 22 నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పించాలని భారతదేశం కోరిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి శనివారం తెలిపారు. ఆ దిగ్బంధానికి ఒక అరుదైన మినహాయింపుగా పేర్కొంటూ, కొన్ని భారతీయ నౌకలను ఆ జలసంధిని దాటడానికి ఇరాన్ అనుమతించింది.

### ఎన్నికల ప్రకటనకు కొన్ని గంటల ముందు

## గౌరవ వేతనాన్నిపెంచిన మమత



**కోల్‌కత, మార్చి 15 (వుదయం) :**
అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించే కొన్ని గంటల ముందు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆదివారంనాడు పురోహితులు, మొయిజ్జిన్లకు రూ.500 గౌరవవేతనాన్ని పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ సవరణతో లబ్దిదారులు ఇప్పుడు నెలకు రూ. 2000 వేతనాన్ని అందుకుంటారు.
మన సమాజాల ఆధ్యాత్మిక, సామాజిక జీవనాన్ని నిలబెట్టే సేవలను అందిస్తున్న మన పురోహితులు, మొయిజ్జిన్లకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనాన్ని రూ. 500 పెంచుతున్నట్లు ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ఈ సవరణతో, వారు ఇకపై నెలకు రూ. 2,000 పొందుతారు, అని ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌పై పోస్ట్ చేశారు.
పురోహితులు, మొయిజ్జిన్లు తమ గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ సమర్పించిన తాజా దరఖాస్తులు అన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని ముఖ్యమంత్రి తెలిపారు.
అదే సమయంలో, పురోహితులు,మొయిజ్జిన్లు సక్రమంగా సమర్పించిన అన్ని కొత్త దరఖాస్తులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది, అని బెనర్జీ అన్నారు.
మత సామరస్యం, సాంప్రదాయ సంస్థలకు మద్దతు ఇవ్వడంపై ప్రభుత్వ వైఖరిని ఆమె పట్టి చూపుతూ, ప్రతి సమాజం, సంప్రదాయానికి విలువనిచ్చి, బలోపేతం చేసే వాతావరణాన్ని పెంపొందిస్తున్నందుకు మేం గర్విస్తున్నాం. మన గొప్ప ఆధ్యాత్మిక వారసత్వ సంరక్షకులకు తగిన గుర్తింపు, మద్దతు లభించేలా చూసే మా ప్రయత్నం కొనసాగుతుంది అని అన్నారు.
రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రకటన ప్రాముఖ్యతను సంతరించుకుందని రాజకీయ పరిశీలకులు తెలిపారు. రాజకీయ పార్టీలు వివిధ సమూహాలకు మద్దతు ఇవ్వడం ముమ్మరం చేశాయి.
పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హిందూ పూజారులు, ముస్లిం మతాధికారులకు గౌరవ వేతన పథకాలను ప్రవేశపెట్టింది, మతపరమైన, సమాజ సేవలలో నిమగ్నమైన వారికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నట్లు అధికార తృణమూల్ కాంగ్రెస్ తెలిపింది.

## కాలహండిలో లొంగిపోయిన 11మంది నక్సల్స్



**కాలహండి, మార్చి 15 (వుదయం) :**
ఒడిశాలోని కాలహండిలో 11మంది మావోయిస్టులు ఆదివారం డిజిపి వైబి ఖురానియా ఎదుట లొంగిపోయారు. వీరిలో డివిజనల్ కమిటీ సభ్యుడు నకుల్ కూడా ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు.
లొంగిపోయిన మావోయిస్టులు ఒక ఎకె47 రేఫిల్, ఒక ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్, నాలుగు ఎస్ ఆల్ ఆర్ రైఫిళ్లు, 12 బోర్ గన్లను, నాలుగు సింగిల్ షాట్ ఆయుధాలు మొత్తం 11 ఆయుధాలను, భారీ పరిమాణంలో మందుగుండును పోలీసులకు అప్పగించారు.
ఒడిశా రాష్ట్ర మావోయిస్టు కమిటీ డిసిఎంగా మహారాష్ట్రకు చెందిన నకుల్ తలపై 22 లక్షల రివార్డు ఉంది. మిగిలిన 10మందిలో ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు కాగా, ఐదుగురు పార్టీ కేడర్. వీరందరి తలపై మొత్తం 63.25 లక్షల రివార్డు ఉంది. ఈ 11 మంది నక్సలైట్లపై ప్రభుత్వం గతంలో 1 కోటి 34 లక్షల రూపాయల భారీ నగదు బహుమతిని ప్రకటించింది.
వీరంతా కూడా బస్‌ధారా ఘుంసార్ నగబాలి డివిజన్లలో చురుకుగా ఉండేవారు. ఇది కాలాహండి, రాయగడ, కంధమల్ జిల్లాలను కవర్ చేస్తుంది. నకుల్ మహారాష్ట్రకు చెందిన వాడు కాగా, మిగిలిన వారు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని డిజిపి తెలిపారు.

### ఛత్తీస్‌గఢ్‌లో 108 మంది..

ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌లో ఏకంగా 108 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. తమ ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేశారు. లొంగిపోయిన వారిలో 44 మంది మహిళలు కూడా ఉన్నారు. పోలీసులు వీరి నుంచి భారీ డంపును స్వాధీనం చేసుకున్నారు. అందులో 3.61 కోట్ల రూపాయల నగదు. 1.64 కోట్లు విలువ చేసే బంగారం ఉంది. ఇక, లొంగిపోయిన వారిపై 3.29 కోట్ల రూపాయల రివార్డు ఉంది.

## టీవీకేతో బిజెపి పొత్తు?



**చెన్నై, మార్చి 15 (వుదయం) :**
ఆదివారం ప్రధాన ఎన్నికల కమిషనర్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటిస్తున్న నేపథ్యంలో జాతీయ మీడియాలో తమిళనాడులో రాజకీయ సమీకరణాలపై రకరకాల కథనాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తమిళనాడులో తనకంటూ స్థానాన్ని సృష్టించేందుకు కృషి చేస్తున్న భారతీయ జనతా పార్టీ, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో సంచలనంలా మారిన నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్‌తో పొత్తు పెట్టుకునేందుకు యత్నిస్తోందనే వార్తలు వస్తున్నాయి. ఈ పొత్తులో భాగంగా విజయ్‌కు డిప్యూటీ ముఖ్యమంత్రి పదవి ఇస్తామని బిజెపి ఆఫర్ ఇచ్చినట్టు కథనాలు వస్తున్నాయి.
టీవీకేతో పొత్తుకు సంబంధించి చర్చలు తుది దశకు చేరుకున్నాయని భాజపా వర్గాలు తెలిపాయి. ఆ పార్టీకి 80 సీట్లు ఇచ్చేందుకు ముందుకొచ్చినట్లు పేర్కొన్నాయి. విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవిని కూడా ఆఫర్ చేసినట్లు వెల్లడించాయి. ముఖ్యమంత్రి పదవిపై విజయ్ దృష్టి పెట్టారని.. చర్చల్లో ఈ విషయం కీలకంగా మారిందని చెప్పాయి. అయితే, ఈ విషయంపై ఇప్పటివరకు ఇరుపార్టీల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. భాజపా, డీఎంకేలతో తమకు పొత్తులు ఉండవని విజయ్ గతంలోనే తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. అయినా.. వీటికి సంబంధించిన వార్తలు వస్తూనే ఉండటం గమనార్హం.

## రేవులను ఖాళీ చేయండి

### యుఎఇ ప్రజలను కోరిన ఇరాన్



**వుదయం డెస్క్, మార్చి 15 :**
మధ్యప్రాచ్యంలోని అత్యంత రద్దీగా ఉండే ఓడరేవు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని మరో రెండు ఓడరేవులను ఖాళీ చేయాలని ఇరాన్ అక్కడి ప్రజలను కోరింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం మూడవ వారంలోకి ప్రవేశించడంతో తొలిసారి పొరుగు దేశంలోని అమెరికాయేతర ఆస్తులను బహిరంగంగా బెదిరించింది. ఇరాన్ చమురు ఎగుమతులను నిర్వహించే ప్రధాన టెర్మినల్‌కు నిలయమైన ఖర్గ్ ద్వీపంపై దాడులు చేయడానికి అమెరికా యుఎఇలోని ఓడరేవులు, రేవులు, రహస్య స్థావరాలను ఉపయోగించిందని, టెహ్రాన్ ఆరోపించింది. అమెరికా దళాలు ఆశ్రయం పొందుతున్నాయని చెప్పిన ప్రాంతాలను వదిలి వెళ్లాలని ప్రజలను కోరింది. గంటల తర్వాత కూడా మధ్య అత్యంత రద్దీగా ఉండే, దుబాయ్‌లోని జెబెల్ అలీ రేవుపై కానీ, అబుధాబిలోని ఖలీఫా రేవుపై కానీ దాడులు జరుగలేదు. అయితే, ఇరాన్ నుంచి వస్తున్న డ్రోన్లను అడ్డుకున్న నేపథ్యంలో అగ్నిరవ్వలతో కూడిన శిథిలాలు మూడవ రేవు అయిన ఫుజైరా పై పడటంతో అక్కడ అగ్ని చెలరేగింది.

**ఫుజైరా రేవు**
అడ్డుకున్న డ్రోన్ శిథిలాలు పడడంతో ఫుజైరా రేవులో అగ్ని చెలరేగిందని ఫుజైరా మీడియా కార్యాలయం వెల్లడించింది.
ఇరాన్ చమురు ఎగుమతి కేంద్రమైన ఖర్గ్ ద్వీపంపై అమెరికా దాడికి ప్రతీకారంగా యుఎఇలోని ఓడరేవులు లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సైన్యం హెచ్చరించిన తర్వాత ఈ సంఘటన జరిగింది.
డ్రోన్ దాడి, అగ్నిప్రమాదం తర్వాత ఆదివారం ఓడరేవులో చమురు లోడింగ్ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమైనట్లు బ్లూమ్‌బెర్గ్ వార్తా సంస్థ పేర్కొంది.

**ఇరాన్‌పై దాడుల్లో తమ పాత్ర లేదన్న యుఎఇ**
టెహ్రాన్‌లోని ఖర్గ్ ద్వీపంపై దాడి చేయడానికి అమెరికా యుఎఇ భూభాగాన్ని ఉపయోగించుకుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి చేసిన ఆరోపణలను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్ష సలహాదారు అన్వర్ గార్గాష్ తోసిపుచ్చారు. ఆ ఆరోపణలను తప్పుదారి పట్టించే, దిక్సూచిని కోల్పోయిన, జ్ఞానాన్ని విడిచిపెట్టిన గందరగోళ విధానంలో భాగంగా అభివర్ణించారు.
ఇరాన్ కొనసాగిస్తున్న దాడుల నుండి తమను తాము రక్షించుకునే హక్కు యుఎఇకి ఉందని, కానీ సంయమనం పాటించాలని ఎంచుకున్నామని గార్గాష్ సామాజిక మాధ్యమం ఎక్స్‌పై చేసిన ఒక పోస్ట్‌లో అన్నారు. యుఎఇపై జరిగిన క్రూరమైన ఇరానియన్ దాడి తరువాత, మిస్టర్ అబ్బాస్ అరాఘ్చి తప్పుదారి పట్టించే, దిక్సూచిని కోల్పోయిన, జ్ఞానాన్ని విడిచిపెట్టిన గందరగోళ విధానంలో భాగంగా ఇరాన్‌పై యుఎఇ దురాక్రమణకు పాల్పడిందని ఆరోపించడానికి ముందుకు వచ్చారు. తనపై చేసిన ఈ ఉగ్ర దాడులను ఎదుర్కొనేందుకు యుఎఇకి ఆత్మరక్షణ హక్కు ఉంది. అయినప్పటికీ అది హేతుబద్ధత, తర్కానికి ప్రాధాన్యత ఇస్తూ, సంయమనాన్ని పాటిస్తూ, ఇరాన్ కు, ఈ ప్రాంతానికీ కూడా యుద్ధం నుంచి ముక్తిని కోరుతూనే ఉంది, అని ఆయన రాశారు.

## టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడి



**వుదయం డెస్క్, మార్చి 15 :**
ఇజ్రాయెల్‌లోని ఒక పోలీస్ యూనిట్‌ను, ఒక ఉపగ్రహ సమాచార కేంద్రాన్ని డ్రోన్లతో దాడి చేసినట్టు ఇరాన్ సైన్యం ఆదివారం ప్రకటించింది. జియోనిస్ట్ ఉగ్రవాద పాలనకు చెందిన భద్రతా కేంద్రాలను, పోలీసు ప్రధాన కార్యాలయాలను ఆ పాలనకు సంబంధించిన లహావ్ 433 అనే ప్రత్యేక పోలీసు విభాగాన్ని, అలాగే గిలాట్ డిఫెన్స్ ఉపగ్రహ సమాచార కేంద్రంతో సహా పలు కీలక స్థానాలను శక్తివంతమైన డ్రోన్‌ల ద్వారా తాము లక్ష్యంగా చేసుకున్నామని సైన్యం పేర్కొన్నట్టు ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ ఎన్ ఎ ప్రచురించింది.

**యుద్ధాన్ని విస్తరించే చర్యలకు పాల్పడవద్దని ఇతర దేశాలను కోరిన ఇరాన్**
ఇజ్రాయెల్, అమెరికాతో జరుగుతున్న యుద్ధ పరిధిని విస్తరించే అవకాశం ఉన్న ఎటువంటి చర్యలకైనా దూరంగా ఉండాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఆదివారం ఇతర దేశాలను కోరారు. వివాదం తీవ్రతరం కావడానికి, విస్తరించడానికి దారితీసే ఏ చర్య నుంచైనా దూరంగా ఉండాలని ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్‌నోయెల్ బారోట్‌తో ఫోన్‌లో మాట్లాడిన అరాఘ్చి ఇతర దేశాలకు పిలుపునిచ్చారని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.
ఇరాన్ దాడుల ముప్పుతో కారణంగా దిగ్బంధనమైన హొర్ముజ్ జలసంధి గుండా వెళుతున్న ప్రపంచ చమురు సరఫరాలను భద్రత కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాల యుద్ధనౌకలను పంపాలని పిలుపునిచ్చిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
మధ్యప్రాచ్య యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించడం అత్యవసరమన్న యుకె
హొర్ముజ్ జలసంధి గుండా వెళ్లే ప్రపంచ చమురు సరఫరాల భద్రతకు ఇతర దేశాలు సహాయపడాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో పరిస్థితిని శాంతింపజేయడం అత్యవసరమని ఒక బ్రిటిష్ మంత్రి ఆదివారం నాడు పేర్కొన్నారు.
ప్రస్తుతం మన ప్రణాళిక, ఈ సంఘర్షణ, ఉద్రిక్తతలను తగ్గించడంపైనే దృష్టి సారించి ఉండాలి అని ఇంధన భద్రతా మంత్రి ఎడ్ మిలిబాండ్ బిబిసితో అన్నారు.






## రూ.4.48 లక్షల కోట్లు కోల్పోయిన అగ్రకంపెనీలు

**వుదయం డెస్క్, మార్చి 15 :**
పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం భారతీయ స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి సూచీలు భారీగా పతనమవుతూ వస్తున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 4,354 పాయింట్ల మేర పడిపోయింది. ఇక, నిఫ్టీ 1299 పాయింట్లు పతనమైంది. ఇక, దేశీయ మార్కెట్‌లోని టాప్10 కంపెనీల మార్కెట్ విలువలో సుమారు రూ.4.48 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. యుద్ధం కారణంగా చమురు ధరలు భారీగా పెరగడం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి విలువ పతనం కావడం, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు నిధుల ఉపసంహరణ, ద్రవ్యోల్బణ భయాల కారణంగా మదుపర్లు తీవ్ర ఆందోళనలకు గురై అమ్మకాలకు దిగారు. యుద్ధ ప్రభావం టాప్10 కంపెనీలలో అధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై పడింది. ఎస్బీఐ మార్కెట్ విలువ దాదాపు రూ.89 వేల కోట్లు తగ్గి, దాదాపు రూ.9.66 లక్షల కోట్లకు చేరుకుంది. ఎస్బీఐ తర్వాతి స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా గణనీయంగా నష్టపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ దాదాపు రూ.61 వేల కోట్లు క్షీణించి, దాదాపు రూ.12 లక్షల కోట్లకు చేరుకుంది. ఆ తర్వాతి స్థానంలో బజాజ్ ఫైనాన్స్ (రూ.59 వేల కోట్లు), టీసీఎస్ (రూ.53 వేల కోట్లు), ఐసీఐసీఐ బ్యాంక్ (రూ.42 వేల కోట్లు), భారతీ ఎయిర్‌టెల్ (రూ.38 వేల కోట్లు) కూడా గణనీయంగా మార్కెట్ విలువను కోల్పోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా దాదాపు రూ.33 వేల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయి రూ.18 లక్షల కోట్లకు చేరుకుంది. అయినప్పటికీ మార్కెట్ విలువ పరంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలోనే ఉంది.

# ఉష
## వుదయం సాహిత్యం

# తెలిసిన కథలో తెలియని కోణాల అన్వేషణ హిడింబి!

డ్రానిమా!?
DRANEMA??

తెలంగాణా ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడిగా సాహితీ, సాంస్కృతిక, నాటక, సినీ కళా రంగాలలో నవ్య ఆలోచనలతో, నవన వోన్మేష భావాలతో ప్రయోగాలు చేస్తున్న సమయం.. తెలంగాణా యువతలో నాటకం, సినిమా పట్ల ఉన్న ఉత్సాహాన్ని ప్రోత్సాహించాలని, దానికి తగిన కార్యాచరణ కోసం production oriented theatre workshops ని నాటకం కోసం, "సినివారం" Paidi Jairaj Preview Theatre ని తెలంగాణా సినిమా కోసం ఉధ్రుతంగా నిర్వహిస్తున్న సందర్భం అది. ఆ సమయంలో రవీంద్ర భారతి new generation creative talent కి అడ్డాగా, సృజనాత్మక మేధో మధన కేంద్రం ( creative brainstorming centre) గా వేయి రేకులను విప్పుకొని, లక్ష ఆలోచనలతో సంఘర్షిస్తున్న constructive collision సమయం అది.. అలాంటి నవ యువోత్సాహపు వెల్లువలోంచి నా మదిలో మెదిలిన ఆలోచన-- డ్రానిమా!!

తెలంగాణా సినిమా ను creative, content- driven, thought provoking, humanistic సినిమాగా, mainstream commercial, mass, masala, entertaining cinema కు ప్రత్యామ్నయంగా రూపొందించాలని చిన్నపాటి ideological revolution ను సిద్ధం చేస్తున్న సందర్భం అది.. తెలంగాణా సినిమా already art cinema ను, parellel cinema ను, neo-noir style cinema ను సృష్టించింది. అందుకని, ఇప్పుడు అంతకు మించిన కథా కథన సాంకేతికతతో తెలంగాణా సినిమా ను Alternative cinema గా రూపొందించాలనే ప్రగాఢ సంకల్పం ఒక వైపు, తెలంగాణా కథా సినిమాలకు నిర్మాతలు దొరకని కరువు మరో వైపు కలిసి, నాలో ఒక lateral thought process ను మేల్కొలిపిన సమయం అది.. ఆ అవసరం లోంచి పుట్టిన slogan--- " 10% cash, 90% creativity, 100% cinema!!"
మరి ఈ లక్ష్యం నెరవేరాలంటే చేయాల్సిన పని-- cost cutting! ఇది సాధ్యం కావాలంటే, సినిమా షూటింగ్ కు ముందే నటీ నటులు అందరితో rehearsals perfect గా చేయడం, ఆ తర్వాత green/ blue mat లో picturise cheyadam, నాటకం లో లాగా 2 గంటలు at a stretch గా 7-8 కెమెరా లతో షూట్ చేయడం ( ముందే అనుకున్న angles ప్రకారం, lighting design, shot division చేసుకొని, scenic order ప్రకారం close up, long, mid shots plan చేసుకొని), ఆ తర్వాత post production లో vfx, visual creation, mixing, editing దగ్గర ఎక్కువ సమయం తీసుకొని అతి తక్కువ ఖర్చుతో ఒక experimental cinemaa తీయాలని అనుకున్నాను. దానికి గాను contemporary social content కాకుండా, mythology based new narrative ని చేస్తే బాగుంటుందని అనిపించింది. అది తెలంగాణా alternative cinima కు తొలి పునాది అవుతుందని అనిపించింది...
అలా పుట్టిన ఆలోచనే --- DRANEMA!! డ్రామాను, సినిమాను మేళవించే ఒక వినూతన సృజన! ఇంకా చెప్పాలంటే, డ్రామాకు సినిమాకు మధ్య ఉండే విభజన రేఖ ను చెరిపి వేసే fusion experiment!!

★★★★★

నాకు చిన్నప్పటి నుంచి ఒక సమాంతర ఆలోచన ఉండేది.మహాభారతం, రామాయణం, భాగవతం, పురాణాలూ, ప్రపంచ సాహిత్యంలోని ఇతర ఇతిహాసాలు ఇలియడ్, ఒడిస్సీ, చైనా, జపాన్, రష్యా జానపద గాథలు, షేక్స్పియర్ నాటకాలు వంటివి చదువుతున్న క్రమంలో ఒక సమాంతర ఆలోచన మరో వైపున నన్ను ఆవరించి ఉండేది.

**ప్రధాన స్రవంతి కథలుగా,**

ప్రధాన పాత్రలతో కొనసాగడం చదవడం, వాటిలోని గుణగణాల్ని, వస్తు విశిష్టతలను, శిల్ప రీతులను, పాత్ర చిత్రణలను, భాష పాండిత్యాన్ని, వర్ణ విశేషాలని ఆస్వాదించడం,అనుభవంలోకి తెచ్చుకునే ప్రయత్నం చేయడం, ఆ సాహిత్యం లోని సందేశాలను అర్థం చేసుకొని జీవితానికి అన్వయించుకుని, దాన్ని అమలు చేసే విధంగా అనుప్రయుక్తం చేసుకోవడం మొదటినుంచీ నాకున్న ఒక అలవాటు.

అదే సమయంలో మస్తిష్క అర్ధగోళం మరోవైపున ఒక ప్రశ్న ఉదయించేది. ఏవైతే ప్రధాన కథలో ప్రధాన కథానాయకులుగా ఉన్నాయో, వాటికి పక్కనుండే అప్రధాన పాత్రలు, విస్మృత పాత్రలు, అంతగా గుర్తింపుకు నోచుకోని పాత్రల వైపు నుంచి ఆ కథల్ని చెబితే ఎలా ఉండేది అనే ఆలోచన!

ఈ ఆలోచన నా ఒక్కరికే వచ్చింది కాదు. వందలాది ఏళ్లనుంచి, నిజానికి ఇతిహాసాలు మొదలైన నాటి నుంచి కూడా చార్వాకులను, బుద్ధి జీవులను, మేధావులను వెంటాడుతున్న ప్రశ్నలే నాలోనూ కొనసాగాయి.

అలాంటి నేపథ్యంలోనే గతంలో ఎన్నో గ్రంథాలు, పుస్తకాలు alternative perspective నుంచి, సమాంతరంగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల నుంచి, ప్రత్యామ్నాయ కోణాలనుంచి ఇతిహాసాల ను redefine చేసే విధానాలు, re-interprete చేసే ప్రయత్నాలు వెలుగులోకి వచ్చాయి. దానికి ప రాకాష్ట గా popular style లో మన తెలుగు సినిమాల్లో కూడా




ఆ దిశగా చేసిన ప్రయోగాలు కొన్ని కనిపిస్తాయి. అందరూ
నెగటివ్ గా భావించే దుర్యోధనుడు, కర్ణుడు, రావణుడు ప్రధాన పాత్రగా సినిమాలు రావడం, వాటికీ కథానాయకుడికి లభించే ఉదాత్తత, ప్రజాదరణ లభించడం జరిగింది. ఇలాంటివన్నీ చూస్తున్న క్రమంలో మహా భారతంలో ఎన్నో విస్మృతమైన పాత్రలు ఉన్నాయి. 18 పర్వాలలో, లక్ష శ్లోకాల సమన్వితమైన మహాభారతం,

**దాంట్లో దాదాపు 220 పైన ఉపాఖ్యానాలు, వాటికి**

తోడుగా నిలిచే మరెన్నో పాత్రలు, అలా వచ్చి ఇలా వెళ్ళిపోయే పాత్రలు, వాటి ప్రస్తావన మరెక్కడా కనిపించని పాత్రలు అయినప్పటికీ, ఆ పాత్రలు మహాభారత గాథని సుసంపన్నం చేయడంలో, ఆ గాథను మేలిమలుపు తిప్పడం లో కీలకమైన పాత్ర పోషించారని చెప్పడం మాత్రం నిర్వివాదాంశం. అలాంటి పాత్రను, ఆ పాత్ర కోణంలోంచి,
ఎక్కడైతే వేదవ్యాసుడు విస్మరించాడో, మరిచిపోయాడో, ఖాళీగా మిగిల్చాడో, నిర్దాక్షిణ్యంగా వదిలివేశాడో, అక్కడ మనమే మన జ్ఞానంతో, మనస్సు, ఆత్మతో నింపితే ఎలా ఉంటుంది? ఈ మొత్తం గాథని
విస్మృతుల కోణంలోంచి
చూస్తే ఎలా ఉంటుంది? అనే ఆలోచనలు అంకురించిన సందర్భాలు చాలా ఉన్నాయి. అలా వచ్చిందే హిడింబి కథ!

★★★★★

హిడింబి అనగానే మనకు రాక్షస జాతి మహిళగా, రాక్షసుని సోదరిగా అయినప్పటికీ పాండవ భీముడితో ప్రేమలో పడ్డ వనితగా మనకు ప్రధానంగా కనిపిస్తుంది. అలాగే ఘటోత్కచుడి మాతృమూర్తిగా
మాత్రమే మనకు ప్రస్తావన ఉంటుంది.
కానీ ఒక ఆదిమజాతి వనితగా, వన జాతి ప్రేమికగా, తనదైన స్వాతంత్రాన్ని తనదైన స్వేచ్ఛ భావనల్ని తనదైన అరణ్య న్యాయాన్ని కాపాడుకోవడం కోసం ఆమె ఏం చేసి ఉంటుంది? ఒక రాక్షస జాతి స్త్రీ కి ఒక నరజాతి మానవుడికి మధ్య జరిగిన ప్రేమాయణం ఎలా ఉంటుంది? దీని వెనుక జరిగిన కెమిస్ట్రీ ఏంటి? ఈ అపూర్వ సమాగమం వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, చారిత్రిక, పరిణామాత్మక, మానసిక, భావోద్వేగ పరమైన పరిణామాలు ఏంటి? ఈ ఇద్దరి మధ్య జరిగిన మొత్తం నేపథ్యం తాలూకు అంశాలు ఏంటి? ఈ ఆలోచనల తోనే ఒక సినిమా కాన్సెప్ట్ లో, సినిమాని డ్రామాని మేళవించి అత్యల్ప బడ్జెట్ తో ఒక కంప్లీట్ విఎఫ్ఎక్స్ మిక్సింగ్ తో పర్ఫెక్ట్ సినిమా తీయాలనే ఆలోచన వచ్చింది. అదే సమయం లో సంజీవ్ అనే new, young film making aspirant సినివారం కు మిగతా అందరు యువ ఫిల్మ్ మేకర్స్ తో కలిసి క్రమం తప్పకుండా వస్తుండేవాడు. సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదులుకొని, సినిమా రంగంలో తన ప్రతిభను చూపించుకోవాలని తపిస్తున్న వాడు. Vfx లో, సినిమా మేకింగ్ లోని new technologies మీద మంచి command ఉన్నవాడు. ఆయన direction లోనే ఈ DRANEMA తొలి చిత్రాన్ని తీయాలి అని ఆశించాను...

దాంట్లో భాగంగా ఆ DRANEMA కాన్సెప్ట్ ని ఎలా డిజైన్ చేశాం అంటే ముందు మొత్తం స్క్రిప్ట్ తయారు చేసుకోవాలి. పాత్రలను, సన్నివేశాలను ఊహించాలి. భీముడు హిడింబి ప్రధాన పాత్రల చుట్టూ ఒక అద్భుతమైన రొమాంటిక్ కథను అల్లుకోవాలి. దానికి నేపథ్యం గా ఉన్న అరణ్యం ఆధారంగా రాక్షస జీవన శైలిని, వారి సాంస్కృతిక, సామాజిక వైవిధ్యతను అల్లుకోవాలి. రాక్షసుల జీవన విధానాన్ని మనకు ఇప్పటి వరకు స్థిరపడిన prefixed, prejudiced idealogy నుంచి భిన్నమైన పోరాట వీరులుగా, వన సంరక్షకులుగా, భూమి పుత్రులుగా ఆవిష్కరించాలి. వారి జీవన పోరాటం, ధిక్కార వైఖరి కూడా అంతర్భాగం కావాలి. అలాగే, ఇప్పటికీ ఎప్పటికి మానవులందరి common emotion ప్రేమ! ఈ కథలో అద్భుతమైన ప్రేమ భావన ఉంది. అది inter- religion, inter- racial, inter- caste ప్రేమ. ఇంకా చెప్పాలంటే రెండు భిన్నమైన జాతుల, మానవ - రాక్షస జాతుల మధ్య ప్రేమ! మరోవైపున మాతృభూమి పట్ల, స్వజాతి పట్ల, వన సంపద పట్ల, ఆదిమ జాతుల సంస్కృతీ పట్ల ఆచంచలమైన ప్రేమ ఉంది. హిడింబి సోదరుడి పోరాటంలో తన జాతి రక్షణ ఉంది. ప్రవాసంలో అరణ్యవాసంలో ఉన్న భీముడు పాండవులు తమ బలాన్ని పెంచుకోవలసిన అగత్యం కూడా ఉంది. ఇలా ఈ కథలో ఎన్నెన్నో సంక్లిష్టమైన అంశాలు దాగి ఉన్నాయి. వీటన్నిటిని visualise చేసుకుంటేనే ఎంతో ఆసక్తి అనిపించి, ఈ కాన్సెప్ట్ ని సంజీవ్ తో షేర్ చేసుకోవడం, దాని గురించి స్క్రిప్ట్ రాయడం కోసం ప్రయత్నం చేయడం జరిగింది. రైటింగ్ లో ఇద్దరు ముగ్గురిని సంప్రదించినప్పటికీ వారు ఈ కాన్సెప్ట్ తో ఒక సంతృప్తికరమైన స్క్రిప్టుని, పాత్రల్ని, సన్నివేశాల్ని సృష్టించడం కోసం మేధో మధనం చేస్తూనే ఉండిపోయారు. అలాంటి సందర్భంలో ఈ స్క్రిప్టుని ఎవరైతే చక్కగా రాయగలుగుతారు? అని ఆలోచించినప్పుడు నాకు తోచిన పేరు నరేష్ కుమార్ సూఫీ! తమ్ముడు విస్తృతంగా అధ్యయనం చేసిన వాడు. ప్రపంచాన్ని ఆల్టర్నేటివ్ కోణాల నుంచి చూస్తున్నవాడు. ఇప్పుడు ఈ కథని subaltern, untold, unsung cultural ideology తో చూడటం ఎంత అవసరమో, ఆనంద్ నీలకంఠన్ స్టైల్లో alternative perspective లో చూడగలిగే vision ఉన్న కవి కావాలి. History,mythology, fiction, reality లను perfect cocktail గా blend చేయగలిగిన brain కావాలి. ఇప్పటివరకు establish అయిన so-called కథల్ని మరో కోణంలో ఆవిష్కరించగల wider and wiser spectrum of knowledge ఉన్న వ్యక్తి కావాలి. అంతేనా? విషయాన్ని అందంగా, ఆకట్టుకునేలా, ఆకర్షణీయంగా అక్షరాలలో చెక్కగల నేర్పు, నైపుణ్యం ఉన్న సాహితీ ప్రేమికుడు కావాలి. ఇవన్నీ కలగలిసిన one stop hope తమ్ముడు నరేష్!

అతను కవిత్వాన్ని, సాహిత్యాన్ని, ప్రపంచ గమనాన్ని, ప్రకృతిని నిరంతరం సరికొత్తగా గమనిస్తున్న వాడు. చిన్న పిల్లాడి ఆసక్తితో అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నవాడు. ప్రపంచాన్ని కొత్త కోణంలో ఆవిష్కరించాలని నిరంతరం తపన పడుతున్నవాడు. Out of the box ఆలోచనల్ని, break the rules విధానాన్ని, think beyond the content అనే ఆలోచనలతో సావాసం చేస్తున్న వాడు.. ఇంకా చెప్పాలంటే, నాలాగే కొంతవరకు iconoclast కూడా! కనుక నరేష్ అయితే ఈ కథకి రచయితగా న్యాయం చేయగలుగుతాడు అని భావించి నేను నరేష్ ని రిక్వెస్ట్ చేశాను. దానికి నరేష్ కూడా ఎంతో excite అయి అంగీకరించాడు. సంజయ్ తో కలిసి కొన్ని నెలలపాటు స్టోరీ, కాన్సెప్ట్, స్క్రిప్ట్ మీద డిస్కస్ చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు..

కానీ అర్ధాంతరంగా, అనుకోకుండా, అనూహ్యంగా సంజయ్ ఈ లోకానికి సెలవు చెప్పి, ఈ ప్రపంచాన్ని ధిక్కరించి తను ఎంచుకున్న మరో లోకం వైపు ప్రస్థానం సాగించాడు..

ఒక స్వప్నాన్ని, ఒక సృజనాత్మక వ్యాసంగాన్ని incomplete గా మార్గమధ్యంలోనే వదిలేసి,
తన జీవితాన్ని కూడా అర్ధాంతరంగా ముగించాడు.. మా అందరికీ ఒక దుఃఖ భరిత సన్నివేశం ఇది! కొద్దిరోజుల పాటు నేను తేరుకోలేక పోయాను కూడా!!

ఇక్కడ ఒక స్వప్నం భగ్నం అయినందుకు కాదు, ఒక మనిషి అర్ధాంతరంగా అంతర్థానమైనందుకు అసలు ఆ dranema concept మీదనే అభావ స్థితి ఏర్పడింది. పరిస్థితులు ఏవైనా, సవాల్ లు ఎలా ఉన్నా మనిషి మాయమైపోవడం చాలా బాధను కలిగించింది.
అందుకే సంజయ్ తో పాటే ఈ స్వప్నం కూడా ఆగిపోయింది.
మళ్లీ ఈ అసంపూర్ణ స్వప్నాన్ని
గురించి కనీసం ఆలోచించే సాహసం కూడా చేయ లేదు.

ఇలా ఒక వైపు గుండెల్లో ఒక చోట సంజయ్ తాలూకు నిర్వేదం తట్టుతోనే ఉన్నప్పటికీ, నిత్య జీవన ప్రవాహంలో, బాధ్యతల ఒత్తిడిలో కొనసాగుతూ, ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్న నేపథ్యం నాది!

★★★★★★★

అలా ఈ స్వప్నాన్ని మేమందరం వదిలేసాం!
కానీ అది ఒక్కడిని మాత్రం వెంటాడింది..
ఆ స్వప్నం తనతోపాటే కొనసాగింది...
ఆ alternative thought process తనతో పాటే ఎదిగింది..
తను సిగరెట్ తాగినా, టీ sip చేసినా, book fair లో selfie దిగుతున్నా, వందలాది మంది దోస్తుల మధ్య సాహితీ చర్చలు చేస్తున్నా, ఈ ఆలోచన.. ఈ భావధార.. హిడింబి తనను వెంటాడుతూనే ఉంది!

నరేష్ ను ఎవరు అనుసరించారో లేదో తెలీదు! ఎవరు అర్థం చేసుకున్నారో లేదో తెలీదు! ఎవరు ఎంతగా అతనితోపాటు ప్రయాణించారో లేదో తెలీదు! కానీ కొన్ని సంవత్సరాల నుంచి మాత్రం అతనితో పాటు ప్రయాణించింది.. అతనితోపాటు నీడలా వెంటాడింది.. అతనిలో జీవించింది.. అతనితో పాటు కొనసాగింది.. ఒక్కచోట కుదురుగా ఉంచకుండా అతన్ని అతలాకుతలం చేసింది.. అతన్ని నిరంతరం unrest లో తోసివేసింది మాత్రం హిడింబి యే!!

అలా వెంటాడి, వేటాడి, వేధించి, బాధించి, శోధించి, సాధించి... చివరికి ఈరోజు
ఈ నవలా రూపంలో మన ముందుకు వస్తోంది..

ఇది కాల్పనికత, ఐతిహాసకత, సృజనాత్మకతలతో కలిసి విస్తృత స్థాయిలో విస్మృత జాతుల పోరాట గాథ గా మన ముందు సరికొత్తగా ఆవిష్కృతమవుతుంది..

అందుకే ఈ హిడింబి, అనాది జీవుల తిరుగుబాటు గాథ.. ఆది జాతుల ప్రేమ గాథ.. ఆదిమ జాతుల తండ్లాట లోంచి పుట్టిన
Original, native, ethnic, indigenous, alternative, unsung story గా చదువుదాం...!

*హిడింబి లోకంలోకి పయనిద్దాం!*

నరేష్ సృష్టించిన ఒక neglected, ignored universe లోకి శశభిషలేవీ లేకుండా అన్నీ వదిలేసి పర్యటిద్దాం...
మన పుస్తక జ్ఞానాన్ని, పూర్వ జ్ఞానాన్ని, ఇంగిత జ్ఞానాన్ని, మన పూర్వ ప్రభావిత అంశాలన్నింటినీ త్యజించి, అన్నిటినీ unlearn చేసి, నగ్నంగా, స్వచ్ఛంగా అచ్చమైన పాఠకుడిగా, ఒక నిఖార్సయిన మానవుడిగా ఈ యూనివర్స్ లోకి పయనిద్దాం రండి...!
ఒక అసంపూర్ణ స్వప్నం, మీ ద్వారా వాస్తవం అవుతోంది..
ఒక భగ్న జీవితం, మీ ద్వారా పునరుత్థానం పొందుతోంది..

★★★★★★★

DRANEMA అనే ఆలోచన ఆదిలోనే ఆగిపోయింది. కానీ, ఈ idea కు పునాది అయిన script మాత్రం ఈ నవల రూపంలో ఇప్పుడు వెలుగు చూస్తోంది..

★★★★★★★★★★

నరేష్,
నా ప్రియమైన యాత్రికుడా..
పరాజితుల గాయకుడా...
విస్మృతుల వైణికుడా...
ఒక అసంపూర్ణ సామూహిక స్వప్నాన్ని సాక్షరం చేసిన మానవుడా...
నరుడా.. నరేషుడా..
"నెరుడా" వారసుడా....
నీకు అభినందనలు!!


డాక్టర్ మామిడి హరికృష్ణ

## భారతీయ కవిత
# చెల్లెలి రాక

ఏ ఉత్సుకతా లేదు, సంతోషమూ లేదు
సంతాపం పాటిస్తున్నట్లుగా వుంది ఇంట్లో వాతావరణం –
భయపడ్డట్టుగానే , అమ్మ పాలు ఇంకిపోయాయి
బిడ్డకు జన్మనిచ్చిన అమ్మ విచారంలో మునిగిపోయింది

ఊయలను తగిలించడానికి ఇంట్లో ఒక్క మేకు కూడా లేదు
నాన్నేమో గొణుక్కుంటున్నాడు
మార్కెట్లో మిఠాయి ఒక్కసారిగా ఖరీదనిపిస్తున్నది
అందమైన పాటలు పాడే అమ్మమ్మ గొంతు కూడా
పూడ్చుకు పోయినట్లయింది
దూరాల నుంచి చుట్టాలు శుభాకాంక్షలను పంపారు
కానీ ఎవ్వరూ పుట్టిన శిశువుకు పేరు సూచించలేదు

సరే కానీ,
“ఇంక చాలు, అంతా కుదురుకుంటుందిలే”
అని ఎవరో సముదాయిస్తున్నారు –
శిశువును ముస్తాబు చేస్తున్న వేళ
“చాలు చాలు ...” అన్నట్లున్న ఆమె నిట్టూర్పే
నామకరణమవుతుంది

నిరాశ , నిర్లక్ష్యం.
పుట్టిన శిశువుకు ఎట్లా అర్థమవుతుంది ?
దాని మెత్తని సన్నని గొంతు స్తబ్ధప్రపంచాన్ని కదిలిస్తున్నది
తలంత పొడుగున్న అక్క పిడికిలంత వున్న
తన చెల్లెల్ని దగ్గరికి తీసుకుంటూ
నీకు నేనున్నానని ప్రేమతో భరోసానిస్తున్నది



కన్నడ మూలం:
సవితా నాగభూషణ్
ఆంగ్లానువాదం: ఉష
తెలుగు సేత: దర్భశయనం_
శ్రీనివాసాచార్య

## దారి గమ్యందాకా
# ఎదురుచూస్తుంది

కొన్ని వజ్రాలుగా
కొన్ని వైడూర్యాలుగా
ఈ రాళ్లు రంగులు మారుతాయి

నా కరచాలనంతో, కరిగించే తడి కళ్లతో
రప్పలైనా, ఎండలో మండే బండలైనా,
సెలయేటిలోని గులక రాళ్లయినా
ప్రేమగల మనుషులుగా మృదువవుతాయి

కాళ్లకు తగిలి రక్తం చిందించినరాళ్లను తిట్టొద్దు
అవి ఎవరో పారేస్తే అక్కడ చేరి వుంటాయి

ఆలోచనల ముసురులో, ఆగనీయని పరుగులో
మనమే కాలు జారి తన్ని వుంటాం

దోస్త్ .... విశ్వాసం పోగొట్టుకోవద్దు
నమ్మకం మీద అనుమానం వద్దు
తట్టు తాకిన చోటనే దెబ్బ మానడానికి,
ఆకుపసరో, అమ్మ జ్ఞాపకమో దొరుకుతుంది

నీవు నడవగలిగినంత సేపు నడువు
ఒక మనిషిని, ఇంకో మనిషి వదిలి పెట్టి పోవచ్చు,
దారి అలాకాదు, అది దయగలది
గమ్యం చేరే దాకా నీకోసం ఎదురు చూస్తుంది


ఆశారాజు
9392302245

# *నాన్నవద్గీత*

కాళ్లలో దిగిన ముళ్లను ఎలానూ తీయొచ్చు, గుండెల్లో విరిగిన ముళ్ళ మాట ఏమిటి?ఒంటి మంటను చల్లార్చేందుకు విసనకర్రలు ఎలానూ ఉంటాయి. కూతురు మీద బెంగతో వేడెక్కిన కంటి దావాలనాన్ని ఆర్పడం ఎలా?దేహానికి కాసిన చెమట కాయల్ని రాల్చేందుకు ఏ బట్టో మరే టిష్యూనో తప్పక దొరుకుతుంది. తండ్రి ఆత్మ కి పూసిన దిగులు పళ్లను రాల్చుకునేది ఎట్లా? అవును ఎట్లా మెట్లా అని అంటే,ఇదిగో, ఇదిగిదోగో అంటూ లేఖ్య కవిత్వ సంపుటి బయటపెడతాడు. లేఖ్య

సంపుటి చేతుల్లో పడ్డాక మన చేతులకి కళ్ళకి చందమామలు పూస్తాయి. కళ్ళకు నక్షత్రాలు పుడతాయి.ఆడపిల్ల అంటే ఏమిటో కొత్తగా సరికొత్తగా అర్థమవడం మొదలవుతుంది. ఎదురుగా ఉన్న ఆడపిల్లని గౌరవిస్తూ తలదించి సెల్యూట్ చేయడం మనకి తెలియకుండానే జరిగిపోతుంది.ఎందుకూ అంటే లేఖ్య కవిత్వం అటువంటిది.ఈ సంపుటి ఆడపిల్లల్లున్నారు జాగ్రత్త అని చెప్పే ఒక కరపత్రం. ఈ కవిత్వం మేమేమీ తక్కువ కాదు అని చెప్పే ఆర్డర్ కాపీ.ఈ సంపుటి తండ్రి తన కూతురి గురించిన పలవరింతలను తలవరింతలను ప్రకటించే మోనోలాగ్.ఈ సంపుటి తండ్రి తన కూతురి గురించి తన కూతురి లాంటి ఆడపిల్లల గురించి సమాజానికి ఇచ్చే డైలాగ్. ఇదో కన్నీటి కుండ.కలవరపడిన తండ్రి గుండె. బెదిరిపోయిన నాన్న రెక్కల చప్పుడులోంచి పుట్టిన కవిత్వ జెండా. రెప్పల కొలిమిలో కాగిన కన్నీటి సంవేదనల అక్షరమాల.

ఆడపిల్ల ఎప్పుడూ సిమిలినో సినక్డోటో ఐతే మెటాఫరో కాకుంటే ఆక్సీమొరానో అయింది సమాజానికి.ఈ తండ్రికి ఈ కూతురు కూతురు కాదు అలా అని తల్లి కాదు.మరేమిటంటే ఆడపిల్ల.ఒట్టి ఆడపిల్ల అంతే. ఆడపిల్ల అంటే నీకు నాకు తెలిసిన అర్థంలో కాదు.నువ్వు నేను ఆడపిల్లని డిఫైన్ చేసినట్టు కాదు.నాన్న అనే పిలుపు చాలు ఇక ఇంతకంటే చెప్పుకునేందుకు ఏముంది అని అంటాడు.




అవును కదా అవునవును కదా ఆడపిల్ల ఒక్కటి చాలు కదా.కాదు ఒక్కరు చాలు కదా.నాన్న అన్నందుకు నన్ను తండ్రివై చూసుకున్నందుకు ఇది చాలు కదా అంటాడు. విచ్చలవిడి వక్రీకరణలు మధ్య, నీచ దుష్ట కీచకుల వల్ల ఆడపిల్లలకు చీరుకుపోయే మగపురుష్ చూపుల మధ్య,ఈ సంపుటి ప్రతి పిల్లపు రుష మ గాడి బతుక్కి దారి దీపం. ఇద్దరు ఆడ పిల్లలు పుట్టాక కూడా మగాడే కావాలి అని భార్యని మూడో కాన్పుకి పానుపు ఎక్కించి పుట్టిన ఇద్దరికీ నైతికంగా విలువ ఇవ్వని మగాళ్ళ మధ్య, ఆడపిల్ల పుడితే వీధి చివర విధికి వదిలేసే నికృష్టుల మధ్య, మళ్ళీ ఆడపిల్లేనా అని చేతులు పిసుక్కునే వారి మధ్య,మగ పిల్లాడ్ని కనలేదని, తనకి కొరివి పెట్టే మగాడు లేదని ,తనకి వంశం ఉండదని భార్యని నిందించే సత్పురుషుల నడుమ, మగపిల్లాడ్ని ప్రైవేటు స్కూల్లో చదివించి ఆడపిల్లని ప్రభుత్వ బళ్ళోకి పంపే తండ్రులకి ఈ లేఖ్య కవిత్వం కనువిప్పు. ఈ తండ్రి ఆ తండ్రులకు,ఆ పురుషులకు ఆదర్శం అవ్వక మానడు.

"లేఖ్య" కవిత్వం వక్తృత్వ శైలి.తేలికైన గాఢత. మీ ఇంట్లో ఆడపిల్ల ఉందా ఐతే హాయిగా నిద్రపోండి అంటాడు.ఆడపిల్ల ఉన్న తండ్రికి నిద్రరాదు అని కదా మనం చదివాం.మెట్టా ఆడపిల్లలకు కొత్త అర్థాల్ని ఇచ్చాడు.హాయిగా రాశాడు.భలే రాశాడు.ఒక్కోసారి ఆలోచింపజేస్తాడు.ఇంకోక్కోసారి కన్నీళ్లు పెట్టేలా చేశాడు.మరోసారి ఆడపిల్ల లేకపోవడం ఇంతటి దురదృష్టమా అనుకునేట్టు చేశాడు.చచ్చాక కాల్చే వారసుడు కంటే కన్నీటిని రాల్చే కూతురు కావాలి అనేట్టు చేశాడు.పిండం పెట్టే కొడుక్కంటే అన్నం పెట్టే ఆడపిల్ల కావాలి అనుకునేట్టు చేశాడు.కొరివి పెట్టే వాడికంటే కన్నీళ్లను తుడిచే కూతురు నయం అనేట్టు రాశాడు.నెలల వారీగా తల్లితండ్రులను పంచుకునే కొడుకుల కంటే నెలల బిడ్డలా తల్లిదండ్రులను చూసుకునే కూతుర్లే కావాలి అని నమ్మేట్టు చేశాడు.ఆస్తులు అడిగే కొడుకులు వద్దు ఆకలి తీర్చే కూతుర్లే ముద్దు అనే నినాదంగా కవిత్వం రాశాడు.ఇది కంటే కూతుర్నే కను అనే దాసరి తాత్వికత.నాన్న కూతురికి రాసిన దస్తూరి.తండ్రి బిడ్డకు రాసిన నిజమైన ఆస్తిపత్రం.

"నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకుంటున్న ఆడపిల్లలు" అన్న తిలక్ లానే, ఆడపిల్లలు ఆడుకునే అందమైన ఆటలే నా అక్షరాలనీ చెప్పిన తుంటరి తనము ఉంది.గీతలో కృష్ణుడు అర్జునుడికి మార్గం చెప్పినట్టు,ఈ రాతలో తండ్రి ఓ కూతురికి దారి చూపే ముందు చూపు ఉంది.ఉన్నది ఒక్కటే అది ఆడపిల్లేనని, మిగిలినవన్నీ వాటి బై ప్రొడక్ట్స్ అని చెప్పే శంకరుని అద్వైతము ఉంది.నాన్న అమ్మయి చెప్పినవి,నాన్న స్నేహితుడై చెప్పినవి,నాన్న చెల్లయి చెప్పినవి ఎన్నో ఉన్నాయి ఈ కవిత్వంలో. కలతా ఉంది, కమ్మని కన్నీరు ఉంది.అనుభూతి ఉంది.ఆందోళన ఉంది. ఆలోచింపజేసే వాక్యాలు ఉన్నాయి. నిన్ను నన్ను శుభ్రపరిచే కవిత్వమూ ఉంది. ఇది రామాయణం ఏమీ కాదు. ఆడపిల్లని కన్న తండ్రి నాన్నాయణం. ఇది భగవద్గీత ఏమీ కాదు. ఆడపిల్ల మీద ఏ దాడీ జరగకూడదని బోధించే నాన్నవద్గీత. ఊంబ్ నుండి టోంబ్ దాకా మనిషి నీడల్ని మోసే ఆడపిల్ల మీద రాసిన గౌరవ వచనం.పాడె మీద కెళ్లిన మనిషి మీద నాలుగు కన్నీళ్లు చల్లే ఆడపిల్లపై ప్రేమతో రాసిన గుప్పెడు వాక్యాలు. ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంది అంటారు కదా?నా మటుకి,ఒక్క మగాడి విజయం వెనకే కాదు ప్రపంచం ఎందులో విజయం సాధించినా,దానిలో ఆడపిల్ల ఉంటుందని నమ్మే ఈ పిచ్చి తండ్రి పెన్ను చేసిన గొప్ప పని ఈ రచన!

ఈ కవిత్వం ఆడపిల్లల తండ్రులు చదవాలి.మగపిల్లల తల్లిదండ్రులు ఐతే తప్పక చదవాలి.ఆడపిల్లని తెలిశాక జననం కాకుండానే ఖననం చేసే నీచులు చదవాలి. ప్రేమించకపోతే యాసిడ్ పోస్తాం అనే దౌర్భాగ్యులు చదవాలి. ఆడపిల్ల పుడితే శాపం అనుకునే కురస మనస్కులు చదవాలి. ఆడపిల్ల పెరిగితే ఖర్చు అనుకునే బడ్జెట్ పద్మనాభాలు చదవాలి. ఆడపిల్లలకు అసలేమాత్రమూ బట్టలు తొడగని ధూర్తులు చదవాలి.నువ్వు నేను చదవాలి.వారి వీరి చేత చదివించాలి.బట్టి కొట్టించాలి.పెద్ద బాలశిక్షలా ఇంట్లో దాచుకోవాలి. ఏ అహమూ లేకుండా పుస్తకం చేతుల్లోకి తీసుకోండి.హాయిగా చదవండి. నెమరు వేసినట్టు భావాల్ని చప్పరించండి. వీలుంటే ఇళ్లలో చదివింది చెప్పండి.
పక్కింటి వారికి ఈ పుస్తకాన్ని కానుకగా ఇవ్వండి.అదే మనం ఈ పుస్తకానికి ఇవ్వగలిగే గౌరవం.కవికీ మనం ఇచ్చే నిజమైన ప్రోత్సాహం. ఆడపిల్ల పుడితే సంబరం చేసుకునే వాళ్ళకి,ఆడబిడ్డ ఇంట తిరిగితే కళ్ళారా చూసి తరించాలి అనుకునేవారికి. ఆడపిల్ల అంటే అమ్మని అమ్మవారనుకొని గౌరవించే వాళ్ళకి ఈ నాలుగు మాటలు అంకితం.



✍ మారాబత్తుల పెద్దన్న

# నీటిపాయ

హేతువుని, తర్కాన్ని
నమ్ముతున్నప్పుడు
ప్రతీ సంతోషం వెనుక
ఓ పోరు దాగే వుంటుంది.

అహాన్ని కౌగిలించుకొన్న
సందర్భాలన్నీ
సురక్షిత ప్రాంతాలకు పారిపోతు
న్నాయ్.
మనసులోని అన్ని అస్పష్టరేఖలూ
చెరిగిపోతున్నాయ్.

మానసిక గాయలతో
లోపలేదో అసహనంగా
కదులుతుంటుంది.

మధ్యాహ్నపు మండుటెండలో
మనిషి వింత రక్తంతో మెరుస్తుంటాడు.
ఎర్రటి నెత్తురుతో స్నానించిన
వాతావరణం
వీధి వీధినా ప్రత్యక్షమవుతుంది.

మాట్లాడి, మాట్లాడి
మాట్లాడడానికి ఏమీ లేక
నేనూ, నువ్వూ, అన్నీ
అగమ్యగోచరమైపోయి
సన్నటి నీటి పాయలా
సగం సగం కనబడుతున్న
బతుకుదారుల్ని వెతుక్కుంటూ...!



✍ ఏటూరి
నాగేంద్రరావు
7416665323

# వుదయం

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020



# గ్రేటర్ హైదరాబాద్



## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు



**షాద్‌నగర్, మార్చి 15 (వుదయం):** అన్నగారూ.. నియోజకవర్గ ఎమ్మెల్యేగా పాలనలో ముద్రవేశారు.. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఓ వెలుగు వెలగాలి మీరు.. అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను కలుసుకున్న సయ్యద్ సాధిక్ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు సర్పంచ్ బి. రమేష్, ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తఫా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బి రవీందర్ యాదవ్, గోపాల్ గౌడ్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

**నారాయణఖేడ్, మార్చి 15 వుదయం** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నగేష్ శట్కార్‌ను వీరశైవ సమాజం పక్షాన ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగేష్ శట్కార్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల సమాజ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నారాయణఖేడ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల శివకుమార్, (చెందు) చంద్రశేఖర్, పి నాగేశ్వర్, నారాయణఖేడ్ తాలూకా అధ్యక్షుడు ఆనంద్ స్వరూప్ షట్కర్ తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ విధానంతో జనాభా గణన

**జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్**




**వికారాబాద్, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** దేశం లో మొదటి సారిగా డిజిటల్ విధానం ద్వారా జనగణన చేపడుతున్నట్టు డిఆర్ఓ మంగీ లాల్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జనాభా లెక్కలు 2027, శిక్షణ తరగతుల కార్యక్రమానికి జిల్లా డి ఆర్ ఓ , మరియు జడ్ పి సి ఇ ఓ సుదీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం డి ఆర్ ఓ మంగీలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధముగా నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణనచేయాలని, ఆయన తెలిపారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) మే 11 నుండి జూన్ 9 వరకు, రెండవ దశ జనాభా గణన ఫిబ్రవరి 2027వ సంవత్సరంలో జరుగుతుందని ఆయన తెలిపారు.మార్చి 1,2027 వ తేదీని రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని, ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళికలు రూపొందించడానికి, జనాభా గణాంకాలు కీలకంగా ఉండనున్నట్లు డిఆర్ఓ తెలిపారు.ఈ గణన దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానం ద్వారా మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ల ను ఉపయోగించి ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు డిఆర్ఓ తెలిపారు, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్ ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులో కి ప్రభుత్వం తీసుకువస్తున్నట్టు డిఆర్ఓ తెలిపారు, ఈ శిక్షణ కార్యక్రమాలు మూడు రోజుల పాటు జరుగుతాయని, జనాభా లెక్కల శిక్షణ కార్యక్రమం అంటే, ప్రభుత్వం జనాభా లెక్కలు చేసే ముందు అధికారులు, సర్వేయర్లు, సూపర్వైజర్లు వంటి సిబ్బందికి ఇచ్చే శిక్షణ కార్యక్రమని ఆయన తెలిపారు.ఈ శిక్షణ లో ప్రజల వివరాలు ఎలా సేకరించాలి, ఎలా నమోదు చేయాలి అనే విషయాలు నేర్పుతారని డిఆర్ఓ తెలుపుతూట్రైనింగ్ ప్రోగ్రాం లో జనాభా లెక్కల విధానం, డిజిటల్ యాప్ ఉపయోగం, కుటుంబ సభ్యుల వివరాలు, డేటా భద్రత, ఎన్యూమరేషన్ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్లు, ఎన్యుమ రేటర్లకు దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత సిబ్బంది ఇంటింటికి వెళ్లి జనాభా లెక్కలు సేకరిస్తారని తెలిపారు.ఈ శిక్షణ తరగతుల్లో జనాభా లెక్కల అధికారులు శ్రీకాంత్ నాయక్, వంగ పండు గీత ,పి పి టి ద్వారా శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్ పి సి ఇ ఓ సుధీర్,ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు,తాండూర్ డి ఆర్ ఓ అనిత,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,రవి చంద్ర, రాఘవేందర్ రెడ్డి,అన్ని మండలాల తహసీల్దార్ లు ,డిప్యూటీ తహసీల్దార్ లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వివేక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**రోగుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్న డాక్టర్ వివేక్**



**మేడిపల్లి, మార్చి 15 (వుదయం ప్రతినిధి):** మేడిపల్లి మండల పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ లో ఆదివారం వివేక్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో డివిజన్ ప్రజలకు రక్తపోటు మరియు మధుమేహ, పలు రకాల వ్యాధులకు పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ.... పీర్జాదిగూడ డివిజన్లోని ప్రజలందరికీ అందుబాటులో ఉండే వైద్యమే లక్ష్యంగా తాము వివేక్ చిన్నపిల్లల, మహిళల, జనరల్ హాస్పిటల్ ని స్థాపించినట్లు తెలిపారు, తాము నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజలందరూ తమపై నమ్మకంతో వైద్య శిబిరానికి వచ్చి, విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీర్జాదిగూడ 10వ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బండి మహేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.... వైద్యో నారాయణో హరి రోగాలను నయం చేసే డాక్టర్లను దేవుని రూపంలో ప్రజలు కొలుస్తారని ఆయన అన్నారు, పేద ప్రజలకు వైద్యం అందేలా కృషి చేస్తున్న డాక్టర్ వివేక్ ని బండి మహేష్ యాదవ్ కొనియాడారు, భవిష్యత్తులో డాక్టర్ వివేక్ ఇలాగే ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.రాసి, డాక్టర్ సిహెచ్. సాయి చరణ్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ అమ్మవారికి మొక్కుబడి చెల్లింపు

**ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్లు**



**చేవెళ్ల, మార్చి 15 (వుదయం):** చేవెళ్ల మున్సిపల్ లో నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లు అదివారం కట్టమైసమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, సుశాంత్‌తో పాటు 5వ వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## శ్రీ ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలు ప్రజలపై ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్‌నగర్, మార్చి 15 (వుదయం):** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభం మరియు నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల శ్రేయస్సు కోరుకున్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, కౌన్సిలర్లు మాధవి గోపాల్, చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, నాయకులు భిక్షపతి, శ్రీశైలం, వెంకటేష్, ఆంజనేయులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అజయుడవు కావాలి




**షాద్‌నగర్, మార్చి 15 (వుదయం):** వీరుడవై వెలగాలి.. విజయుడవై ముందుకు కదలాలి..షాద్ నగర్ నియోజకవర్గానికి ప్రగతి వెలుగులు తేవాలి.. అభివృద్ధిలో నీవు అజయుడవు కావాలి.. అంటూ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అభినందించారు. ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని ఆదివారం ఆయనను కలుసుకున్నారు. బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి గత రెండున్నరేళ్లుగా శంకర్ చేసిన సేవలు ఎమ్మెల్యేలకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి నియోజకవర్గాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాన్ ఫోర్ట్ ప్లే స్కూల్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (వుదయం ప్రతినిధి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ 295 డివిజన్ లోని డిపీఎస్ స్కూల్ మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాన్ ఫోర్ట్ ప్లే స్కూల్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లే స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్లే స్కూల్ అంటే ఇటుకలు, సున్నాలతో కూడిన భవనం మాత్రమే కాదని ఇది పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే స్థలమని తెలిపారు. ప్లే స్కూల్ అనేది ఉత్సుకత, దయను పెంపొందించే ఆట ద్వారా నేర్చుకోవడంలో ఆనందాన్ని నేర్పే ప్రదేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతరావు, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, బైండ్ల గోపాల్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, స్థానిక నాయకులు, ప్లే స్కూల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని తుర్క చెరువు, పాపయ్య కుంట, పత్తికుంట, మేడికుంట, పెద్ద చెరువు,నిజాంపేట్ - హైదర్నగర్ మధ్యలో విస్తరించి ఉన్న అతిపెద్ద అంబీర్ చెరువులో మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని, గుర్రపు డెక్క తొలగించాలని, ఎస్టీపీ ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెరువుల సమగ్ర అభివృద్ధి కోసం తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ప్రగతి నగర్ అంబీర్ చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద ఆకుల సతీష్ బృందం నిజాంపేట్ సర్కిల్ పౌరులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, 2016కు ముందు ప్రగతి నగర్ పాలకులు ఇంటికి రూ.500 వసూలు చేసినప్పటికీ చెరువుల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలో ఉన్నప్పటికీ, 2016లో అంబీర్ చెరువు వద్దకు వచ్చి అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మూడు సార్లు గెలిచినా చెరువుల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అంబీర్ చెరువు అభివృద్ధికి రూ.150 కోట్లు, అలాగే నిజాంపేట్ తుర్కచెరువు, పాపయ్య కుంట, బాచుపల్లి పత్తికుంట, మేడికుంట, పెద్ద చెరువు అభివృద్ధికి మరో రూ.150 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.
లేకపోతే ఎన్నికల సమయంలో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉండదని హెచ్చరించారు. చెరువుల అభివృద్ధి చేయకుండా గుర్రపు డెక్క, మురికి నీరు, దోమల సమస్యలకు కారణమైన బీఆర్ఎస్ పార్టీకి ఇప్పటికే ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ప్రజలు గమనించాలని కోరారు. చెరువుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రతి నెలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ప్రసాద్, అరుణ్, మురళి, ఈశ్వర్ రెడ్డి, మాధవ రావు, చందు, హనుమయ్య, అంకం సతీష్, ఎల్ల స్వామి, కృష్ణ, శ్రీధర్, పాండు, రంగనాయకులు, శ్రీనివాస్, ప్రవీణ్, కళ్యాణ్, వెంకటేష్, రాజశేఖర్, అరుణ్. తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఘనంగా వివాహ మహోత్సవం

**సంగారెడ్డి, మార్చి 15 (వుదయం):** సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో గొల్లపల్లి సిద్దేశ్వర్ కుమారుడు మరియు అత్తెల్లి నాగప్ప కుమార్తె వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వీరశైవ సమాజ సభ్యులు హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించారు.
ఈ సందర్భంగా వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు సమాజం తరఫున వధూవరులకు వివాహ ఆశీర్వాద పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సమాజ పెద్దలు, నాయకులు, సభ్యులు పాల్గొని నూతన దంపతులకు తమ ఆశీస్సులు తెలియజేశారు.



## మట్టి రోడ్డుతో ఊరట

**కౌన్సిలర్ దూత మల్లేష్ స్వంత నిధులతో అభివృద్ధి పనులు**



**చేవెళ్ల, మార్చి 15 (వుదయం):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ దూత మల్లేష్ మరోసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, తన సొంత నిధుల నుంచి సుమారు రూ.4 లక్షలు ఖర్చు చేసి మొండివాగు నుండి ఊరెళ్లకు వెళ్లే మార్గంలో మట్టి రోడ్డును వేయించారు.ఆదివారం ప్రత్యేకంగా యంత్రాలతో మట్టిని పోయించి రోడ్డును చదును చేయించడంతో, గతంలో గుంతలు మరియు బురద కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అయ్యాయి.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ...ఎన్నాళ్లుగానో సమస్యగా ఉన్న ఈ మార్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించిన కౌన్సిలర్ దూత మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండీ రఫీక్, నహీం, ఖదీర్ ఆఫ్జల్ దూత శ్రీశైలం, దాదే సాబ్ జంగీర్, నవాజ్, తజముల్ శేఖర్, ఎజాస్, ఖలీల్ యూసుఫ్ అలీ, నసీం పాషా తదితరులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ కార్యసిద్ధి క్షేత్రంలో విశేష పూజలు

**రామచంద్రాపురం, మార్చి 15 (వుదయం) :** పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ ఎల్.ఐ.జి బస్‌స్టాప్ ప్రాంగణంలోని శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ, శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారి దివ్య సన్నిధిలో జరిగిన విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న వారు ఆలయ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని కోరుకున్నారు. రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి భావంతో సేవలు నిర్వహించారు.



## ప్రణీత్ అంటిలియాలో కూల్చివేతలు అన్యాయం

**సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ**




**కుత్బుల్లాపూర్, మార్చి 15 (వుదయం ప్రతినిధి ):** కోర్ట్ లో స్టే ఉన్నప్పటికి గ్రీన్ బెల్ట్ లో ఉన్న ప్రాంతాల్లో అధికారులు ముందస్తు అనుమతి లేకుండా చర్యలు తీసుకునే అధికారం ఏ అధికారికి లేదని అలాంటిది నేడు హైడ్రా కూల్చివేయ్యడం చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడమే సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ అన్నారు. బాచుపల్లి లోని ప్రణీత్ అంటిలియాను సందర్శించి హైడ్రా చర్యలను తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హైడ్రా ఏర్పాటును సిపిఐ గా స్వాగతించమని చెరువులను,ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి హైడ్రా ను ఏర్పాటు చేస్తే దానికి రంగనాథ్ అధికారిగా ఉంటే సంతోషించమని కానీ నేటి చర్య వల్ల వారికీ మద్దత్తు కోసం పునరాలోచించాల్సిన అవసరం ఉందని గతంలో కూడా కొన్ని అబండాలు వస్తే నమ్మలేదని కానీ నేడు నమ్మాల్సి వస్తుందని ఇప్పటికైన హైడ్రా చర్యలు తీసుకునేముందు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. హైడ్రా చర్యల వెనుక రాజకీయ ఒత్తిడిలు,రియల్ ఎస్టేట్ ప్రభావం కూడా ఉన్నటు స్పష్టంగా కనిపిస్తుందని కాలనీ వాసులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికీ ఎలాంటి నష్టం రాకుండా హైడ్రా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. కోర్ట్ లో సమస్యను త్వరిగతంగా పరిష్కరించుకోవాలని సమస్య పరిష్కారం కోసం సిపిఐ గా తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, కాలనీ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, కార్యదర్శి వెంకట్ రమణ, సిపిఐ బాచుపల్లి సహాయ కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి సదానంద్, నాయకులు కృష్ణ, నర్సింహా రెడ్డి, సహదేవ రెడ్డి, శ్రీనివాస్ చారి, భీమేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై పిడిఎస్‌యు ఆగ్రహం

**ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**చేవెళ్ల, మార్చి15(వుదాయం)** శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యా సంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చిన మండల విద్యాధికారి (ఎంఈఓ)పై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ డిమాండ్ చేశారు.ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా శ్రీ చైతన్య టెక్నో పాఠశాల, మాస్టర్ మైండ్ స్కూల్, రావుస్ స్కూల్, ఎస్ఎస్ ఎక్సలెంట్ స్కూల్ వంటి పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ లేకపోవడం, సరైన వెంటిలేషన్ లేకపోవడం, పర్మిట్ లేని బస్సులు నడపడం వంటి తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలిపారు.

**10వ తరగతి పర్మిషన్ లేకుండానే అడ్మిషన్లు**

ప్రత్యేకంగా శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి అనుమతి లేకుండానే అడ్మిషన్లు తీసుకొని క్లాసులు నిర్వహించడం జరుగుతోందని రాజేష్ పేర్కొన్నారు. పరీక్షలు మాత్రం చేవెళ్ల మండల కేంద్రాల్లో రాయించడంతో శంకర్‌పల్లి మండల పరిధిలోని గ్రామాల నుంచి విద్యార్థులు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

**హై టెన్షన్ వైర్ల కింద పాఠశాల**

శ్రీ చైతన్య పాఠశాల హై టెన్షన్ విద్యుత్ వైర్ల కింద ఉండటం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో రేడియేషన్ ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థుల ఆరోగ్యానికి, భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

ఇంత పెద్ద అక్రమాలు జరుగుతున్నా శంకర్‌పల్లి ఎంఈఓ మరియు రంగారెడ్డి జిల్లా విద్యాధికారి గమనించకపోవడం వారి విద్య పర్యవేక్షణలో ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని రాజేష్ విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల వల్ల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల కంటే పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలల్లో చేరి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**చర్యలు లేకపోతే అసెంబ్లీ ముట్టడి**

ఈ ఘటనపై ఎంఈఓపై ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా నిలిపివేయాలని పిడిఎస్‌యూ డిమాండ్ చేసింది.అలాగే చర్యలు తీసుకోకపోతే పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని రాజేష్ హెచ్చరించారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

# రైతుల కళ్లలో ఆనందం!

- అప్పుల పాలు కావద్దు ప్రభుత్వ వైద్య సేవలు వాడుకోండి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపు





**జనగామ/ రఘునాథపల్లి, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని మంగలి బండ తండా రైతుల దశాబ్దాల కల నెరవేరింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో బొమ్మకూరు రిజర్వాయర్ నుండి గోదావరి జలాలు ఆదివారం తండాకు చేరుకున్నాయి.

ఈ సందర్భంగా కాల్వ ద్వారా వచ్చిన జలాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులతో కలిసి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుమారు రూ. 20 లక్షలతో కాల్వ పూడికతీత, మరమ్మత్తులు పూర్తి చేసి నీటిని తీసుకువచ్చామని తెలిపారు. "యాసంగి పంట పూర్తయ్యే వరకు సాగునీరు అందించే బాధ్యత నాది. వచ్చే నెల రోజుల పాటు నీరు నిరంతరాయంగా వస్తుంది" అని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే కాల్వ పనుల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధి పథంలో తండాలు:**
తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రఘునాథపల్లి మండలంలోని తండాలకు రూ. 30 కోట్లతో బీటీ రోడ్లు నిర్మించామని ఎమ్మెల్యే తెలిపారు. మంగలి బండ తండాలో కొత్త మిషన్ భగీరథ ట్యాంక్, గిరిజన కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, 20 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ నెల 22 నుండి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. అంతకుముందు, తండాలో లబ్ధిదారుడు మూడు రవీందర్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## 14 ఏళ్ల బాలికలకు
# హెచ్‌పీవీ టీకా తప్పనిసరి

- క్యాన్సర్ రహిత సమాజం కోసం బాలికలకు 'హెచ్‌పీవీ' రక్షణ!
- డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య



**హనుమకొండ, మార్చి 15 (వుదయం జిల్లా ప్రతినిధి) :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్లు నిండిన ప్రతి బాలికకు తప్పనిసరిగా హెచ్‌పీవీ (HPV) టీకా ఇప్పించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. భారతీయ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత అత్యధికంగా గర్భాశయ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని ఆయన అన్నారు. 2025లో దేశవ్యాప్తంగా సుమారు 78,499 కొత్త కేసులు, 42,392 మరణాలు సంభవించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**హెచ్‌పీవీ ఉచిత టీకా**
ప్రైవేటులో రూ. 4,000 వరకు ఖరీదు చేసే ఈ వ్యాక్సిన్ ను ప్రభుత్వం ప్రస్తుతం ఉచితంగా అందిస్తోంది.

14వ పుట్టినరోజు పూర్తి చేసుకుని, 15వ పుట్టినరోజు జరుపుకోని బాలికలు ఈ టీకాకు అర్హులు అవుతారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (HPV) వల్ల వచ్చే ఈ క్యాన్సర్‌ను నివారించడంలో ఈ టీకా 93% నుండి 100% వరకు సమర్థవంతంగా పనిచేస్తుందని అధ్యయనాలు వెల్లడించాయి.

**టీకా పై అపోహలు వద్దు**
ఈ టీకా వల్ల ఎలాంటి తీవ్రమైన దుష్ప్రభావాలు ఉండవు. ఇది సంతానోత్పత్తిపై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపదు, పైగా ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ప్రస్తుతం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, పరకాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (CHC) లలో పనిదినాల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి లేదా selfregistration.mohfw.gov.in (UWin పోర్టల్) ద్వారా ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. టీకా అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. తల్లిదండ్రులు స్వయంగా ఉండి తమ పిల్లలకు ఈ రక్షణ కవచాన్ని ఇప్పించాలని కోరారు. ఈ టీకా విజయవంతానికి విద్యాశాఖ, ఐసిడిఎస్, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య కోరారు.



## అధికారులు పక్కాగా
# జనాభా సర్వే నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మహబూబాబాద్, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఆదివారం రోజున జనాభా లెక్కలు 2027, శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ హాజరయ్యారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధముగా నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణనచేయాలని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) మే 11 నుండి జూన్ 9 వరకు, రెండవ దశ జనాభా గణన ఫిబ్రవరి 2027వ సంవత్సరంలో జరుగుతుందన్నారు,

మార్చి 1,2027 వ తేదీని రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళికలు రూపొందించడానికి, జనాభా గణాంకాలు కీలకంగా ఉంటాయన్నారు, ఈ గణన దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానం ద్వారా మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ల ను ఉపయోగించి ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్ ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వల్లూరి శ్రీనివాసరావు, ముఖ్య ప్రణాళిక అధికారులు అశోక్, రామ్ దన్, జనాభా లెక్కల అధికారులు ఎఆర్.యువేందర్ బాబు, భూక్యా రవి నాయక్, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## 5 లక్షల ఎల్ఓసి చెక్కును
# అందజేసిన ఎమ్మెల్యే

**వరంగల్, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** నిరుపేదల వైద్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా ఉంటూ, వారికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం తరపున భరోసా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**ఘటన వివరాలు:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్, ఏనుమాముల సాయి గణేష్ కాలనీకి చెందిన కడమంచి దీక్షిత గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం కోరుతూ బాధితులు ఎమ్మెల్యేను ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 5,00,000/ (ఐదు లక్షల రూపాయలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించారు. ఆదివారం రోజున హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఈ ఎల్ఓసి కాపీని ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ నిధులతో హైదరాబాద్‌లోని నిమ్స్ (NIMS) ప్రభుత్వ ఆసుపత్రిలో దీక్షితకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ "ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ అప్పుల పాలు కావద్దు.

ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో ఎల్ఓసిల ద్వారా ఉచితంగా అత్యుత్తమ వైద్యం లభిస్తుంది. నియోజకవర్గ ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలి. తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం చేసేందుకు నిరంతరం కృషి చేస్తాను." ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించి ఆదుకున్న ఎమ్మెల్యేకు దీక్షిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి
# గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పూర్తి

- లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి
- ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు
- కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, కొణిజెర్ల, మార్చి 15 (వుదయం ప్రతినిధి)** ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ* గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్నిరకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 2027 జనాభా గణన దేశాభివృద్ధికి కీలకం
# జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



- మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం
- క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేయాలి

రెండు దశల్లో జనాభా గణన

**యాదాద్రి భువనగిరి ,మార్చి 15 (వుదయం ప్రతినిధి):** జిల్లాలో జనాభా గణన-2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి ఆదివారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణనచేయాలన్నారు.

జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. జనన గణన 1872 లో మొదటి పాపులేషన్ సెన్సస్ చేయడం జరిగిందని అప్పుడు జరిగిన సెన్సెస్ గురించి ఆన్లైన్ వెబ్ లోకి వెళ్లి చూసి అవగాహన చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నిబంధనలను ఎలా పాటిస్తారో సెన్సెస్ 2027 కూడా అదే నిబద్ధతో నిబంధనల ప్రకారం అధికారులు పని చేయాలన్నారు. సెన్సెస్ ఆపరేషన్ రెండు విడతలుగా ఉంటుందని దాంట్లో ముఖ్యపాత్ర చార్జ్ అధికారులదేనని అన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో ని ర్వ హిం చ ను న్నా ర ని , మొ బై ల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా సెన్సస్ డిజిటల్ గా మారిపోయిందని క్రియేషన్స్ చేసుకోవడం చాలా సులభకరంగా ఉంటుందని, ఎవరి మొబైల్ ఫోన్లో వారే సొంతంగా అప్లికేషన్లు డౌన్లోడ్ చేసుకొని సర్వే చేయవచ్చని అన్నారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు. మూడు రోజులలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ ఆర్డీవోలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,

జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి మరియు జిల్లా సెన్సెస్ అధికారి వెంకటరమణ , మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- ఐక్య ఉద్యమాలను బలోపేతం చేద్దాం ఎస్ వీరయ్య




**నల్గొండ , మార్చి 16 (వుదయం ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఎఫ్సిఐ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలలో ముగింపు ఉపన్యాసం చేశారు ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల వలన కార్మిక వర్గానికి అందుతున్న కొద్దిపాటి ప్రయోజనాలను కూడా దూరం చేయడానికి కార్పొరేట్లకు ప్రయోజనాలు కలిగించేందుకు ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరున సమస్యలను తీసుకొని రావడం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు.

లేబర్ కోడ్ రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పున రుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక వర్గం గత ఐదు సంవత్సరాలుగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిందని అన్నారు కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అన్నికార్మిక సంఘాలు నిర్వహించగా 30 కోట్ల మంది కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను మా రాష్ట్రాలలో అమలు చేయమని కేరళ పశ్చిమ బెంగాల్ తమిళనాడు రాష్ట్రాలలో అసెంబ్లీ లో తీర్మానాలు చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కూడా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 ఇండస్ట్రియల్ డిస్ప్లే యాక్ట్ 1947 ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యాక్ట్ కలిపి సంఘం పెట్టుకునే హక్కు మీద దాడి చేస్తున్నారని 1926లో బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక హక్కులను వంద సంవత్సరాల తర్వాత మోడీ ప్రభుత్వం హరించి వేయడం అన్యాయమని రేడియన్ గుర్తింపు యజమానులు ప్రభుత్వాల దయాదాక్షిన్యాల కు వదిలేయడం సిగ్గుచేటు అని అన్నారు 300 మంది లోపు కార్మికుల ఉన్న పరిశ్రమల లే ఆఫ్ లాకౌట్ లకు ప్రభుత్వ అనుమతి అవసరం లేకుండా చేయడం ఐరన్ ఫైర్ సిస్టం ప్రకారం ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ సిస్టం తీసుకురావడం ఉద్యోగ భద్రతకు స్వస్తి పలకడమేనని అన్నారు. ఈ మహాసభలో కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తదితర 26 తీర్మానాలను మహాసభ ఆమోదించడం జరిగింది అనంతరం జిల్లా నూతన కమిటీని 55 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ww ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి వంగురి రాములు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ ఎండి సలీం డబ్బికార్ మల్లేష్, దండంపల్లి సత్తయ్య అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు నూతన కమిటీ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి సలీం, కోశాధికారి బి ప్రమీల, ఉపాధ్యక్షులు డబ్బికారు మల్లేష్, చినపాక లక్ష్మీనారాయణ, అవుత సైదులు, దండంపల్లి సత్తయ్య, లకపాక రాజు, మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయన్న, సహాయ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, పెంజెర్ల సైదులు, అవుట రవీందర్ వల్లపు దాసు భూలక్ష్మి, డి రవి నాయక్, ఎస్.కె బషీర్ మరో 38 మంది కార్యవర్గ స భ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# రబీకి సిద్ధం



**– కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, మార్చి 16 (వుదయం ప్రతినిధి) :** రాబోయే రబీ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు: జిల్లాలో ఈ సీజన్‌లో సుమారు 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇందుకోసం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఏప్రిల్ నుండి ప్రారంభం: ఏప్రిల్ రెండో వారంలో కొనుగోళ్లు మొదలయ్యే అవకాశం ఉన్నందున.. టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు, కాంటాలు వంటి సామగ్రిని సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు. రైస్ మిల్లర్ల నుండి తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ పత్రాలను సేకరించాలని, పాత సీఎంఆర్ (CMR) కోటాను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) బియ్యం దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పౌర సరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేషనల్ ప్రతిభ నోబెల్ అవార్డు అందుకున్న తమలపాకుల సైదులు

**కోదాడ మార్చి 15(వుదయం)** వల్లూరి ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వ్యక్తులను గుర్తించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు నేషనల్ ప్రతిభ నోబెల్ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వల్లూరి శ్రీనివాస్, ప్రముఖ జ్యోతిష్యులు దైవజ్ఞ శర్మ, చందు ఆంజనేయులు తదితరుల చేతుల మీదుగా ఆయనకు అవార్డు ప్రదానం చేశారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చ్ 15(వుదయం ప్రతినిధి):** సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న శ్రీను బాబు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మార్చి 15(వుదయం జిల్లా ప్రతినిధి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు శుభకార్య వేడుకలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు ఆదివారం జిల్లాలో పర్యటించిన అయన భూపాలపల్లి పట్టణంలో కాటారం మండలం శంకరంపల్లి గ్రామ సర్పంచ్ అజ్మీరా కిషన్ నాయక్ కుమారుడు ,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ నాయక్ వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు కాటారం మండలం బస్వపూర్ లో గుంటి లలిత లక్ష్మణ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

అదేక్రమంలో మహారాష్ట్ర లోని సిరోంచ గ్రామంలో కాటారం మండలం చిదినపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగడి వెంకన్న కుమారుడి నరేష్ చారి మనీషాల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్ణాకర్,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యుద్ధ ప్రభావంతో మూతబడ్డ టిఫిన్ సెంటర్లు



**సూర్యాపేట మార్చి 15(వుదయం)** యుద్ధ ప్రభావంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో జిల్లాలో పలు టిఫిన్ సెంటర్లు మూతపడిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో హోటల్, టిఫిన్ సెంటర్ నిర్వాహకులు వ్యాపారం నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా టిఫిన్ సెంటర్లు మూసివేసినట్లు వ్యాపారులు తెలిపారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు



## రంజాన్ ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్,కమిషనర్

**ధర్మపురి,మార్చి 15 (వుదయం ప్రతినిధి):**

పవిత్ర రంజాన్ మాసాన్ని పుర స్కరించుకొని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకునేందుకు ఈద్గా ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించా లని ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, కమిషనర్ ఎం. శ్రీనివాస్ రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ధర్మపురి పట్టణంలోని జగిత్యాల రోడ్ హెలిప్యాడ్ సమీపంలో ఉన్న ఈద్గా స్థలాన్ని, నర్సయ్యపల్లె రోడ్ వద్ద ఉన్న మసీదు (ఈద్గా) ప్రాంతాలను వారు పరిశీలించా రు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పండుగ రోజున నమాజ్ నిర్వహిం చుకునేందుకు వచ్చే ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రధానంగా ఈద్గా పరిసరా ల్లో పిచ్చి మొక్కల ను తొలగించి, పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని శానిటరీ విభాగం సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రార్థనల సమయంలో తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి కనీస వసతులు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకు నేలా మున్సి పల్ యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మని తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్యాల.గంగాధర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



## కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న నూనె కుమార్ దంపతులు

**కొండపాక, వుదయం ప్రతినిధి మార్చి 15:**

బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రోజుఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆరెస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావునుకలిసిఆశీర్వాదాంతీసుకున్నారు.ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ మావివాహవార్షికోత్సవం సందర్భంగాకుటుంభ సామెతంగావెళ్లి కేసీఆర్ సర్ ను కలవడం, అయన మా దంపతులను పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ మమ్మల్ని ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉందన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సన్మానం

**పెద్దపల్లి మార్చి 15 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పెర్కరిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ప్రజారోగ్య పరిరక్షణలో వారి కృషి అభినందనీయమని అన్నారు. గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేందర్ రావు ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు మెట్టు రాజేందర్, పెర్క రాజేందర్, కలవేన సతీష్, సురంపల్లి అజయ్, తాటిపాముల స్వరూప నర్సయ్య , కనుకుంట్ల లక్ష్మీ మల్లయ్య, కారోబార్ శ్రీనివాస్ సిబ్బంది ఇజ్రాయిల్ , కనకయ్య, రాజయ్య, కొమురయ్య, స్వరూప తదితరులు ఉన్నారు.

# "ఆపరేషన్ క్రాక్‌డౌన్"




**కరీంనగర్‌లో భారీ సైబర్ క్రైమ్ ముఠా గుట్టురట్టు**
**12 మంది నిందితుల అరెస్ట్**




**కరీంనగర్, మార్చి15 వుదయం ప్రతినిధి :**

జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ క్రాక్‌డౌన్"లో భాగంగా ఒక భారీ వ్యవస్థీకృత నేర ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సైబర్ మోసాలకు కీలకమైన "మ్యూల్ బ్యాంక్ ఖాతాలను"సృష్టించి సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారి తో సహా 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఇందుకు సంబంధించి కరీంనగర్ 2 టౌన్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తులో భాగంగా ఈ ముఠా ఆగడాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు అమాయక వ్యక్తుల పేరుతో లేదా స్వయంగా వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలను తెరిచేవారు. ఆ ఖాతాలకు సంబంధించిన పాస్‌బుక్స్, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను పైస్థాయి సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారు. ఈ ఖాతాల ద్వారా సైబర్ మోసాలకు గురైన బాధితుల డబ్బును చేతులు మార్చడం, ఉపసంహరించుకోవడం చేసేవారని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.సుదీర్ఘ దర్యాప్తు అనంతరం పోలీసులు ప్రధాన నిర్వాహకుడు రాజేశ్వర్ రెడ్డి తో పాటు కరీంనగర్‌కు చెందిన మరో 11 మంది సహచరులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో కరీంనగర్ పట్టణం భగత్‌నగర్ కు చెందిన ముదుగుంటి రాజేశ్వర్ రెడ్డి (22) తండ్రి: శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ నగర్ చెందిన నందగిరి సాయి వర్ధన్ (22) తండ్రి: ఈశ్వరా చారి, ధోబీవాడకు చెందిన కాలిదాస్ కౌశిక్ (23) తండ్రి: కన్నయ్య, కట్టరాంపూర్ కు చెందిన ములంకుల రాజ్‌కుమార్ (23) తండ్రి: కంకయ్య, శంకరపట్నం మండలం కన్నాపూర్ కు చెందిన బండి సాయి కృష్ణ (26) తండ్రి: సదయ్య, కరీంనగర్ పట్టణం విద్యానగర్ కు చెందిన అడవెల్లి సాయి కార్తిక్ (23) తండ్రి: కుమార్, సవరన్ స్ట్రీట్ కు చెందిన మీర్ జామీ ఉద్దీన్ (22) తండ్రి: మీర్ జాకీ ఉద్దీన్,మహమ్మద్ జవాద్ ఖాన్ (23), తండ్రి: మహమ్మద్ సాజిద్ ఖాన్,కోతిరాంపూర్ కు చెందిన సర్దార్ దల్జీత్ సింగ్ (23) తండ్రి: సర్దార్ గోవింద్ సింగ్,రామడుగు మండలం లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి కు చెందిన పల్లెర్ల అజయ్ (24) తండ్రి: రాజు, కరీంనగర్ పట్టణం మారుతినగర్ చెందిన నిర్మల్ల శివ (23) తండ్రి: శ్రీనివాస్, చొప్పదండి మండల రుక్మాపూర్ కు చెందిన దిద్దీ సాయి చరణ్ (22) తండ్రి: నాగరాజు లు ఉన్నారు. ఈ ముఠా సభ్యులు కేవలం ఒక్క కేసులోనే కాకుండా, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఇతర కేసులలో ప్రమేయం ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.ఈ నిందితులు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీస్ అధికారులు గుర్తించారు.వీరి వద్ద నుండి కీలక పత్రాలు, బ్యాంక్ కిట్లు మరియు ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టులో హాజరుపరుచినట్లు, వీటిపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని సీపీ తెలిపారు. ఆపరేషన్ క్రాక్‌డౌన్" కరీంనగర్‌లో భారీ సైబర్ క్రైమ్ ముఠా గుట్టురట్టు చేయడంలో సమర్థవంతంగా పనిచేసి ఈ అంత రాష్ట్ర ముఠాను పట్టుకున్న కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, ఎస్సైలు శ్రీనాథ్ , పోచయ్య , సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్ , కానిస్టేబుల్ అనిల్, సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ నుండి వసీం , ఖాజా పాషా , రవి , వెంకటేష్, టూ మరియు త్రి టౌన్ లకు చెందిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి , శ్రీనివాస్ ,శంకర్ , లక్ష్మణ్ , పోలీసు కానిస్టేబుళ్లు సాయి కృష్ణ , అభినవ్ పోలీస్ అధికారులను, సిబ్బందిని, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచనలు చేశారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతాలు ఇవ్వడం, ఇతరుల కోసం అకౌంట్లు తెరవడం లేదా మీ ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులు ఇతరులకు అప్పగించడం చట్టరీత్యా నేరమని, ఇలా చేయడం వల్ల కూడా సైబర్ నేరాలలో భాగస్వాములు అవుతారని, కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని కరీంనగర్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.




## మురళి గారి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవద్దు

- తపస్ పెద్దపల్లిజిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్

**పెద్దపల్లి మార్చి , 15 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్దపల్లి డివిజన్ రౌండ్ టేబుల్ సమావేశం పెద్దపల్లిలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో నేడు తపసు డివిజన్ ఇంచార్జు లింగం శ్రీనివాస్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు ఎలగం కనుకయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్, వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సురేందర్, ఐలయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య, సందీప్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామేశ్వర్ ,రాజెందర్ , సతీష్ రెడ్డి, గణేష్, రమేశ్ తదితరులు ఈ సమావేశం లో పాల్గొని ఈ క్రింది తీర్మాణాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాబోయే అసెంబ్లీ సమావేశాలాల్లో చర్చించి ఆ సమస్యల పరిష్కారంలు చూపేట్టే విధంగా చూడాలని కోరుతూ..

1.ఆకునూరి మురళి గారి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవద్దు అని

2. టీచర్ల జీతాల గురించి మాట్లాడిన కమిటీ మరి పి ఆర్ సి గురించి ఎందుకు మాట్లాడలేదు.

3.డి ఏ ల గురించి మరియు టీచర్లకు రావలసిన హెల్త్ కార్డుల గురించి ఎందుకు సిఫార్సు చేయలేదు.

4. విద్యా కమిటీ నివేదిక తప్పులతడకగా ఉంది.

5. నూతన విద్యా విధానం 2020ని అమలు చేయాలని6. పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని,

7.ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షన్ బెనిఫిట్స్ను వెంటనే చెల్లించాలని,

8.దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సిపిఎస్ ను రద్దు పరచి ఓ పి ఎస్ ను అమలుపరచాలని , అదేవిధంగా 2003 D SC ఉపాధ్యాయులను హైకోర్టు తీర్పుకు లోబడి వెంటనే CPS నుండి OPS కి మార్చాలి

9. 2010 కి ముందు నియామకం కాబడిన ఉపాధ్యాయులందరికి టెట్టు పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని,

10. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లకు బదులుగా ప్రస్తుతం కొనసాగుతున్నటువంటి పాఠశాలల యందు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని11. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఆవాసంలో పిల్లలందరికీ పాఠశాల అందుబాటులో ఉండాలని,

12. పూర్వ ప్రాథమిక తరగతిలకు బోధించడానికి శాశ్వతమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించాలని

13.ఉపాధ్యాయుల పదోన్నతులను ప్రతిభ ఆధారంగా కాకుండా సర్వీస్ ఆధారంగానే కల్పించాలి.

14. జాతీయ నూతన విద్యా విధానం ప్రకారంగా ప్రాథమిక విద్యను మాతృ భాషలోనే బోధించాలి.

15. విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి కనీస సామర్థ్యాలను సాధించుటకు సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ విధానాన్ని మెరుగుపరచాలి.

16. ప్రభుత్వ రంగంలో విద్యను నిర్వీర్యం చేయకుండా నిరుద్యోగులను భయాందోళనలకు గురి చేయకుండా ఉపాధ్యాయ నియామక ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలి.

17. సెకండరీ బోర్డు మరియు ఇంటర్ బోర్డులను విలీనం చేస్తే సాంకేతికపరమైన సమస్యలు ఉత్పన్నమవుతాయి కావున ఈ రెండు బోర్డులను వేరువేరుగా కొనసాగించాలి.

18. ఉపాధ్యాయుల వేతనాలను నిర్ణయించేది కేవలం పే రివిజన్ కమిషన్ మాత్రమే ప్రస్తుత ధరల ప్రకారం డిఏలను నిర్ణయించి ఉద్యోగుల వేతనాలను ఖరారు చేస్తుంది.

19. విద్యారంగ సమస్యలైన తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్లుగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని పాఠశాల విద్యయందు వివిధ రకాల యాజమాన్య పాఠశాలను ఒకే యాజమాన్య గొడుగు కిందికి తీసుకురావాలి. 20. ప్రభుత్వ పాఠశాలలకు మరియు ప్రైవేట్ పాఠశాలలకు ఒకే కరికులం ఉండాలి.

21. బోధన పద్ధతులు కూడా ఒకే విధంగా ఉండాలి.

22. పాఠశాలల యందు అమలవుతున్నటువంటి మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసే బాధ్యతల నుండి ప్రధానోపాధ్యాయుని తప్పించాలి.

23. దీనికి ప్రత్యేకంగా ఎండీఎంను సరఫరా చేయడానికి ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేయాలి.

24. పాఠశాల విద్య యందు ప్రాథమిక విద్య అత్యంత విలువైనటువంటిది ప్రాధాన్యతమైనటువంటిది కావున ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి తద్వారా ఉన్నత విద్య బలోపేతం కావడానికి ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పరిగణనలోకి తీసుకోకుండాప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలి.

25. ప్రతి ఉపాధ్యాయునికి ఆరోగ్య కార్డులు కార్పొరేట్ ఆసుపత్రిలో యందు ఎటువంటి షరతులు లేకుండా పూర్తి ఖర్చులు ప్రభుత్వమే భరించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలి.

26.ఉపాధ్యాయుల నుండి ఎటువంటి మూల వేతనంలో పర్సంటేజీలు కట్ చేయరాదు.

27.ప్రస్తుత ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగ పెండింగ్ డి ఏ లను పెండింగ్ బిల్లుల్ని పెన్షనర్ల ప్రయోజనాలను వెంటనే మంజూరు చేయాలి.

28. అదేవిధంగా పిఆర్సి నివేదికను తెప్పించుకొని ఆమోదించి ఆకర్షణీయమైన 50 శాతం ఫిట్ మెంట్ ప్రకటించి ఉపాధ్యాయ స్నేహపూర్వక శ్రేయస్సు కోరే ప్రభుత్వంగా నిరూపించుకోవాలి అని పెద్దపల్లి జిల్లా తపస్ శాఖ రౌండ్ టేబుల్ సమావేశం నందు ప్రభుత్వాన్ని కోరడమైనది.ఈ సమావేశంలో తపసు పెద్దపల్లి డివిజన్ పరిధిలోని పెద్దపల్లి ,ఓదెల,కమాన్ పూర్ మండలాల పూర్తి స్థాయి కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ మార్చి 14 (వుదయం ప్రతినిధి ):**




జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చార్జ్ అధికారులు, అదనపు చార్జి అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు నిర్వహిస్తున్న 3 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు.ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, చార్జింగ్ అధికారులు నిర్వహిస్తారని, చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యాచరణ ప్రకారం జాబితా రూపొందించాలని తెలిపారు.15, 16, 17 రోజులలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి గురువయ్య, జిల్లా సెన్సెస్ అధికారులు వినయ్, గంగయ్య, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మాస్టర్ ట్రైనర్ ఊసన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్

**కోరుట్ల మార్చి 15 (వుదయం ప్రతినిధి) :**

కథలాపూర్ మండలం కోటిపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఆదివారం నిర్వహించారు ఇట్టి జాతర మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ భవన్ నిర్మాణానికి భూమి పూజ

**వేములవాడ ,మార్చి 15 (వుదయం ప్రతినిధి):**



వేములవాడ పట్టణ అభివృద్ధిలో కుల మతాలకు అతీతంగా సేవలు అందిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ అయ్యోరు పల్లి సమీపంలో ఆదివారం శివాజీ భవన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో రాజన్న భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శివాజీ భవన్ ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం అని అన్నారు. భవనానికి మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. సుమారు 54 కులాలను గుర్తించి ప్రతి కుల సంఘ భవనానికి 5 లక్షల వరకు వెచ్చించి కులాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. కులమతాలకు అతీతంగా పట్టణం లో అభివృద్ధి జరగాలన్నదే మా లక్ష్యమని తెలిపారు. ఆరే క్షత్రియ కులస్తులు కమిటీ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా శివాజీ భవన్ ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు..




## గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి మార్చి 15**

మండల పరిధిలోని వెలికట్ట గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు సర్పంచ్ మానస సురేందర్ రావు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు వెలికట్టగ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు అమ్ముల సత్తయ్య, జంగిటి యాదగిరి, దొమ్మాట మనెవ్వ, ఇస్తారవ్వలకు శాలువాలుకప్పిసన్మానించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అనారోగ్యసమస్యలురాకుండా,నిత్యంప్రజారోగ్యపరిరక్షణలోసేవలందిస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు చాలా గొప్పవి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు,పాలకవర్గసభ్యులుపాల్గొన్నారు.



## డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపారానికి వినియోగిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, మార్చి 14 ( వుదయం ప్రతినిధి ) :**

గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, కాగజ్ నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ లతో కలిసి హాజరయ్యారు.



## ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణలో మార్పులు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి, మార్చి 15 (వుదయం):-**

జనాభా గణన 2027 సందర్భంగా అధికారులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ విధానంలో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రజావాణికి సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్ లోని 25 నెంబర్ గదిలో స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## తెలుగు నూతన సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ మార్చి 15 (వుదయం ప్రతినిధి)**

తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్ ను ఆదివారం కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. సనాతన ధర్మములో ఈ క్యాలెండర్ కు మహోన్నతమైన ఉందని, ఆంగ్ల సంవత్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవహారాలు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్ ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖు లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే ప్రభాకర్ , ఫుల్ టైమర్ శంకర్ , నరసయ్య , లక్ష్మీరాజ్యంతదితరులు పాల్గొన్నారు.

## దుర్భాషలాడుతూ దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయండి

**జన్నారం,మార్చ్15 (వుదయం విలేకరి):**




కులం పేరుతో దూషించడమే కాకుండా తనపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన నస్పూరి మోసి పోలీసులను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడారు.గత నెల ఫిబ్రవరి 16న రాత్రి రేండ్లగూడ గ్రామానికి చెందిన అల్లం రవి,ఆయన సోదరునితో కలిసి తన ఇంటికి వచ్చి దాడి తనపై దాడి చేశారని,నానా బూతులు తిట్టారని మరుసటి రోజు జన్నారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని, అల్లం రవిపై కేసు నమోదు చేసినప్పటికి నెల రోజులు గడిచిన అరెస్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వల్ల తన కుటుంబానికి ప్రాణ భయం ఉందని ఇప్పటికైన పోలీసులు తన పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని కోరారు.ఈ సమావేశంలో మోసి భార్య,పిల్లలు కూతురు కుమారుడు,తల్లి పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



- సర్పంచ్ సుష్మా భూమేష్

**జన్నారం,మార్చ్15 (వుదయం విలేకరి):**

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజులు కార్యక్రమం లో భాగంగా ఆదివారం రోజున పొనకల్ గ్రామపంచాయతీ నందు పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్లూకోస్ డి వాటర్ బాటిల్లు, టోపీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది ఎంతో శ్రమిస్తారని, ఉదయాన్నే లేచి రోడ్లు ఊడవడం,చెత్త సేకరించడం,వ్యాధులు ప్రబలకుండా క్లోరినేషన్ చేయడం వారి పనితనానికి నిదర్శనమని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాహుల్ గుప్తా, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు సభ్యులు,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

# జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

## జనగణన విధులను పక్కాగా నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ మార్చి 15 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో జన గణన విధులను అధికారులు పక్కాగా నిర్వహించాలని, అప్పుడే జిల్లాలోని ఆయా వర్గాల ప్రజలకు భవిష్యత్తులో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చి కార్యాచరణను అమలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని, 100% జనగణన చేయాలని అధికారులను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. జన గణనన 2027 పురస్కరించుకుని జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో భాగస్వాములు అయ్యే తహసీల్దార్లు, మండల విద్యాధికారులు, మండల స్థాయి సెన్సెస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిటిలు, అన్ని శాఖల జిల్లా అధికారులకు ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 2027 జనగణనపై జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో అధికారులకు మొదటి విడత జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. నేటి ఆదివారం నుంచి ఈ నెల 17 వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుండగా, హైదరాబాద్ నుంచి వచ్చిన మాస్టర్ ట్రైనర్ లు సెన్సెస్ జెయింట్ డైరెక్టర్ బి లాజర్, మాస్టర్ ట్రైనర్ శివరామకృష్ణ, రాజేశ్వర్ టెక్నికల్ సపోర్ట్ టీమ్ మెంబర్స్ జనాభా లెక్కల గణనపై అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనున్నారు. జనాభా గణన కోసం ఎలా సన్నద్ధం కావాలి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారు వివరించారు.

### డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. 2011 లో చివరిసారి జనాభా గణన జరిగిందని గుర్తు చేశారు. వాస్తవానికి 2021 లో ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉండగా, కరోనా తీవ్రత వల్ల నిర్వహించలేదని అన్నారు. ప్రస్తుతం తొలిసారిగా సాంకేతికతను వినియోగిస్తూ, డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరిపేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల కట్టడాలు, కుటుంబ వివరాలను సేకరించడం జరుగుతుందని, రెండో విడతలో వ్యక్తిగత వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారి పూర్తిగా డిజిటల్ విధానం ద్వారా జన గణన జరపాల్సి ఉంటుందన్నారు. జన గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వాస్తవ వివరాలు వెల్లడించాలని సూచించారు.

### నేరుగా సర్వర్ లో నిక్షిప్తం అయ్యేలా

ఏ ఒక్కరి వివరాలు సైతం ఎక్కడ కూడా బయటికి వెల్లడి కావని, నేరుగా సర్వర్ లో నిక్షిప్తం అయ్యేలా సాంకేతికతను వినియోగిస్తున్నారని అన్నారు. ఈసారి సెల్ఫ్ డిక్లరేషన్ ఎంతో ముఖ్యమని, అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. చార్జ్ ఆఫీసర్లు ప్రతిరోజూ జన గణన ప్రక్రియను సమీక్షించాలని, తాము కూడా క్షేత్ర స్థాయి రోజువారీగా పర్యవేక్షణ జరుపుతామని అన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్దేశిత గడువు లోపు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేసేలా సన్నద్ధం చేయాలన్నారు.

ప్రణాళికల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జన గణన ప్రక్రియను నిబద్ధత, అంకితభావంతో నిర్వహించాలని కలెక్టర్ హితవు పలికారు. మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణం, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలపై మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని కలెక్టర్ తెలిపారు. గణన ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అధికారులు మూడు రోజుల శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- పెద్దమడూరులో రూ.21 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



**నాగర్ కర్నూల్ /కొల్లాపూర్, మార్చి 15 (వుదయం ప్రతినిధి)** గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దమడూరు గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో చేపట్టనున్న రూ.21 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తూ గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ.. పూర్తి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.29 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి వుదయం** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ముబారక్‌పూర్–ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ఈ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

ఈ పనుల కోసం మొత్తం రూ.29 లక్షలు మంజూరు చేయగా, ముబారక్‌పూర్–ఏ గ్రామంలో రూ.7 లక్షలు, వెల్టూర్ గ్రామంలో రూ.8 లక్షలు, కొనాపూర్ గ్రామంలో రూ.8 లక్షలు, నాగసన్‌పల్లి గ్రామంలో రూ.6 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కొనాపూర్ గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు ఆశం, ఆదిల్‌లు గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, రాజకీయాలు ఉంటాయని, ఆ తరువాత ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధులు వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉచిత హామీలు, పెద్ద వాగ్దానాలతో ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రస్తుతం ఏ వర్గాల ప్రజలు కూడా సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఏఈ కోటేశ్వరరావు, ముబారక్‌పూర్ సర్పంచ్ నవీన్ కుమార్, కొనాపూర్ సర్పంచ్ అనిల్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్ తోట కిష్టయ్య, నాగసన్‌పల్లి సర్పంచ్ రవికుమార్ పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు దాతల విరాళాలు

**నారాయణపేట టౌన్ మార్చి 15(వుదయం ప్రతినిధి)** నారాయణపేట పట్టణంలోనీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు తొలి అడుగు పడింది. నారాయణపేట పట్టణంలోని స్థానిక పళ్ళ లోని శ్రీ పోల్కమ్మ దేవాలయం వద్ద ఆదివారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.హిందూ సామ్రాజ్య స్థాపకుడు, ధర్మ రక్షకుడు అయిన శివాజీ మహారాజ్ విగ్రహం నారాయణపేటలో కొలువుదీరడం మనందరికీ గర్వకారణం అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించుకొని యువజన సంఘ నాయకులు యు మహేష్, శ్రీపద్ మాట్లాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ నడయాడిన నేలలో శివాజీ విగ్రహంకై ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని నేటి తరానికి శివాజీ చరిత్ర యువతకు అవసరమన్నారు.రానున్న రోజుల్లో శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణంలో భాగంగా నారాయణపేట లో ఉన్నటువంటి ప్రతి వార్డులో కూడా ఒక కమిటీ వేయనున్నట్లు వారు తెలిపారు.కాగా విగ్రహ ప్రతిష్టాపనకు విరాళాలు ఇచ్చిన వారిలో జి కురుమన్న 1లక్ష, జి శేషు యాదవ్ 1లక్ష, శ్రీపాద కులకర్ణి 1లక్ష, సంకలపురం మల్లేష్ 51 వేయి,భీష్మ ఫౌండేషన్ సభ్యులు 2లక్ష చెక్ రూపంలో విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి , రఘురామయ్య గౌడ్, కన్నా శివ, పల్లా రఘు, పావడి మహదేవ్, హోటల్ నవీన్, మణిశంకర్, జుట్టు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**నారాయణపేట మార్చి 15(వుదయం ప్రతినిధి)** నారాయణపేట మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అధికారులను ఆదేశించారు.ఆదివారం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా నారాయణపేట పట్టణంలో 23, 24 వ వార్డు ల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నీటి సమస్యలు, మురుగు కాల్వలు శుభ్రం చేయడం,విద్యుత్ స్తంభాలు వంటి పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయ కుడు చిట్టెం మాధవ రెడ్డి, పుర కమీషనర్ నర్సయ్య, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు నాణ్యతలేని పరికరాలు

## ఎమ్మెల్యే ఆదేశానుసారం స్పందించిన చేనేత అధికారులు



**గద్వాల మార్చి 15 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా ఎలక్ట్రానిక్ జాకార్డ్స్ గద్వాల పట్టణ కేంద్రానికి చెందిన పదిమంది చేనేత కార్మికులకు ఒక సంవత్సరం క్రితం ఇవ్వడం జరిగింది ఇట్టి ఎలక్ట్రానిక్ జాకర్డ్స్ ఒక కంపెనీ ద్వారా చేనేత కార్మికులకు ఇవ్వడం జరిగింది అట్టి కంపెనీ వారు ఎలక్ట్రానిక్ జాకార్డులో నాణ్యతలేని పరికరాలు ఇవ్వకపోవడం వల్ల చేనేత కార్మికులకు నష్టం వాటిల్లింది ఇట్టి విషయం తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ రామలింగేశ్వర కాంళ్లేకి తెలియజేయడం వల్ల ఆయన స్థానిక శాసనసభ్యులు బండ కృష్ణమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం వల్ల ఎమ్మెల్యే పై అధికారులతో మాట్లాడి తక్షణమే చేనేత కార్మికుల సమస్య పరిష్కరించాలని ఆదేశించడంతో కలెక్టర్ స్పందించి చేనేత అధికారులను వారి వారి ఇళ్లకు వెళ్లి చేనేత కార్మికుల సమస్య పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. అధికారులు వచ్చి ప్రతి చేనేత కార్మికుని ఇంటికి తిరిగి మీ సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో కౌన్సిలర్ రామలింగేశ్వర కాంళ్లే గతంలో జరిగిన పొరపాటును సరిచేసి చేనేత కార్మికునికి జాకాడు కట్టడం పరికరాల మార్పిడికి ఎలాంటి ఖర్చు చేనేత కార్మికుని దగ్గర తీసుకోకుండా తప్పిదం మీ వల్ల జరిగింది కాబట్టి ఆ ఖర్చులను కూడా మీరే భరాయించాలని డిమాండ్ చేయడంతో అధికారులు స్పందించి ఏ ఒక్క రూపాయి కూడా చేనేత కార్మికులు నుండి ఆశించకుండా మేము మా పొరపాటును సరి చేసుకుంటూ చేనేత కార్మికునికి న్యాయం జరిగే విధంగా చూస్తామని తక్షణమే పని ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వీవర్ సర్వీస్ సెంటర్ నాంపల్లి నుండి వచ్చిన అధికారులు పొగిలేంతి ఏడి సంతోష్ ప్రవీణ్ బాలాజీ గద్వాల డివో సుధారాణి చేనేత కార్మిక సంఘం నాయకులు అక్కల శాంతారాం చేనేత కార్మికులు సురేందర్ శ్రీహరి వెంకటేష్ శీను మల్లికార్జున్ స్వామి శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళల అభివృద్ధి గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం

## మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మార్చి 15 (వుదయం)** సంగారెడ్డి జిల్లా మానూర్ మండల పరిధిలోని మయికోడ్ గ్రామ సర్పంచ్ కర్ణం కృష్ణ రాణాపూర్ సర్పంచ్ వెంబడి సంగారెడ్డి ఆధ్వర్యంలో మహిళ సమైక్య భవనాలకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళ సమైక్య భవనాలకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాసుతూ.. మహిళల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, కోటి మంది మహిళలు కోటేశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకెళ్తుందని తెలిపారు.గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం అని మహిళా సమైక్య భవనాలు లేని గ్రామాల్ని గుర్తించి నిర్మించాలని లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. మహిళల భవనాలు త్వరలో పూర్తి కావాలని భూమి పూజ కార్యక్రమం పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గ్రామాలలో మహిళా సమైక్య భవనాలకు 10 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆదివారం మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన చేయడం చాలా గర్వపడుతున్నాను అన్నారు. మహిళల సాధికారత స్వయం ఉపాధి సంక్షేమ కార్యక్రమాలకు ఈ భవనం సహకరిస్తుందని స్థానిక మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మయికోడ్ గ్రామ సర్పంచ్, రానాపూర్ సర్పంచ్ వెంబడి సంగారెడ్డి, మయి కోడ్ మాజీ సర్పంచ్ అనిత సుధాకర్, మాజీ సర్పంచ్ బిరదర్ రేవప్ప,కాగ్రెస్ నాయకులు శివాజీ రావు,పండరిపటేల్, సి హెచ్ శంకర్, గంగయ్య స్వామి, శేరి శంకరప్పా,నాగేందర్ రావు,జి కృష్ణ మూర్తి,అనంత్, అంగన్వాడి టీచర్ కాశమ్మ, సీనియర్ పాత్రికేయులు కర్ణం శివశంకర్, కిషన్ రావు పతులు,ఎల్ గోయి సుబ్బన్న,బీజేపీ మండల్ అధ్యక్షులు కర్ణం ఈశ్వరప్ప, యం చంద్రకాంత్, డి. నర్సింలు, ప్రభుత్వ అధికారులు, మరియు మయికోడ్ మరియు రాణాపూర్ గ్రామ ప్రజలు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మానూర్ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### పార్టీ వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాలు

పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ శివారు కన్వెన్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లో భాగంగా కల్హేర్ 40, నారాయణ ఖేడ్ 87, కాంగ్టి 95, మనూర్ 2, నాగలిగిద్ద 1,



సిర్గాపూర్23, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు 228 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేతులకు పార్టీ వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వెనువెంటనే అందేలా చూస్తున్నామని చెప్పారు. పేదింటి ఆడబిడ్డ పెండ్లి వారం కుటుంబం పైన పడకుండా ఉండడానికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రతి ఒక్క పథకం అదేవిధంగా కృషి చేస్తానన్నారు. ఈ అధికారులు అనాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురు పై కేసు నమోదు

ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు

**గద్వాల మార్చి 15 (వుదయం ప్రతినిధి)** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 6 గురు వాహనదారులపై ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు కేసులు నమోదు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుంకులమ్మ మెట్టు దేవస్థాన పరిధిలో సాయంత్రం ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనలపై ప్రయాణించి, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘించినందుకు కేసులు నమోదు చేశారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని, వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ ఎస్సై హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, కాబట్టి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాహనదారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

సర్పంచ్ సిద్ధ గోని రమేష్ గౌడ్

**వెల్దండ మార్చి 15 (వు దయం ప్రతినిధి)** గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ సిద్ధ గొని రమేష్ గౌడ్ పేర్కొన్నారు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీ సిద్ధగోని రమేష్ గౌడ్ పారిశుద్ధ్యకార్మికుల సేవలకు వారికి శానిటేషన్ కిట్స్ తో పాటు టవల్స్ మరియు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్ . కొప్పుల రవి గౌడ్ వాడు నంబర్స్ కలకొండ బుచ్చయ్య . గోరంట్ల రమేష్ . కోర్పూర్ కుమార్. గుడిగంటి మహేష్ .కొప్పుల కొండలు . వల్లపుదాస్ కొండల్. గోరేటి ఆంజనేయులు. బొల్లంపల్లి వెంకటేష్ . కేశ మౌని జంగయ్య . గోరంట్ల కాలమ్మ. సీత వెంకటమ్మ . మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం

## కార్మికుడి కాళ్లు కడిగిన సర్పంచ్

**మక్తల్ మార్చి 15(వుదయం ప్రతినిధి)** గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు అమోఘమ ని వారి సేవకులు వెల కట్టలే నివని ఊట్కూర్ సర్పంచ్ ఎం. రేణుక భరత్ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికుల కాళ్లు కడిగి ఘనం గా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిత్యం గ్రామ పంచాయ తీ సిబ్బంది ఏదో ఒక కాలనీ లో తమ సేవలు చేస్తూ నిరం తరం ప్రజల మధ్య ఉంటూ చేస్తున్న సేవలు ఆదర్శనీ యమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించా లని అన్నారు. ఊట్కూర్ పట్టణంలో 16 వార్డులు ఉన్నాయని సిబ్బంది కొరత ఉన్న ఏ వార్డులో సమస్య ఉన్న తక్షణమే స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసు కుంటున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వ హించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప



సర్పంచ్ రమేష్, పంచా యతీ కార్యదర్శి శ్రీనివాసరా వు, వార్డు సభ్యులు గోవింద మ్మ, సువర్ణ, భరత్, నరేష్, అక్షయ్, మౌనిక, నరేష్, రూప తదితరులు పాల్గొన్నారు.

# మెట్ల దారిన.. మొక్కుల దేవుని చెంతకు!

- శ్రీనివాసగిరిపై భక్తి పారవశ్యం.. భక్తులతో కలిసి నడిచిన మంత్రి పొంగులేటి
- అధికార ఆడంబరాలు పక్కన పెట్టి.. సామాన్యుడిలా కాలినడకన గిరిశిఖరానికి..
- భార్య మాధురితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ
- వైభవంగా శ్రీనివాసుని కల్యాణం.. గోవింద నామస్మరణతో మార్మోగిన పాల్వంచ
- శ్రీనివాసగిరిని ప్రకృతి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం : మంత్రి





**ఖమ్మం వుదయం బ్యూరో మార్చి 15 పాల్వంచ :** ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీనివాసగిరి భక్తుల కోలాహలంతో నిండిపోయింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన తిరుకల్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. కొండపై వేద పండితుల మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుక అత్యంత వైభవంగా సాగింది. ఈ పుణ్యకార్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య మాధురితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సామాన్య భక్తుడిలా..

ఈ వేడుకలో అందరినీ ఆకట్టుకున్న ప్రధానాంశం మంత్రి పొంగులేటి దంపతుల రాక..సామాన్యుడిలా భక్తుల 1,600 మెట్లను కాలినడకన ఎక్కుతూ గిరిశిఖరానికి చేరుకున్నారు. దారి పొడవునా గోవింద నామస్మరణ చేస్తూ, తనను పలకరించిన భక్తులకు చిరునవ్వుతో సమాధానమిస్తూ ముందుకు సాగారు. దేవుని దగ్గర అందరూ సమానమే అని ఆయన చాటిచెప్పారు. ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. స్వామివారికి మంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కల్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. పండితులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## పర్యాటక ప్రాంతంగా శ్రీనివాసగిరి..

దర్శనం తర్వాత మంత్రి మాట్లాడుతూ.. "ప్రకృతి ఒడిలో ఉన్న శ్రీనివాసగిరిని దర్శించుకోవడం నా అదృష్టం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ క్షేత్రాన్ని గొప్ప 'ఎకో టూరిజం' (ప్రకృతి పర్యాటక) కేంద్రంగా తీర్చిదిద్దుతాం. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# భక్తి వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చ్ 15 (వుదయం ప్రతినిధి)** పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసగిరి కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ఇద్దరూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో వైభవంగా నిర్వహించబడింది. తదనంతరం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో మంత్రులు ఇద్దరూ భక్తులతో కలిసి కార్యక్రమాన్ని భక్తి పరవశంతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు ఆశీర్వాదాలను మంత్రివర్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసగిరి గుట్ట ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రకృతి వనంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని అటవీశాఖ సహకారంతో అభివృద్ధి చేసి గొప్ప ఈకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వ సహకారం

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ మార్చి 15(వుదయం)** కోదాడలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన సాగుతో నేల సారం తగ్గుతున్నందున రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వ సహకారం కల్పించేందుకు కృషి చేస్తానని, కోదాడలో మిద్దె తోటల సాగు అభివృద్ధికి కూడా సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించాలి

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**కరీంనగర్ మార్చి 15(వుదయం ప్రతినిధి)** ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలని రాష్ట్ర ఎస్సీ–ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఆదివారం ప్రైవేట్ కార్యక్రమం కోసం కరీంనగర్‌కు విచ్చేసిన ఆయనకు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితరులు బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అమలు చేస్తున్న పథకాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- సంగెం రైతు వేదికలో వ్యవసాయ యంత్రాల పంపిణీ
- జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే



**సంగెం, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, ఆధునిక సాగు పద్ధతులతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన లబ్ధిదారులకు వ్యవసాయ యంత్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించుకోవడానికి యంత్రీకరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న ఈ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు అండగా నిలవడమే ఈ పథకం ఉద్దేశమని ఆయన తెలిపారు. కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. కూలీల కొరత తీరడమే కాకుండా, సకాలంలో పనులు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నారు. గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని పలువురు రైతులకు ట్రాక్టర్లు, ఇతర సాగు పరికరాల పంపిణీ. సబ్సిడీపై పరికరాల అందజేతతో రైతుల్లో హర్షం. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# మహిళ అధ్యక్షురాలిగా స్వర్ణ బాధ్యతల స్వీకరణ

**పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**హనుమకొండ, మార్చి 15 (వుదయం ప్రతినిధి) :** గాంధీ భవన్‌లోని ప్రకాశం హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య ఎర్రబెల్లి స్వర్ణ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. మహిళలు రాజకీయాలు, సామాజిక రంగాల్లో మరింత చురుకుగా పాల్గొనేలా మహిళా కాంగ్రెస్ కీలక వేదికగా నిలుస్తోందన్నారు.

ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతూ మహిళల సమస్యల పరిష్కారానికి బలమైన స్వరం అవుతారని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలను సంఘటితం చేసి పార్టీని మరింత బలపర్చడంలో మహిళా కాంగ్రెస్ ముందుండాలని సూచించారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సునీతా రావ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

- మంత్రి సీతక్క
- హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో 'హమాలీ మహా గర్జన'



**హనుమకొండ, మార్చి 15 (వుదయం జిల్లా ప్రతినిధి):** రక్తాన్ని చెమటగా మార్చి, కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని జీవించే హమాలీ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హామీ ఇచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో తెలంగాణ హమాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'హమాలీ మహా గర్జన'కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ హమాలీల ప్రధాన డిమాండ్లపై స్పష్టమైన హామీలు ఇచ్చారు. హమాలీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ కల్పించే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చిస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో హమాలీ సంఘాలకు భవనాల నిర్మాణానికి భూమి కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పనిచేసే హమాలీలకు కనీసం కూర్చునేందుకు కూడా చోటు లేకపోవడం బాధాకరమని, ఆ సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని కొనియాడారు. హమాలీల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని చెప్తూ, తన వంతు సహాయంగా సీడీఎఫ్ (CDF) నిధుల నుండి 20 లక్షలు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. హనుమకొండలో హమాలీలకు భూమి కేటాయింపులో చొరవ చూపినందుకు మంత్రి సీతక్క ఆయనను అభినందించారు. "ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్, రచయిత మిట్టపల్లి సురేందర్, గాయకుడు చుక్క రామ్ నర్సయ్య, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.





# పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట వుదయం జిల్లా ప్రతినిధి (మార్చి 15):** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరం ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ,పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అందువల్ల వారి ఆరోగ్యం కాపాడటం కూడా మున్సిపాలిటీ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

పారిశుధ్య కార్మికులు రోజువారీ పనుల్లో భద్రతా నియమాలను పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైనప్పుడు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారి ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడంఅవసరమన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మున్సిపాలిటీ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలను తరచూ నిర్వహిస్తూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిఎచ్. హన్మంతరెడ్డి,వైస్ చైర్మెన్ యం. డి. షఫీ ఉల్లా, 40 వ వార్డు కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి, శానిటేరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ,వైద్య అధికారులు,సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి లేఖ రాసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి**



**వుదయం ,నిజామాబాద్ , మార్చ్ 15:** రాబోయే గోదావరి పుష్కరాలు–2027ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాల్లో ఉన్న ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు & భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. నిజామాబాద్ , జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్‌లకు కోట్లాది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొండ వంటి ప్రధాన ఘాట్‌ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండనున్నందున ఈ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఘాట్‌ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సదుపాయాలు, పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, RTC ప్రత్యేక బస్సులు మరియు పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. పుష్కరాల సమయంలో కోట్లాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# చక్కని ఆరోగ్యం

# రాగిజావ.. ఇక టిఫిన్ అక్కర్లేదు



రాగి జావ చిరుధాన్యాల్లో ఒకటి. ఇది కాల్షియం, ఐరన్, పీచుపదార్థాలతో నిండిన ఆరోగ్యకరమైన అల్పాహారం. ఫెర్మెంటెడ్ రాగి జావ జీర్ణవ్యవస్థకు, బరువు తగ్గడానికి ఉపకరిస్తుంది. పిల్లలకు మెదడు అభివృద్ధి, ఎముకల పెరుగుదలకు తోడ్పడుతుంది. ఇది ముఖ్యంగా అల్పాహారంగా తీసుకోవడానికి అనువైనది. సమయం లేనివారు లేదా మార్పు కోరుకునే వారికి రాగి జావ ఒక మంచి ప్రత్యామ్నాయం. రాగుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. రాగి జావ మన దైనందిన ఆహారంలో చేర్చుకోవడానికి ఎంతో ఆరోగ్యకరమైన ఎంపిక అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. వాస్తవానికి రాగులు చిరుధాన్యాల కోవకు చెందినవి.. రాగి జావ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఎవరు తీసుకోవాలి, ఎవరు తీసుకోకూడదు వంటి అంశాలను ఈ కథనంలో తెలుసుకుందాం.. రాగి జావలో కాల్షియం, ఐరన్, పీచుపదార్థాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఉదయం అల్పాహారంగా రాగి జావ తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఇడ్లీ, దోశ వంటి సంప్రదాయ అల్పాహారాలకు సమయం లేని వారికి లేదా తేలికపాటి ఆహారాన్ని ఇష్టపడే వారికి రాగి జావ ఉత్తమ ప్రత్యామ్నాయం. ఇది శరీరానికి అవసరమైన పోషకాలను అందించి, రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. మధుమేహులు రాగి జావ తీసుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. రాగి జావ గ్లైసెమిక్ ఇండెక్స్ మధ్యస్థంగా ఉండటం వలన, కొంతమందిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. అందువల్ల, మధుమేహులు రాగి జావను నివారించడం లేదా తప్పనిసరిగా తీసుకోవాలని భావిస్తే, పరిమిత మోతాదులో తీసుకుంటూ చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం మంచిది. రాగి జావను వివిధ రకాలుగా తయారుచేసుకోవచ్చు. దీనిని పాలు, మజ్జిగ లేదా పెరుగుతో కలిపి తీసుకోవచ్చు. అయితే, ఫెర్మెంటెడ్ రాగి జావ మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఫెర్మెంటెడ్ రాగి జావ అంటే, ముందు రోజు రాగి పిండిని పులియబెట్టి, దానిని మరుసటి రోజు ఉదయం పెరుగు లేదా మజ్జిగతో కలిపి తీసుకోవడం. ఈ విధంగా తీసుకోవడం వల్ల ఇది మంచి ప్రీబయోటిక్‌గా పనిచేసి, జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గట్ హెల్త్ బాగుంటుంది. అసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యలున్న వారికి ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది తేలికపాటి, పోషకమైన ఆహారంగా ఉపయోగపడుతుంది. ఉదయం పూట భారీగా కాకుండా తేలికగా, సౌకర్యవంతంగా ఉండాలనుకునే వారికి రాగి జావ ఒక అద్భుతమైన ఎంపిక.. చిన్నపిల్లలకు రాగి జావను మంచి స్నాక్‌గా ఇవ్వవచ్చు. పాఠశాల నుంచి వచ్చిన తర్వాత లేదా ఆకలిగా ఉన్నప్పుడు, రాగి జావలో కొద్దిగా బెల్లం, ఒక స్పూన్ స్వచ్ఛమైన ఆవు నెయ్యి కలిపి ఇవ్వడం వల్ల రుచితో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుంది. ఆవు నెయ్యిలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి పిల్లల మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి. అంతేకాకుండా, చిన్నపిల్లలకు ఎముకల పెరుగుదలకు అవసరమైన కాల్షియం రాగి జావ ద్వారా లభిస్తుంది. టీనేజర్లలో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నట్లయితే, రాగి జావ తీసుకోవడం వల్ల అవి మెరుగుపడతాయి. ఎముకల అభివృద్ధికి కూడా ఇది సహాయపడుతుంది. మలబద్ధకంతో బాధపడేవారికి రాగి జావలోని పీచుపదార్థాలు ఎంతో ఉపకరిస్తాయి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. అందువల్ల, రాగి జావను రోజూ లేదా కనీసం వారానికి మూడు నుంచి నాలుగు సార్లు అయినా తీసుకోవడం వల్ల ఈ ప్రయోజనాలను పొందవచ్చు. ఇది ప్రకృతిసిద్ధంగా లభించే, మన శరీరానికి ఎంతో మేలు చేసే ఆహారం. ఆరోగ్యకరమైన జీవితం కోసం రాగి జావను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోండి.

# చెరుకు రసం తాగుతున్నారా?

వేసవి కాలం ప్రారంభమైంది. ఎండలు బాగా దంచి కొడుతున్నాయి. ఈ అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరం అలసిపోయి, డీహైడ్రేషన్ కు గురవుతుంది. దాహార్తిని తీర్చుకోవడానికి, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చాలా మంది పండ్ల రసాలు, ఐస్ క్రీమ్‌లు, నిమ్మకాయ సోడా, బాదం పాలు, ద్రాక్ష పండ్ల జ్యూసు వంటివి ఆశ్రయిస్తారు. వేసవిలో చెరుకు రసం ఉపశమనం అందించినప్పటికీ, అధికంగా తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసవి కాలం ప్రారంభమైంది. ఎండలు బాగా దంచి కొడుతున్నాయి. ఈ అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరం అలసిపోయి, డీహైడ్రేషన్ కు గురవుతుంది. దాహార్తిని తీర్చుకోవడానికి, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చాలా మంది పండ్ల రసాలు, ఐస్ క్రీమ్‌లు, నిమ్మకాయ సోడా, బాదం పాలు, ద్రాక్ష పండ్ల జ్యూసు వంటివి ఆశ్రయిస్తారు. వీటిలో చెరుకు రసం చాలా ప్రజాదరణ పొందిన పానీయం.. ఖర్చు తక్కువ.. లాభాలు ఎక్కువగా ఉంటాయి.. అయితే, చెరుకు రసం తీసుకోవడం విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి చెరుకు రసం మంచిది.. ఎందుకంటే ఇందులో మెగ్నీషియం, మాంగనీస్, జింక్, ఐరన్, కాల్షియం, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఈ పోషకాలు మన శరీరానికి అవసరమైనవే. కానీ, ఎక్కువగా తాగొద్దు అని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ రసం అధికంగా సేవించడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదని వారి అభిప్రాయం. చెరుకు రసం ఎండాకాలంలో శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడంతోపాటు.. చలువ చేస్తుంది. ఇది కాలేయ పనితీరును, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇంకా మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.. రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు.. చర్మ సంరక్షణకు సహాయపడుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ఒక గ్లాసు చెరుకు రసంలో సుమారు 250 కేలరీలు, 100 గ్రాముల చక్కెర ఉంటుంది. ఈ అధిక చక్కెర కంటెంట్, కేలరీలు రోజువారీ లేదా అధిక మోతాదులో తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా, దీనివల్ల ఊబకాయం వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని వారు సూచిస్తున్నారు. ఊబకాయం అనేది అనేక ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు మూల కారణం.. అంతేకాకుండా, చెరుకు రసం అధికంగా తాగడం వల్ల కొన్ని సైడ్ ఎఫెక్టస్ కూడా రావచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ సైడ్ ఎఫెక్టస్ రోగాలకు దారితీసి, చివరకు ఆసుపత్రుల పాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. అప్పుడు వైద్య ఖర్చులు కూడా ఎక్కువ అవుతాయి. కాబట్టి, వేసవిలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి ఏ పానీయాలు మంచివి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై సరైన అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యం. మనకు అందుబాటులో ఉండే వైద్య నిపుణులను సంప్రదించి, వారి సలహాలు పాటించడం ఉత్తమం. ఆరోగ్యానికి ఎప్పుడు ఏమి అవుతుందో తెలియదు కాబట్టి, వేసవిలో శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. వైద్యుల సూచనలను పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు.



# సమ్మర్‌లో చన్నీటి స్నానం చేస్తే..

ఎండలో తిరిగి అలిసిపోయి ఇంటికి రాగానే.. గొంతు ఎండిపోయి ఫ్రిజ్‌లో చల్లని నీళ్లు తాగాలని లేదా ఐస్ లాంటి చల్లని నీటితో స్నానం చేయాలని అనిపించడం సహజం. ఆ నిమిషానికి అది ఎంతో హాయిగా, తక్షణ ఉపశమనం ఇచ్చినట్లు అనిపించినా, ఈ అలవాటు మన శరీరానికి మేలు చేయడం కంటే హాని చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడంలో మన మెదడు చేసే సహజ ప్రక్రియకు ఈ అతి చల్లని నీరు పెద్ద ఆటంకం కలిగిస్తుంది. దీని వల్ల కలిగే దుష్ప్రభావాలు, అసలు ఎండాకాలంలో ఎలాంటి నీటితో స్నానం చేయాలో వివరంగా తెలుసుకుందాం. వేసవిలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటినప్పుడు మన శరీరం తనను తాను చల్లబరుచుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటుంది. ఈ క్రమంలో మనం తీసుకునే 'కోల్డ్ షవర్' నిర్ణయం శరీర సహజ ప్రక్రియకు విరుద్ధంగా మారుతుంది. అకస్మాత్తుగా చల్లని నీటిని శరీరంపై పోసుకోవడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు ఇవే.. 1. శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధీకరణలో ఆటంకం: బయట వేడి ఎక్కువగా ఉన్నప్పుడు, మన చర్మం దగ్గర ఉండే రక్తనాళాలు వ్యాకోచిస్తాయి. దీనివల్ల రక్త ప్రసరణ పెరిగి, చెమట రూపంలో అంతర్గత వేడి బయటకు పోయి శరీరం చల్లబడుతుంది. అయితే, మనం అకస్మాత్తుగా అతి చల్లని నీటిని పోసుకున్నప్పుడు, ఆ రక్తనాళాలు ఒక్కసారిగా కుంచించుకుపోతాయి. దీనివల్ల శరీరంలోని వేడి లోపలే ఉండిపోయి, బయటకు పోవడానికి మార్గం ఉండ దు. అందుకే స్నానం చేసిన ఐదు నిమిషాలకే కు మళ్ళీ విపరీతమైన చెమట పట్టడం మొదలవుతుంది. 2. మెదడుకు తప్పుడు సంకేతాలు: చల్లని నీరు చర్మంపై పడగానే, అక్కడి సెన్సార్లు మెదడుకు ''బయట వాతావరణం చల్లగా ఉంది'' అనే తప్పుడు సమాచారాన్ని పంపుతాయి. దీనివల్ల మెదడు వేడిని బయటకు పంపే ప్రక్రియను ఆపివేసి, శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి అంత ర్గత ఉష్ణోగ్రతను పెంచుతుంది. అంటే రు చల్లబడాలని స్నానం చేస్తే, శరీరం మాత్రం లోపల వేడిని పెంచుకుంటుందన్నమాట. 3. బాడీ షాక్, కండరాల నొప్పులు: ఎండలో తిరిగి వచ్చిన వెంటనే ఐస్ కోల్డ్ వాటర్ కింద నిలబడితే శరీరం 'షాక్'కు గురవుతుంది. దీనివల్ల హృదయ స్పందన రేటు ఒక్కసారిగా పెరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వంటివి జరుగుతాయి. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ప్రమాదకరం. అలాగే వేడికి రిలాక్స్ అయిన కండరా లు అకస్మాత్తుగా చల్లని నీరు తగలగానే బిగుసుకుపోయి నొప్పులకు దారితీస్తాయి. వేసవిలో అతి చల్లని నీటి కంటే గోరువెచ్చని నీరు లేదా సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీటితో స్నానం చేయడం ఉత్తమం. గోరువెచ్చని నీరు చర్మంపై పడినప్పుడు రక్త ప్రసరణ మెరుగుపడి, వేడి సహజంగా బయటకుపోతుంది. స్నానం ముగిసిన తర్వాత మన శరీరం క్రమంగా చల్లబడుతుంది, దీనివల్ల ఎక్కువ సేపు హాయిగాఉంటుంది. తక్షణ ఉపశమనం కంటే దీర్ఘకాలిక ఆరోగ్యమే ముఖ్యం. ఎండలో నుంచి రాగానే కనీసం 15-20 నిమిషాలు విశ్రాంతి తీసుకుని, శరీరం సాధారణ స్థితికి వచ్చాక మాత్రమే స్నానం చేయడం అలవాటు చేసుకోండి!



# చక్కెర మానేస్తే జరిగే అద్భుతాలు

చక్కెర ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదమేనని వైద్య నిపుణులు పదేపదే చెబుతుంటారు. అయితే రు ఒక్క పది రోజులు షుగర్ తీసుకోవడం మానేస్తే శరీరంలో జరిగే అద్భుతాను చూసి మారే ఆశ్చర్యపోతారు. ఉవజీశ్రీబిష్ట ఃవనివ*తిబిబ: చక్కెర అనేక వ్యాధులకు కారణమవుతుంది. శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరానికి నష్టం జరుగుతుంది. అందుకే చాలా మంది చక్కెరను వదులుకోవాలని సలహా ఇస్తారు. రు వరుసగా పది రోజులు ఆహారం నుండి చక్కెరను తొలగిస్తే శరీరంలో అనేక మార్పులను రు గమనించవచ్చు. చక్కెర తినడం వల్ల మెదడులో డోపమైన్ విడుదల అవుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మొదట్లో రు ఉత్సాహంగా అనిపించవచ్చు. కానీ రు చక్కెర లేని ఆహారాన్ని తినడం అలవాటు చేసుకున్న తర్వాత, శరీరంపై అనేక సానుకూల ప్రభావాలను చూడటం ప్రారంభిస్తారు. రు చక్కెరను వదులుకుంటే, రు మరింత తాజాగా ఉంటారు. చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల ఉబ్బరం తగ్గుతుంది. రోజంతా ఉత్సాహంగా అనిపిస్తుంది. దీనితో పాటు ఒకటి నుండి రెండు కిలోల బరువు తగ్గుతుంది. చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అందుకే చక్కెరను మానేయాలని వైద్య నిపుణులు పదేపదే సూచిస్తుంటారు. (నోట్- ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం అందిస్తున్నాము.



# మోషన్ ఫ్రీగా అవ్వడం లేదా..?

కుప్పింటాకు ప్రకృతి ప్రసాదించిన అద్భుత ఔషధం. ఇది కండరాల నొప్పులను తగ్గించడంలో, డయాబెటిక్ పుండ్లను మాన్పడంలో, ఆస్తమా, బ్రోంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. అలాగే, మలబద్ధకం, చెవి ఇన్ఫెక్షన్లకు కూడా ఉపశమనాన్నిస్తుంది. ప్రకృతి వైద్య విధానంలో మందులు లేకుండా జబ్బులు తగ్గించుకోవడానికి మంచి ఆహార నియమాలు, అలవాట్లను మార్చుకోమని సూచిస్తారు. అయితే, కొద్ది మందికే ఈ నియమాలను పాటించడం ఇష్టమవుతుంది. చాలామందికి ఆహారపు అలవాట్లను మార్చుకోవడం కష్టంగా అనిపిస్తుంది. అలాంటి వారి కోసం, కొన్ని రకాల సమస్యలను తగ్గించుకోవడానికి ప్రకృతి సిద్ధమైన ఔషధాలు, ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. ఆయుర్వేద వైద్యులు అందించబడిన ఈ సమాచారం ప్రకారం, కుప్పింటాకు ఐదు రకాల ఆరోగ్య లాభాలను అందిస్తుంది. 1. కండరాల నొప్పుల నివారణ: కుప్పింటాకు కషాయం కండరాల నొప్పుల నుండి తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. ఐదారు ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటిని త్రాగడం వల్ల ఇందులో ఉండే పాలిఫినాల్స్, ఇతర రసాయన సమ్మేళనాలు కండరాలను రిలాక్స్ చేస్తాయి. కండర కణాలలో వచ్చే వాపును తగ్గించి, నొప్పులకు కారణమయ్యే ప్రోస్టాగ్లాండిన్స్ ఉత్పత్తిని తగ్గించడంలో ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది. అలసటగా, నొప్పులుగా ఉండే కండరాలకు కుప్పింటాకు రసం సైంటిఫిక్‌గా ప్రయోజనకరంగా ఉంటుందని రుజువైంది. 2. డయాబెటిక్ పుండ్లు, గాయాల మానుపు: డయాబెటిస్ ఉన్నవారికి దెబ్బలు, పుళ్ళు, గాయాలు మానడం కష్టమవుతుంది, కొన్నిసార్లు గ్యాంగ్రీన్ వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. మానకుండా ఉన్న అలాంటి గాయాలపై కుప్పింటాకు రసాన్ని వేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ఈ రసంలో ఉండే గ్యాలిక్ ఆసిడ్, ఎలాజిక్ ఆసిడ్ యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు కలిగి ఉంటాయి. ఇవి గాయం ప్రాంతంలోని బ్యాక్టీరియా, ఫంగస్ క్రిములను చంపి, వాపును తగ్గించి, పుండు మానడానికి తోడ్పడతాయి. అంతేకాకుండా, పుండు భాగంలో కొలాజన్ మెష్ ఏర్పడటాన్ని ప్రోత్సహించి, సాధారణ చర్మం వేగంగా అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. 3. శ్వాసకోశ ఆరోగ్యానికి (ఆస్తమా, దగ్గు, కఫం): కుప్పింటాకులో ఉండే సపోనిన్స్, ఫినాల్స్ ఆస్తమా, దగ్గు, కఫం, శ్లేష్మాలు ఎక్కువగా ఉన్నవారికి, ఊపిరితిత్తులలో వాపు (బ్రోంకైటిస్) ఉన్నవారికి ఉపయోగపడతాయి. ఐదారు కుప్పింటాకులను నీటిలో మరిగించి, వడకట్టిన కషాయానికి తేనె కలుపుకొని త్రాగడం వల్ల ఊపిరితిత్తులలో శ్లేష్మం ఉత్పత్తి చేసే కణాల అతి క్రియాశీలతను తగ్గిస్తుంది. ఇది శ్లేష్మాన్ని, వాపును సహజంగా తగ్గించి, ఆస్తమా మరియు బ్రోంకైటిస్ రోగులకు ఊపిరితిత్తులలోని కండరాలను రిలాక్స్ చేయడానికి సహాయపడుతుంది. ఎలుకల పైన చేసిన పరిశోధనల ద్వారా కుప్పింటాకు ఊపిరితిత్తుల వాపును, ఆయాసం, కఫం, దగ్గును తగ్గించడంలో ఉపయోగపడుతుందని రుజువైంది. 4. మలబద్ధకం నుండి ఉపశమనం: కొంతమందికి మలద్వారం వద్ద స్పింక్టర్ బాగా బిగుతుగా ఉండటం వల్ల మోషన్ సరిగా అవ్వదు. అలాంటి వారికి కుప్పింటాకు ముద్దను తయారుచేసి, మలద్వారంలో ఉంచితే ఆ స్పింక్టర్ రిలాక్స్ అయ్యి మోషన్ ఫ్రీగా అవ్వడానికి సహాయపడుతుంది. ఇది సహజ సిద్ధమైన సపోసిటరీ వలె పనిచేసి, మలబద్ధకం ఉన్నవారికి ఉపశమనాన్ని అందిస్తుంది. 5. చెవి ఇన్ఫెక్షన్లు, చీము కారడం: చెవిలో చీము కారడం, వాపు, బ్యాక్టీరియల్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారికి కుప్పింటాకు రసం ప్రయోజనకరంగా ఉంటుంది. కుప్పింటాకు రసాన్ని తీసి ఐదు, ఆరు చుక్కలు చెవిలో వేస్తే, అది యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. చెవిలో వాపును తగ్గించి, చీము కారడాన్ని నివారిస్తుంది. 2017లో మలేషియా దేశం వారు జరిపిన పరిశోధనల ద్వారా చెవిలో వాపును తగ్గించడంలో కుప్పింటాకు యొక్క ఈ ఉపయోగం నిరూపించబడింది. మనం ఇప్పటివరకు కుప్పింటాకు అందించే ఐదు రకాల లాభాలను తెలుసుకున్నాం.



# మితమే ఔషధం..!



చిన్నప్పుడు జలుబు చేస్తే అమ్మమ్మ ఒక గిన్నెలో తేనె, పసుపు, అల్లం రసం కలిపి నాకిస్తే గొంతుకు సాంత్వన కలిగి దగ్గు, జలుబు పారిపోయేవి కదా! అవును మరి, స్వచ్ఛమైన తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీబాక్టీరియల్ గుణాలు, సూక్ష్మ పోషకాలు, ప్రిబయాటిక్ లక్షణాలు ఉండి గట్ హెల్త్‌కు దోహదపడతాయి. అందుకే దీన్ని ఆయుర్వేదంలో విరివిగా వాడుతుంటారు. అయితే దీన్ని వాడే ముందు దాని నాణ్యతను తప్పక పరీక్షించాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం మార్కెట్‌లో దొరికే అన్ని రకాల తేనెలు ప్రాసెస్ చేసినవే. ఈ ప్రక్రియలో తేనెలో ఉండే పుప్పొడి, యాంటీఆక్సిడెంట్లు, ఎంజైములు తగ్గిపోతున్నాయి. అంతేకాదు, కొన్నిసార్లు షుగర్ సిరప్‌లు కలిపే అవకాశం ఉంది. ఇలాంటి తేనెను మధుమేహం ఉన్నవారు తీసుకుంటే చక్కెర స్థాయులు పెరిగే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే దీని ఎంపికలో జాగ్రత్త వహించాలి అంటున్నారు నిపుణులు. 'లేదు, మేము వాడేది స్వచ్ఛమైన తేనె అంటారా...' అప్పుడు కూడా దీన్ని మితంగా వాడాలి. రోజూ ఒక స్పూన్‌కి మించి తీసుకుంటే శరీర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

# టైం అయిపోతోందని ఫాస్ట్‌గా తినేస్తున్నారా?

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనకు దేనికీ తీరిక ఉండటం లేదు. కనీసం ప్రశాంతంగా కూర్చుని భోజనం చేయడానికి కూడా సమయం కేటాయించ లేకపోతున్నాం. ఆఫీసు పనుల ఒత్తిడిలోనో లేదా టీవీ, ఫోన్లు చూస్తూనో ఆహారాన్ని నమలడం మానేసి నేరుగా మింగేస్తుంటాం. పది నిమిషాల్లో ముగించాల్సిన భోజనాన్ని రెండు నిమిషాల్లోనే లాగించేస్తున్నాం. ఇలా వేగంగా తినడం వల్ల మనకు తెలియకుండానే అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నాం. ''అన్నం పరబ్రహ్మ స్వరూపం'' అని మన పెద్దలు చెబుతుంటారు. ఆహారాన్ని గౌరవించి, నిమ్మళంగా నమిలి తినడం వల్ల ఆ శక్తి మన శరీరానికి పూర్తి స్థాయిలో అందుతుంది. కానీ ఈ 'ఫాస్ట్ ఈటింగ్' అలవాటు మన శరీరానికి ఒక నిశ్శబ్ద శత్రువులా మారుతోంది. వేగంగా తినడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు ఇవే.. మనం ఆహారం తిన్నప్పుడు కడుపు నిండిందనే సంకేతం మెదడుకు చేరడానికి దాదాపు 20 నిమిషాల సమయం పడుతుంది. మనం వేగంగా తిన్నప్పుడు, మెదడుకు ఆ సంకేతం అందే లోపే అవసరానికి మించి ఎక్కువ ఆహారాన్ని తినేస్తాం. దీనివల్ల శరీరంలోకి అదనపు కేలరీలు చేరి, అతి త్వరగా బరువు పెరగడానికి దారితీస్తుంది.జీర్ణక్రియ అనేది నోటి నుంచే ప్రారంభమవుతుంది. ఆహారాన్ని బాగా నమిలినప్పుడు లాలాజలంలోని ఎంజైమ్లు కలిసి ఆహారం మెత్తగా మారుతుంది. వేగంగా తిన్నప్పుడు ఆహారం సరిగ్గా నలగదు. పెద్ద పెద్ద ముక్కలుగా కడుపులోకి వెళ్లడం వల్ల జీర్ణకోశంపై అదనపు భారం పడుతుంది. దీనివల్ల అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం మరియు ఎసిడిటీ వంటి సమస్యలు నిరంతరం వేధిస్తాయి.వేగంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరుగుతాయి. దీనిని నియంత్రించడానికి శరీరం ఎక్కువ ఇన్సులిన్‌ను విడుదల చేయాల్సి వస్తుంది. కాలక్రమేణా ఇది 'ఇన్సులిన్ రెసిస్టెన్స్'కు దారితీస్తుంది. ఫలితంగా ప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం రెండింతలు పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.వేగంగా తినే వారిలో అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరగడం, నడుము చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యల సమాహారమైన 'మెటబాలిక్ సిండ్రోమ్' వచ్చే అవకాశం ఎక్కువ. ఇవన్నీ కలిసి చివరకు గుండె జబ్బులకు దారితీస్తాయి. డిస్ట్రాక్షన్స్ వద్దు- భోజనం చేసేటప్పుడు మొబైల్ ఫోన్, టీవీ లేదా ల్యాప్‌టాప్ చూడటం మానేయండి. కేవలం ఆహారంపైనే దృష్టి పెట్టండి. సమయం కేటాయించండి- భోజనం కోసం కనీసం 20 నిమిషాల సమయాన్ని కేటాయించుకోండి. భోజనానికి అరగంట ముందు నీరు తాగండి, కానీ తింటున్నప్పుడు ఎక్కువగా తాగకండి. మనం ఏమి తింటున్నామనేది ఎంత ముఖ్యమో, ఎలా తింటున్నామనేది కూడా అంతే ముఖ్యం. నిమ్మళంగా తినడం వల్ల ఆహారం రుచిని ఆస్వాదించడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉండవచ్చు.



# 2025-26లో భారత వృద్ధి 7.5%



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత వృద్ధి రేటు 7.5 శాతంగా నమోదుకావొచ్చని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికీ వృద్ధి అంచనాలను 6.7 శాతానికి పెంచింది. 2026లో అంతర్జాతీయంగా ముడిచమురు సగటు ధర బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంటుందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4%, 2026-27లో 6.4% వృద్ధిరేటును గత డిసెంబరులో ఫిచ్ అంచనా వేసింది. 2026-27 ప్రథమార్థంలో వృద్ధి నెమ్మదించొచ్చని గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్- 2026లో అభిప్రాయపడింది. సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధిరేటు 8.4% కాగా, డిసెంబరు త్రైమాసికంలోలో 7.8 శాతానికి తగ్గింది. ఈ ఏడాది భారత వృద్ధికి దేశీయ డిమాండ్ దోహదపడుతుందని, వినియోగదారు వ్యయాలు, పెట్టుబడులు వరుసగా 8.6%, 6.9% పెరిగే అవకాశం ఉందని ఫిచ్ పేర్కొంది. ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమయ్యాక చమురు ధర బ్యారెల్‌కు 30 డాలర్లు పెరిగి 100 డాలర్లకు చేరింది. హర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా, ఈనెలలో చమురు ధర 90-100 డాలర్ల మధ్య ఉండొచ్చని, ద్వితీయార్థం నాటికి 60 డాలర్ల మధ్యకు పడిపోవచ్చని ఫిచ్ భావిస్తోంది. దీని వల్ల 2026 వార్షిక సగటు ధర 70 డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేసింది. 2026లో ప్రపంచ జీడీపీ వృద్ధి 2.6 శాతంగా ఉంటుందని ఫిచ్ అంచనా వేసింది. చమురు బ్యారెల్ ధర 100 డాలర్ల వద్ద స్థిరంగా ఉంటే, ప్రపంచ సరఫరాపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఫిచ్ ముఖ్య ఆర్థికవేత్త బ్రియాన్ కౌల్టన్ హెచ్చరించారు. జనవరి, ఫిబ్రవరిలో ఆర్థిక కార్యకలాపాలు స్వల్పంగా నెమ్మదించినప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగానే ఉందని, రుణాల వృద్ధి ఇంకా రెండంకెల స్థాయిలోనే ఉందని ఫిచ్ తెలిపింది. 2026 డిసెంబరుకు రిటెయిల్ ద్రవ్యోల్బణం 4.5 శాతానికి పెరిగే అవకాశం ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక రెపో రేటును 5.25% వద్దే ఈ ఏడాది, వచ్చే ఏడాది కూడా కొనసాగించవచ్చని అంచనా వేసింది.
జాతీయ ఖాతాల డేటాను సవరించడం (బేస్ ఈయర్‌ను 2011-12 నుంచి 2022-23కి మార్చడం) వల్ల జీడీపీ వృద్ధి ఇప్పుడు మరింత స్థిరంగా కనిపిస్తోందని ఫిచ్ పేర్కొంది.

# బిజినెస్

## క్లెయిమ్‌ల మోసాలకు ఏఐతో అడ్డుకట్ట

ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయ డంతో పాటు, వీటిల్లో మోసాలను అరికట్టేందుకు కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) సాంకేతికత వినియోగిస్తున్నట్లు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ హోల్‌టైమ్ డైరెక్టర్ హిమాన్షు వాలియా తెలిపారు. ప్రస్తుతం క్లెయింల పరిష్కారంలో ఏఐని 20% వాడుతున్నామని, రెండేళ్లలో దీనిని 50 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ఉన్నామని వివరించారు. సాంకేతికత అభివృద్ధి కోసం ఏడాది కాలంలో రూ.200 కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నట్లు తెలిపారు. బీమా రంగంలో 6-7% మోసపూరిత క్లెయింలు వస్తున్నాయన్నారు. ఏఐ, ఎంఎల్ వినియోగం వల్ల క్లెయింల పరిష్కార సమయం తగ్గడమే కాకుండా, క్లిష్టమైన కేసులనూ నిశితంగా పరిశీలించే అవకాశం కలుగుతుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో 24 లక్షల మందికి స్టార్ హెల్త్ బీమా ఉందని, పాలసీలు, ఆదాయం పరంగా తెలుగు రాష్ట్రాలకు 10% వాటా ఉందన్నారు.

## అజిత్‌కు మహీంద్రా అరుదైన కానుక




కోలీవుడ్ స్టార్ హీరో, రేసింగ్ అంటే ప్రాణం ఇచ్చే అజిత్ కుమార్ మరోసారి వార్తల్లో నిలిచారు. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ దుబాయ్‌లో చిక్కుకుపోయిన ఆయన, ఎట్టకేలకు సురక్షితంగా చెన్నై చేరుకున్నారు. అలాగే ప్రముఖ వాహన తయారీ సంస్థ మహీంద్రా, అజిత్ పట్ల తన గౌరవాన్ని చాటుకుంటూ ఒక ప్రత్యేకమైన కారును బహుమతిగా అందించింది. వివరాల్లోకి వెళితే.. కార్ రేసింగ్‌లో పాల్గొనడానికి దుబాయ్ వెళ్లిన అజిత్, అక్కడ నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా కొంతకాలం అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి, ఇజ్రాయెల్-అమెరికా దాడుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అజిత్ భద్రత గురించి ఆందోళన చెందిన అభిమానులకు ఆయన మేనేజర్ సురేష్ చంద్ర భరోసా ఇచ్చారు. పరిస్థితులు సద్దుమణిగడంతో అజిత్ సురక్షితంగా చెన్నై చేరుకున్నారు. చెన్నై చేరుకున్న అజిత్‌కు మహీంద్రా సంస్థ ఘన స్వాగతం పలికింది. ఆయనకు రేసింగ్‌పై ఉన్న మక్కువను గుర్తించిన సంస్థ, సరికొత్త 'ఇ 6' ఫార్ములా ఈ-థీమ్ ఎస్యూవీని కానుకగా అందజేసింది. ఈ కారును మహీంద్రా ఆటో విభాగం హెడ్ వేలుస్వామి స్వయంగా అజిత్‌కు అందజేశారు. ఇది ప్రపంచంలోనే మొదటి ఫార్ములా ఈ-థీమ్ ఎస్యూవీ కావడం గమనార్హం. దీని విలువ సుమారు రూ.30 లక్షలు ఉంటుందని యాజమాన్యం చెబుతుతోంది. ఈ కారు అధికారిక లాంచ్ కార్యక్రమంలో కూడా అజిత్ పాల్గొన్నారు.

## సెబీ హోల్‌టైమ్ సభ్యుడిగా కె.వి.రమణ మూర్తి



డిఫెన్స్ అకౌంట్స్ అదనపు కంట్రోలర్ జనరల్ కె.వి.రమణ మూర్తి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)లో హోల్‌టైమ్ సభ్యుడిగా నియమితులయ్యారు. నియామకాల కమిటీ నుండి అందిన సమాచారం ప్రకారం జాతీయ డియా శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించింది. అశ్వని భాటియా స్థానంలో కె.వి.రమణ మూర్తి బాధ్యతలు చేపట్టనున్నారని, ఆయన స్థానంలో మూడేళ్ల పాటు సభ్యుడుగా కొనసాగుతారని పేర్కొంది. సెబీలో అనంత నారాయణ్ మరియు అశ్వని భాటియాలు హోల్ మ్ సభ్యులుగా తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. అనంత్ నారాయణ్ స్థానంలో ఇటీవల సందీప్ ప్రధాన్ బాధ్యతలు చేపట్టారు. సెబీలో ప్రస్తుతం నలుగురు హోల్‌టైమ్ సభ్యులు, నలుగురు పార్ట్‌టైమ్ సభ్యులు ఉన్నారు. వారిలో ముగ్గురు కార్పోరేట్ వ్యవహారాల శాఖ, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్‌బిఐ ప్రతినిధులు.

## బ్యాంకు లాకర్లలో బంగారం పోతే బీమా వర్తిస్తుందా?

బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు, ముఖ్యమైన వస్తువుల భద్రత కోసం చాలామంది బ్యాంకు లాకర్లను ఆశ్రయిస్తుంటారు. ఇంట్లో ఉంచితే అవి ఎక్కడ దొంగలపాలవుతాయోనని భయపడి, బ్యాంకులైతే తమ వస్తువులు భద్రంగా ఉంటాయని భావించి లాకర్లను తీసుకుంటారు. అయితే, విలువైన వస్తువుల భద్రతకు మాత్రమే బ్యాంకులు లాకర్ల సదుపాయాన్ని కల్పిస్తాయి. అంతేకానీ, వస్తువులు నష్టపోతే వాటికి బీమా చెల్లించవు. లాకర్లలోని వస్తువుల పూర్తి బాధ్యత వినియోగదారుడిదే. ఆర్‌బీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనల ప్రకారం.. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లోనే బ్యాంకులు పరిహారం అందిస్తాయి. అదికూడా లాకర్ వార్షిక అద్దెకు 100 రెట్లు వరకు మాత్రమే నష్టాన్ని పరిహారం రూపంలో ఇస్తాయి.
లాకర్లలో ఉన్న రూ.50 లక్షల విలువైన ఆస్తులకు వార్షిక అద్దెగా రూ.3 వేలు చెల్లిస్తే.. లాకర్ వాడే సమయంలో ఏవైనా మోసాలు జరిగితే గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు మాత్రమే పరిహారం పొందే అవకాశం ఉంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల బ్యాంకు లాకర్లలోని వస్తువులకు నష్టం వాటిల్లితే ఎలాంటి పరిహారం దక్కదు. అందుకే పూర్తిస్థాయిలో నష్టాన్ని భర్తీ చేయాలంటే తప్పకుండా బంగారు ఆభరణాలకు బీమా తీసుకోవాల్సిందేనని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని సంస్థలు బంగారు ఆభరణాలకు బీమా అందిస్తున్నాయి. బంగారు ఆభరణాలు, ఇతర విలువైన ఆస్తి




పత్రాల దొంగతనం, దోపిడీ, అగ్నిప్రమాదాలు, విపత్తులకు గురైనప్పుడు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. ఆ సమయంలో మార్కెట్ పరంగా ఉన్న విలువ ఆధారంగా పూర్తిస్థాయిలో పరిహారాన్ని చెల్లిస్తాయి. ఇది మనం ఎంపిక చేసుకున్న పాలసీ ప్రకారం ఉంటుంది. కొన్ని ప్లాన్‌లు బ్యాంకు లాకర్ల వరకే పరిమితమవుతాయి. మరికొన్ని ప్లాన్‌లు దోపిడీ, ఇంట్లో చోరీ, బయట ప్రదేశాల్లో అపహరణ, బ్యాంకు లాకర్లలో నష్టం వంటి ఆల్‌ఇన్‌వన్ కవరేజీలను అందిస్తాయి. లాకర్లలో పెట్టిన విలువైన ఆస్తుల విలువ సుమారు రూ.10-12 లక్షలు ఉంటే.. వార్షికంగా ఇన్సూరెన్స్ ప్రీమియం రూ.5వేలు నుంచి 20వేలు వరకు చెల్లించాల్సి ఉంటుంది.
ఈ క్లెయిమ్‌లను సక్రమంగా పొందాలంటే.. గోల్డ్ జ్యువెలరీకి సంబంధించిన హాల్‌మార్కింగ్ సర్టిఫికెట్లు, నగల ఫొటోలు, కొనుగోలు ఇన్‌వాయిస్ పత్రాలు సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసుకోవాలి. ఏటా బంగారానికి చేసే బీమా పాలసీలను అప్‌డేట్ చేయాలి. బ్యాంకు లాకర్లలో ఇన్సూరెన్స్ లేని బంగారు ఆభరణాల విషయంలో మోసపోయినప్పుడు న్యాయపరమైన చర్యలు తీసుకోవచ్చు. లాకర్లలోని విలువైన వస్తువుల నష్టానికి సంబంధించి ముందుగా బ్యాంకు ఇంటర్నల్ గ్రీవెన్స్‌సెల్‌కు ఫిర్యాదు చేయాలి. అక్కడినుంచి కూడా సరైన స్పందన రాకుంటే బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు జరిగిన విషయాన్ని తెలియజేయాలి. బ్యాంకు నిర్లక్ష్యమే కారణమని భావిస్తే వినియోగదారులు కోర్టును ఆశ్రయించే వీలుంది.

# క్రీడలు

## కోల్‌కతా నైట్ రైడర్స్‌కు బిగ్ షాక్..



ఐపీఎల్ 026 సీజన్ ప్రారంభానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు పెద్ద షాక్ తగిలింది. పేసర్ హర్షిత్ రాణా జట్టుకు దూరమయ్యాడని వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్‌నకు ముందు అతడు దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో మోకాలి గాయానికి గురైన విషయం తెలిసిందే. శస్త్రచికిత్స తర్వాత అతడు ఇంకా పూర్తిగా కోలుకోలేదని తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని ఆ ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అతడి స్థానంలో ఇప్పటి వరకు ఎవరినీ రిప్లేస్‌మెంట్‌గా తీసుకోలేదు. 'దురదృష్టవశాత్తు హర్షిత్ రాణా అందుబాటులో ఉండకపోవచ్చు. జట్టులోని ఇతర బౌలర్లు వైభవ్, ఉమ్రాన్, కార్తిక్, ఆకాశ్‌కు ఆడే అవకాశం దక్కొచ్చు.

## బీసీసీఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు..

ప్రతి సంవత్సరం అత్యుత్తమ క్రికెటర్లకు అందించే నమన్ అవార్డులను బీసీసీఐ ప్రకటించింది. 2024-25కు సంబంధించిన తుది జాబితాను అధికారికంగా విడుదల చేసింది. టీమ్‌ఇండియా మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, మహిళా జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌కు సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను పాలీఉమ్రిగర్ అవార్డు వరించింది.




రోజర్ బిన్నీ: బీసీసీఐ మాజీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన రోజర్ బిన్నీ.. 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు. ఆ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ ఆయనే. టీమ్‌ఇండియా విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. వన్డేల్లో ఓపెనింగ్ బౌలింగ్, ఓపెనింగ్ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్‌గా బిన్నీ ఘనత సాధించారు. అండర్-19 జట్టుకు కోచ్‌గా వ్యవహరించిన రోజర్ బిన్నీ మూడేళ్లపాటు బీసీసీఐ అధ్యక్షుడిగా పనిచేశారు.
రాహుల్ ద్రవిడ్: ఈ తరం క్రికెట్ అభిమానులకు రాహుల్ ద్రవిడ్ సుపరిచితుడే. భారత జట్టుకు కెప్టెన్‌గా, ప్రధాన కోచ్‌గా సేవలు అందించాడు. అతడి మార్గదర్శకత్వంలో అండర్ -19 జట్టు 2018 వరల్డ్ కప్‌ను నెగ్గింది. ప్రధాన కోచ్‌గా 2021 నుంచి 2024 వరకూ పనిచేశాడు. దాదాపు 17 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. వన్డేలు, టెస్టుల్లో పదివేలకు పైగా పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు.

మిథాలీ రాజ్: హైదరాబాదీ క్రికెటర్. మహిళా క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించిన కెప్టెన్. అంతర్జాతీయ క్రికెట్‌లో 1999 నుంచి 2022 వరకూ కొనసాగిన మిథాలీరాజ్ వన్డేల్లో అత్యధిక పరుగులు (7,805 పరుగులు) చేసిన మహిళా బ్యాటర్‌గా ఘనత అందుకొంది. ఇప్పటికీ ఆమె పేరిటే ఈ రికార్డు ఉండటం గమనార్హం. అభిమానులు ఆమెను 'లేడీ తెందుల్కర్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ క్రికెట్'గా పిలుచుకుంటారు. తొలిసారి 2004లో జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన ఆమె 2022 వరకూ నాయకత్వం వహించారు.
మిగతా అవార్డుల్లో ముఖ్యమైనవి..
అంతర్జాతీయ ఉత్తమ పురుష క్రికెటర్ (పాలీఉమ్రిగర్) అవార్డు: శుభ్‌మన్ గిల్
అంతర్జాతీయ ఉత్తమ మహిళా క్రికెటర్: స్మృతి మంధాన
అంతర్జాతీయ ఉత్తమ డెబ్యూ క్రికెటర్ (మెన్): హర్షిత్ రాణా
అంతర్జాతీయ ఉత్తమ డెబ్యూ (వుమెన్) క్రికెటర్: శ్రీ చరణి
వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్: స్మృతి మంధాన
వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన మహిళా క్రికెటర్ : దీప్తి శర్మ
దేశీయ క్రికెట్‌లో ఉత్తమ అంపైర్: ఉల్హాస్ గంధే
బెస్ట్ పెర్ఫామెన్స్ ఇన్ బీసీసీఐ డొమెస్టిక్ టోర్నమెంట్స్: ముంబయి.

## హెల్మెట్-గ్లౌవ్స్ విసిరికొట్టిన సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు



పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో వన్డేలో చోటుచేసుకొన్న రనౌట్ పెద్ద దుమారమే రేపుతోంది. క్రీడాస్ఫూర్తికి ఇది విరుద్ధమని కొందరు చెబుతుండగా.. ఇరుజట్లూ విజయం కోసం ఆడుతున్నాయని, అనేవారూ లేకపోలేదు. అయితే, మైదానంలో అనుచితంగా ప్రవర్తించినందుకు సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఔట్ నిర్ణయం రాగానే హెల్మెట్, బ్యాట్‌ను అఘా విసిరికొట్టాడు. మ్యాచ్ రిఫరీ నీయముర్ రషీద్ ఫిర్యాదు మేరకు లెవల్ 1 నేరానికి అఘా పాల్పడినట్లు ఐసీసీ తేల్చింది.
క్రికెట్ పరికరాలను అగౌరవపరిచినట్లు అఘాపై ఫిర్యాదు అందింది. మైదానంలోనే అతడు హెల్మెట్, గ్లౌవ్స్, బ్యాట్‌ను విసిరేసినట్లు తేలింది. గతంలో అతడి నుంచి ఇలాంటి ప్రవర్తన చూడలేదు. అయితే, ఇప్పుడు మాత్రం అఘా చేసిన దానికి చర్యలు తీసుకుంటున్నాం. అతడి ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను జత చేశాం. బంగ్లాదేశ్ ప్లేయర్ లిటన్ దాస్‌తో వాగ్వాదంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అది కేవలం అపార్థంగా పరిగణించాం. మేం చట్టం ప్రకారమే నడుచుకున్నాం. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ తీర్పు ఇచ్చాం'' అని ఐసీసీ స్పష్టం చేసింది. ''నేను ఇప్పటికే ఈ విషయంపై నా స్పందన ఏంటో తెలియజేశా. అఘా వికెట్లకు దూరంగా ఉన్నాడు. నేను కేవలం బంతిని మాత్రమే చూశా. ఒకవేళ నేను ఆ బంతిని వదిలేస్తే అతడు కచ్చితంగా పరుగు కోసం వెళ్లేవాడు. కాబట్టి, అలా జరగకుండా బంతిని తీసుకుని స్టంప్స్ వైపు విసిరా. ఆ సమయంలో నేను అలా మాత్రమే ఆలోచించా'' అని మిరాజ్ స్పష్టం చేశాడు. బంగ్లాదేశ్‌కు కెప్టెన్ కూడా అతడే కావడం గమనార్హం.

## DC మెంటార్‌గా వైదొలిగిన పీటర్సన్

ఐపీఎల్ 2026 మొదలుకావడానికి ఇంకా రెండు వారాలు మాత్రమే ఉంది. ఇలాంటి సమయంలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దిల్లీ క్యాపిటల్స్ మెంటార్ పదవి నుంచి వైదొలుగుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దానికి కారణం ఏంటో కూడా వెల్లడించాడు. ఆ పోస్టును హిందీలో పెట్టడం గమనార్హం. అదే సమయంలో తనను ఐపీఎల్‌లో మరో పాత్రలో చూస్తారంటూ తెలిపాడు. 'నేను ఈ సీజన్‌లో దిల్లీ క్యాపిటల్స్ జట్టుకు మెంటార్‌గా ఉండటం లేదు. ఆ బాధ్యతలకు కావాల్సినంత సమయం కేటాయించలేకపోతున్నా. అయితే, ఈ సీజన్‌లో ఆటగాళ్లంతా అద్భుతంగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అయితే, మిమ్మల్ని (ఫ్యాన్స్) కామెంట్రీ బాక్స్‌లో నుంచి చూస్తా. ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్ ఐపీఎల్. కొత్త సీజన్ కోసం వేచి చూడలేకపోతున్నా'' అని పీటర్సన్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టాడు. గత సీజన్ సమయంలో సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పీటర్సన్ జరిపిన సరదా సంభాషణలు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమని ఇటీవల కెవిన్ పీటర్సన్ ఆసక్తి చూపించాడు.



## ఆర్సీబీ కొనుగోలు రేసులోకి స్వీడిష్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీని కొనుగోలు చేయడానికి స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఈక్యూటీ (EQT) గ్రూప్ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు రూ.16 నుంచి రూ.17 వేల కోట్లతో ఆర్సీబీని దక్కించుకోవడానికి బిడ్ వేయడానికి సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి బిడ్ల దాఖలుకు చివరి తేది మార్చి 16. ప్రస్తుతం ఆర్సీబీ ఫ్రాంచైజీకి.. యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ (USL) మాతృసంస్థ దయాజియో యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ యజమానిగా ఉంది. అయితే ఈ సంస్థ నవంబర్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(RCSPL)లో తన వాటాను అమ్మకానికి పెట్టిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు తొమ్మిది, నుంచి పది మంది బిడ్డర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిలో.. సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదార్ పూనావాలా, మణిపాల్ గ్రూప్ ఛైర్మన్ రంజన్ పాయ్, ఈక్యూటీ, లాన్సర్ క్యాపిటల్ సంస్థల వారు ఉన్నారు. మార్చి 31 నాటికి అమ్మకపు ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. దీంతో ఫ్రాంచైజీ క్రికెట్లో అత్యంత విలువైన ఆస్తులలో ఒకటిగా ఆర్సీబీ ఆవిర్భవించనుంది.



# ఉదయం సినిమా

MOVIE TIME!

## 27న సుయోధన రిలీజ్



ప్రజ్వాలా లైన్ క్రియేషన్స్ బ్యానర్ పై ప్రియదర్శి, ద్రిషిక చందర్ హీరో హీరోయిన్ గా డైలాగ్ కింగ్ సాయికుమార్, సీనియర్ హీరోయిన్ ప్రేమ కీలకపాత్రల్లో నటించిన చిత్రం "సుయోధన". వై ఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని బోసుబాబు నిడుమోలు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతోంది. పలు హిట్ చిత్రాలను రిలీజ్ చేసిన శ్రీ లక్ష్మి పిక్చర్స్ సంస్థ "సుయోధన" సినిమాను విడుదల చేస్తోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. మ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్ మాట్లాడుతూ మూవీకి బీజీఎం చేసేప్పుడు మ్యూజిక్ డైరెక్టర్ గా సినిమా చూస్తుంటాం. ఆ క్రమంలో సాయికుమార్, ప్రియదర్శి పర్ ఫార్మెన్స్ చూసి మేమంతా హ్యాపీగా ఫీలయ్యాం. "సుయోధన" సినిమా మంచి విజయం సాధిస్తుందని నమ్మకంగా చెప్పగలను. అన్నారు.

## నాగబంధం నుంచి నమో రే రిలీజ్





పాన్ఇండియా మాగ్నమ్ ఓపస్ 'నాగబంధం' నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన "నమో రే" పాట విడుదలైంది. దర్శకుడు అభిషేక్ నామా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని కిషోర్ అన్నపరెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్నారు. విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, కళాత్మక సంపదను ప్రతిబింబించేలా రూపొందుతోంది.

తాజాగా విడుదలైన "నమో రే" పాట భక్తి యుగానికి శ్రీకారం చుట్టింది. శ్రీమహా విష్ణువుకు అంకితంగా రూపొందిన ఈ పాట భక్తి, ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మిక అనుభూతిని అద్భుతంగా చూపించింది.

ఈ సాంగ్‌కు జునైద్ కుమార్, అభే అద్భుతమైన మ్యూజిక్ అందించారు. క్లాసికల్ టచ్‌తో పాటు మోడరన్ మ్యూజిక్ స్టైల్‌ను కలిపి గొప్ప అనుభూతిని ఇచ్చారు. శ్రీహర్ష ఈమని లిరిక్స్ లో భక్తి భావం అద్భుతంగా వినిపిస్తుంది. గాయకులు సింధుజా శ్రీనివాసన్, ఐశ్వర్య దారూరి పాడిన విధానం పాటకు మరింత బలాన్ని ఇచ్చింది.

ఈ సాంగ్‌లో మరో పెద్ద ఆకర్షణ మ్యాసీవ్ కొరియోగ్రఫీ. ప్రముఖ కొరియోగ్రాఫర్లు గణేశ్ ఆచార్య, శ్రష్టి వర్మ నేతృత్వంలో దాదాపు రెండు వేల మందికి పైగా డ్యాన్సర్లు వివిధ భారతీయ నృత్యాలతో అద్భుతమైన విజువల్ ట్రీట్ ఇచ్చారు. హీరోయిన్లు నభా నటేశ్, దక్ష నాగార్కర్ క్లాసికల్ డ్యాన్స్‌తో సాంగ్‌ను మరింత గ్రాండ్‌గా మార్చారు.

ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని అచ్చంగా గుర్తుకు వచ్చేలా ఒక అద్భుతమైన సెట్ రూపొందించారు. తిరువనంతపురంలోని అసలు ఆలయంలోనే షూట్ చేసినట్టుగా అనిపించేంత ఖచ్చితంగా ఈ సెట్‌ను తయారు చేశారు. ఆలయంలో కనిపించే పవిత్ర మార్గాలు, అందమైన శిల్పాలు అన్నీ ఎంతో జాగ్రత్తగా సెట్‌లో చూపించారు. ప్రతి చిన్న డీటైల్ కూడా పరిశోధన చేసి రూపొందించినట్టుగా కనిపిస్తుంది. ఈ సెట్ గ్రాండియర్‌తో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కూడా తీసుకొచ్చింది. స్క్రీన్‌పై చూసిన వెంటనే ప్రేక్షకులు నిజమైన ఆలయంలోకి వెళ్లినట్టుగా అనిపించే ఫీల్ ఇస్తుంది. సినిమాలో ఇది అత్యంత ప్రత్యేకంగా నిలిచే క్రియేటివ్ హైలైట్‌లలో ఒకటిగా నిలవనుంది.

## మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఉదయ భాను



ఉదయ భాను తెలంగాణ బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని కలిశారు. బీసి సామాజిక వర్గానికి చెందిన ఉదయ భాను తెలంగాణలో బలహీన వర్గానికి చెందిన అణగారిన మహిళల భవిష్యత్తు గురించి ప్రభాకర్ గారితో చర్చించారు. సినిమా రంగంలో, వ్యాపార రంగంలో మహిళలకు అవకాశాలు కలిపించాలని కోరారు. అంతేగాక వారికి వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విన్నపించారు. తన లాగే ఉదయ భాను మహిళలపై చూపిస్తున్న ప్రేమకి, వారికి మంచి చేయాలానే ఆమె ప్రయత్నానికి ప్రభాకర్ గారు ఆకర్షితులయ్యారు. ఉదయ్ భాను ఆలోచనలని, తన అభిప్రాయాలని మెచ్చుకున్నారు. తప్పకుండా తాను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎంతోమందికి ప్రభుత్వం తరుపున ఇంకా స్వంతంగా ఎన్నో ప్రయోజనాలు అందించిన ఆయన, ఇక నుంచి మరింత అండగా ఉంటానని చెప్పారు. మహిళల పట్ల ఉదయ భానుకున్న ప్రేమపై ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి ఆమెతో చర్చించారు.

## చిన్న నిర్మాతలతో చర్చలు జరపాలి

### చదలవాడ శ్రీనివాసరావు



ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సారథ్యంలో ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావుగారితో ఆదివారం సోమాజి గూడా ప్రెస్ క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. చిత్ర పరిశ్రమలోని చిన్న సినిమాల స్థితిగతుల అంశం మీద మీట్ ది ప్రెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ నిర్మాత ప్రసన్న కుమార్, ప్రముఖ దర్శకులు అజయ్‌కుమార్ ఎంతో మంది సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు రాసిన "శూన్యం నుండి శిఖరాగ్రం వరకు" పుస్తకం గద్దర్ అవార్డ్ సాధించిన సందర్భంగా వారికి శ్రీనివాసరావు గారి చేతుల మీదగా చిరు సత్కారాభినందన జరుగింది. ఆ తర్వాత సీనియర్ పత్రికేయులు ఉమామహేశ్వరరావు, మోహన్ గోటేటి, బాల్ రెడ్డి, ట్రేడ్ గైడ్ వెంకటేశ్వరరావు పాటు ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల జెవి ప్రసాదరావు, సెక్రటరీ సురేష్‌కొండేటి గారు కలిసి ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాస రావుగారికి ఘన సత్కార కార్యక్రమం జరిగింది ఆ తర్వాత సన్మాన పత్రాన్ని అందజేశారు.

## బైకర్ హాలీవుడ్ స్థాయి సినిమా



చార్మింగ్ స్టార్ శర్వా మోస్ట్ ఎవైటెడ్ స్పోర్ట్స్ డ్రామా బైకర్. మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో రాజశేఖర్ పవర్ ఫుల్ పాత్రని పోషించారు. అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వంలో ప్రతిష్టాత్మక బ్యానర్ యువి క్రియేషన్స్ నిర్మాణంలో భారతదేశపు మొట్టమొదటి కంప్లీట్ మోటోక్రాస్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. క్యారెక్టర్ గ్లింప్స్, సినిమాలోని మొదటి రెండు పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఏప్రిల్ 3న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

సాహో తర్వాత ఒక మంచి కం బ్యాక్ ఫిలిం కోసం ఎదురు చూస్తున్నాను. ఆ సమయంలో యువి క్రియేషన్స్ వంశీ గారు ఈ ప్రాజెక్టు గురించి చెప్పారు. తర్వాత దర్శకుడు అభిలాష్ గారిని కలిశాను. ఆయనతో నాకు చాలా విషయాల్లో సిమిలారిటీస్ అనిపించాయి. ఆయన కథ చెప్పినప్పుడు ఇది ఖచ్చితంగా నాకు మంచి కం బ్యాక్ ఫిలిం అవుతుందని బలంగా అనిపించింది. స్క్రిప్ట్ చాలా అద్భుతంగా ఉంది. ఎమోషన్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది.

శర్వా గారి రన్ రాజా రన్ సినిమాతోనే నేను ఇక్కడ మ్యూజిక్ డైరెక్టర్‌గా పరిచయం అయ్యాను. ఇప్పుడు మళ్లీ ఈ సినిమాతో ఆయనతో పని చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా నాకు మంచి కం బ్యాక్ ఇస్తుందని నమ్ముతున్నాను.

**రేసింగ్ సినిమాలు తెలుగులో చాలా అరుదుగా కదా.. ఈ సినిమా మేకింగ్ గురించి?**

ఈ సినిమా మేకింగ్ ఒక హాలీవుడ్ లెవెల్‌లో ఉంటుంది. దర్శకుడు అభిలాష్ గారి ఆలోచన కూడా అదే. ఇందులో కేవలం రేసింగ్, యాక్షన్ మాత్రమే కాదు, చాలా స్ట్రాంగ్ ఎమోషనల్ ఫ్యామిలీ కంటెంట్ కూడా ఉంది.

రేసింగ్ యాక్షన్, టెక్నికల్ వాల్యూస్ తో పాటు కుటుంబ భావోద్వేగాలు చాలా బలంగా ఉంటాయి. ఒక క్రీడాకారుడైనా, రేసర్ అయినా అతనికి ఒక ఫ్యామిలీ ఉంటుంది. ఆ ఫ్యామిలీలో ఉండే ఎమోషన్స్ ఇందులో చాలా ప్రత్యేకంగా వుంటుంది. ఈ సినిమాలో రేసింగ్, ఫ్యామిలీ ఎమోషన్స్ రెండూ చాలా బాగా బ్లెండ్ అయ్యాయి.

**ఫస్ట్ కాపీ చూసిన తర్వాత మీకు ఎలాంటి ఎలిమెంట్స్ బాగా నచ్చాయి?**

సినిమా మొత్తం చాలా అద్భుతంగా వచ్చింది. ముఖ్యంగా రేసింగ్ సన్నివేశాలు ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ అనుభూతి ఇస్తాయి. బైక్ రేసింగ్ గురించి పెద్దగా తెలియని వారికి కూడా ఈ సినిమాలో చూపించిన రేసింగ్ చాలా ఎక్సైటింగ్‌గా అనిపిస్తుంది. అలాగే తండ్రి-కొడుకు మధ్య ఉండే ఎమోషన్ కూడా చాలా బాగా చూపించారు. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఈ సినిమాను ఇష్టపడతారు.

## అమెజాన్ ప్రైమ్‌లో కపుల్ ఫ్రెండ్లీకి మంచి రెస్పాన్స్

సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన సూపర్ హిట్ మూవీ "కపుల్ ఫ్రెండ్లీ" ఓటిటిలోనూ సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుంటోంది. కపుల్ ఫ్రెండ్లీ మూవీ యూవీ క్రియేషన్స్ కు మంచి సక్సెస్ అందించింది. ఈ ఉత్సాహంలో ఇప్పుడు బైకర్ సినిమాని కూడా యూవీ క్రియేషన్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. కపుల్ ఫ్రెండ్లీ మూవీ మంచి వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద సత్తా చాటింది. ఇప్పుడు ఓటీటీలోనూ బ్లాక్ బస్టర్ అందుకుంది. సినిమా రిలీజ్ అయినప్పుడు ఒక మంచి మూవీ చేశారంటూ యూత్ సోషల్ మీడియాలో చాలా అప్రిషియేట్ చేశారు. రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమా బాగుందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కూడా మూవీకి బాగా మైలేజ్ తీసుకొచ్చింది. ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ లో సినిమా చూస్తున్న ప్రేక్షకులు కపుల్ ఫ్రెండ్లీ మూవీని అప్రిషియేట్ చేస్తూ పోస్ట్ లు చేస్తున్నారు "కపుల్ ఫ్రెండ్లీ" చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేశారు.



## అసురసుర ఫస్ట్ లుక్ లాంచ్!



భుమిక్ ఎంటర్టైన్మెంట్ ప్రొడక్షన్ నెం. 1గా నిర్మిస్తున్న 'అసురసుర' చిత్ర టైటిల్ లోగో మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ను ప్రముఖ నటి ఫరియా అబ్దుల్లా గ్రాండ్గా విడుదల చేశారు. ఇది ఒక రస్టిక్ క్రైమ్ థ్రిల్లర్. "ప్రకృతే నేరానికి భాగస్వామి అయితే?" అనే సరికొత్త కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రాఘవ్ నాగ్, అమిత రంగనాథ్, సంతోష్, సోనా నిషా ప్రధాన నటీనటులు తో జ్ఞాతిన్ రాఘవ్ దర్శకత్వం లో నిర్మాత: డి.వి. ప్రభాకర్ వర్మ, సహ నిర్మాతలు: శీను - ఆనంద్, సినిమాటోగ్రఫీ: మనోహర్ కోలి, సంగీతం: రాజేష్ ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## ఆమె స్ట్రెంత్ అతడి ప్రామిస్ ప్రీ లుక్ విడుదల

'జాంబి', 'ఓ సాతియా' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆర్యన్ గౌర. విభిన్న కథాంశాలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, ఇప్పుడు తన హ్యాట్రిక్ మూవీతో పలకరించడానికి రెడీ అవుతున్నారు. లక్ష్మీ నరసింహ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై జ్యోతి కుమారి, తారకేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

**ఫీల్ గుడ్ పోస్టర్.. ఆసక్తికర కథాంశం**

తాజాగా విడుదలైన ఈ సినిమా ప్రీ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. సూర్యాస్తమయం వేళ ఓ మహిళ వీల్ చైర్‌లో కూర్చుని ఉండగా, ఒక వైపు హీరో, మరో వైపు పెంపుడు కుక్కపిల్ల కూర్చున్న దృశ్యం ఎంతో హార్ట్ టచింగ్‌గా ఉంది. 'ఆమె స్ట్రెంత్, అతడి ప్రామిస్.. వారి కథ' అనే ట్యాగ్‌లైన్ ఈ సినిమా ఒక బలమైన భావోద్వేగపూరితమైన ప్రయాణం అని సూచిస్తోంది. ముఖ్యంగా ఇది ఒక నిజ జీవిత కథ ఆధారంగా రూపొందుతుండటం గమనార్హం.




## 90 శాతం కంప్లీట్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో ఒకరైన శ్రద్ధా కపూర్ ప్రస్తుతం ఈత చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తోంది. ప్రఖ్యాత తమాషా కళాకారిణి విఠాబాయి నారాయణంగావ్కర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దినేష్ విజన్ నిర్మిస్తున్నారు. రణదీప్ హుడా ఈ మూవీలో కీలకమైన పాత్రలో కనిపించనున్నాడు.

ఈ మూవీకి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన 90 శాతం షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తుంది. మరో రెండు వారాల్లో ఈ సినిమా మొత్తం షూటింగ్ పూర్తి చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు, అందుకనుగుణంగా అన్ని ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తుంది.

ఈ షూటింగ్ పూర్తి కాగానే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ఈ మూవీ నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. శ్రద్ధ కపూర్ ఇప్పటివరకు ఎన్నో కమర్షియల్ చిత్రాలలో నటించి తన అందాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ లేడీ ఓరియంటెడ్ సినిమాతో మంచి విజయం దక్కినట్లయితే నటిగా కూడా ఈమెకు ప్రశంసలు దక్కే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్న ఆనంద్ దేవరకొండ

### నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న ఆనంద్



మంచి కంటెంట్ ఉన్న చిత్రాల్లో నటిస్తూ యంగ్ హీరోల్లో తనకంటూ ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు ఆనంద్ దేవరకొండ. తనదైన తరహా చిత్రాల్లో నటిస్తున్న ఆనంద్ కు ఒక సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఈ రోజు ఆయన తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. దొరసాని, మిడిల్ క్లాస్ మెలొడీస్ వంటి సినిమాలు ఆనంద్ స్క్రిప్ట్ సెలెక్షన్ కు నిదర్శనంగా నిలుస్తాయి. బేబి మూవీ ఆనంద్ కెరీర్ లో మైల్ స్టోన్ లాంటి సక్సెస్ అందించింది. వంద కోట్ల గ్రాసర్ గా కల్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచి ఆనంద్ దేవరకొండను ప్రేక్షకుల దగ్గరకు మరింతగా చేర్చింది. వేగంగా సినిమాలు చేయడం కంటే క్వాలిటీగా మూవీస్ ఎంచుకోవడానికే ఆనంద్ ప్రాధాన్యత నిస్తుంటారు. అందుకే ఆనంద్ చేసిన ప్రతి సినిమాలో ఒక వేరియేషన్, స్ట్రాంగ్ కంటెంట్ కనిపిస్తుంటుంది. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్స్ తో ఆనంద్ బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న చిత్రాల్లో మంచి లవ్ ఎంటర్‌టైనర్ డ్యూయెట్ తో పాటు సితార ఎంటర్ టైన్ మెంట్స్ లో నటిస్తున్న ఎపిక్ సినిమా ఉంది. ఎపిక్ మూవీ ప్రమోషనల్ కంటెంట్ తోనే ఆడియెన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. నెట్ ఫ్లిక్స్ కోసం ఆనంద్ చేసిన తక్షకుడు కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిరేపుతోంది. ఆనంద్ ఇలాగే తన కెరీర్ లో మరిన్ని మంచి ప్రాజెక్ట్స్ చేయాలంటూ ఆయన అభిమానులు, మూవీ లవర్స్ కోరుతున్నారు.



Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.